

# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

## ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 24-5-2025 పేజీలు: 17





# ఇదీ.. వ్యాపారం

- 'సీజనల్' కార్మికుల పొట్టకొట్టిన కూటమి ప్రజాప్రతినిధులు
- పదేళ్లకు పైగా సీజనల్ వ్యాధుల నిర్మూలనకు పనిచేసే కార్మికులకు స్వస్తి
- దోమల నివారణకు జూన్ 1వ తేదీ నుంచి ప్రత్యేక డ్రైవ్
- 7 నెలలకు గాను 431 మంది కార్మికుల నియామకానికి చర్యలు
- పాత కార్మికుల తొలగింపు.. కొత్తగా నియామకాలకు ఉత్తర్వులు
- ఎమ్మెల్యేకు 10, కార్పొరేటర్‌కు 3 పోస్టులు కేటాయింపు
- వారు చెప్పిన వారినే నియమించాలని మేయర్ ఆదేశం
- ఎమ్మెల్యేలు ఎక్కువ పోస్టులు ఇవ్వడంపై కార్పొరేటర్లు గుర్రు

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

కార్మికుల రక్షణకు నిలబడాల్సిన కూటమి ప్రజాప్రతినిధులు వారి పొట్ట కొట్టారు. దశాబ్ధ కాలానికి పైగా పనిచేసిన 'సీజనల్' కార్మికులను తొలగించారు. వారి స్థానంలో కొత్త వారిని నియమించేందుకు జీవీఎంసీ అధికారులు సిద్ధమవుతున్నారు. దీనిపై అధికారులు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ.. వారిపై ఒత్తిడి తీసుకు వచ్చి తాము చెప్పినట్లే చేయాలని హుకూం జారీ చేశారు. దీంతో గత్యంతరం లేక అధికారులు సైతం 12 ఏళ్లకు పైగా సీజనల్ పనులు చేస్తున్న వారిని పక్కనపెట్టేశారు. తాజా నియామకాల కోసం సిఫార్సు లేఖలకే పెద్దపీట వేయనున్నారు. అయితే ఈ భర్తీ విషయంలో ఎమ్మెల్యేలకు ఎక్కువ పోస్టులు కేటాయించడంపై కార్పొరేటర్లు గుర్రుగా ఉన్నట్లు తెలుస్తోంది.

### 431 మంది నియామకం

జీవీఎంసీ పరిధిలో మలేరియా, డెంగ్యూ, ఇతర సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ఉండేందుకు జీవీఎంసీ ప్రతీ ఏటా జూన్ నుంచి ఆరు నెలల పాటు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ ఆరు నెలల కాలానికి 400 వరకు సిబ్బందిని తాత్కాలిక ప్రాతిపదికను నియమిస్తున్నారు. వీరు ఇంటింటికీ వెళ్లి నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమల లార్వా నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలను (తరువాయి 2వ పేజీలో)

# జగన్‌రెడ్డి..నీ సినిమా అయిపోయింది!




- విజయవాడలో ఉన్నా.. విదేశాల్లో ఉన్నా తీసుకొచ్చి అరెస్టు చేస్తాం!
- తెలుగు వాడి గౌరవాన్ని కాపాడేది టిడిపి
- తెలుగుదేశం పార్టీ జిల్లా మహానాడులో ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు వెల్లడి

(విశాఖపట్నం, రీజనల్ బ్యూరో చీఫ్)

'జగన్ రెడ్డి నీ సినిమా అయిపోయింది.. నీ విధ్వంసకర పాలనతో ప్రజలు విసిగిపోయి నిన్ను 11 సీట్లకు పరిమితం చేసిన మీలో మార్పు రావడం లేదు. చంద్రబాబు నాయుడుని (తరువాయి 2వ పేజీలో)

# హత్యల మిస్టరీగా మిస్సింగ్ కేసులు..!!

- తాజాగా మహారాణి పేటలో మిస్సింగ్ కేసు హత్య కేసుగా తేల్చారు
- నగరంలో వందలకు పైగా నమోదవుతున్న మిస్సింగ్ కేసుల ఎఫ్ఐఆర్‌లు
- పరిష్కారం కాని కేసులెన్నో ?
- ఎక్కువ శాతం మహిళలే అదృశ్యం!
- పోలీసు బాస్ సీరియస్‌తో వెలుగులోకి పాత కేసులు



7వ పేజీలో



# 100 కోట్ల భూమి హాం ఫట్..!

- పెందుర్తి చెరువును మింగేసిన భూ బకాసురులు!
- కబ్జాదారులకు కూటమి నేతల మద్దతు
- రూ.100 కోట్ల విలువైన భూమికి శఠగోపం
- యథేచ్ఛగా సాగుతున్న కబ్జాల పర్వం
- నిద్రపోయిన పెందుర్తి తహసిల్దార్..!
- అడుగడుగునా రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం
- ఏపీజీబీసీ నిబంధనలకు తూట్లు

(మేజర్ న్యూస్, సిటీ క్రైమ్)

కబ్జాకు కాదేదీ అనర్హం..కాలువలు, కుంటలు, గుట్టలు, చెరువులను దర్జాగా ఆక్రమించేస్తున్నారు కొందరు కబ్జాదారులు.. గత ప్రభుత్వ పాలనలో మొదలై నేటికీ యథేచ్ఛగా కొనసాగుతోంది. వైకాపా పాలనలో కొనసాగిన ఆక్రమణలకు ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలోని కొందరు ద్వితీయశ్రేణి నాయకుల అండదండలు తోడవడంతో కబ్జాదారులు బరితెగిస్తున్నారు.ఎక్కడకక్కడ ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్న రెవెన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు.



2వ పేజీలో

(మొదటి పేజీ తరువాయి)

# 100 కోట్ల భూమి హం ఫట్..!

తాజాగా విశాఖలోని పెందుర్తి ప్రాంతంలో ఓ చెరువు మాయమైంది!! పెందుర్తి సర్వే నంబర్ 163 లో 24.86 ఎకరాల చెరువు భూమిని కబ్జాదారులు అమాంతం గా మింగేసారు! ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమృత్ 2.0 స్కీం కింద మంచినీళ్ల చెరువు కోసం ఏపీజీబీసీ రూ.3.30 కోట్లు మంజూరు చేసినట్లు సమాచారం. ఈ చెరువును అందుబాటులోకి తీసుకొచ్చి ప్రజలకు ఉపయోగపడేలాగా చేయాలని పాలకులు భావించినప్పటికీ కొందరు నాయకులు అలాగే కబ్జాదారులు వల్ల ఈ చెరువు ఉన్న పళంగా మాయమైంది. సుమారు రూ.100 కోట్ల లకు పైగా విలువచేసే చెరువు భూమి కబ్జాకు గురైంది. కొన్ని ప్రజా సంఘాలు, స్థానికులు చేసిన ఫిర్యాదు మేరకు 2020లో పోలీసుల సమక్షంలో ఇక్కడ కబ్జాలను ఖాళీ చేయించారు. కబ్జాలు చేసిన వారిపై కేసులు కట్టారు.కబ్జాలు ఖాళీ చేయించిన అనంతరం మళ్లీ చెరువు అందుబాటులోకి వస్తుందని అందరూ అనుకున్నారు. తర్వాత కొన్ని రోజుల నుంచి నెమ్మది నెమ్మదిగా చెరువు కబ్జాలకు గురవడం జరిగింది. నేడు పూర్తిగా ఆ చెరువునే మింగేసారు. కబ్జాలు చేసిన వారిపై కేసులు కట్టారు. ఇప్పుడు వదిలేసారు. దీంతో యదేచ్ఛగా కబ్జాలు కొనసాగాయి.

### అడుగడుగునా రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం..!

పెందుర్తిలోని సర్వే నెం.163లో చెరువు కబ్జా కావడంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం ఉందన్న విషయం పూర్తిగా తెలుస్తుంది. పెందుర్తిలోని చినముషిడివాడలోని సర్వే నెం.163లో 24.86 ఎకరాల సెంట్ల భూమిని 'పోరంబోక్ రాజు చెరువు'గా పిలువబడే ఆ భూమి ఇప్పుడు కబ్జాదారుల చేతుల్లోకి వెళ్ళిపోయింది. గతంలో, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన 60 నుండి 70 మంది ప్రజలు ప్రభుత్వ భూమిని ఆక్రమించి, టెంట్లు, గుడిసెలు వేసుకున్నారు. దానిపై, పెందుర్తిలోని తహశీల్దార్, తొలగింపు ప్రక్రియలో పైన పేర్కొన్న స్థలంలో 150 మంది పోలీసు సిబ్బందిని అందించాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. దీని ప్రకారం 2020, ఫిబ్రవరి 24న రెవెన్యూ శాఖ పోలీసుల సహాయంతో తొలగింపు ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసింది.

### అయినా మళ్లీ మామూలే

చెరువు కబ్జాలను ఖాళీ చేయించినప్పటికీ కూడా కొన్ని రోజుల తేడాలో మళ్ళీ కబ్జాలు ప్రారంభమయ్యాయి. బహిరంగంగా కబ్జాలు చేస్తున్నట్లు తెలిసినప్పటికీ కూడా రెవెన్యూ యంత్రంగా మాత్రం చూసి చూడనట్లు వ్యవహరించింది. తహసిల్దార్ నిర్లక్ష్యం వల్ల రూ. 100 కోట్ల విలువైన ఈ భూమి పూర్తిగా కబ్జాకు గురైంది. అయితే కొందరు ఫిర్యాదుల మేరకు విశాఖ ఆర్డీఓ 2024 ఆగస్టు 23న ఆ ప్రాంతాన్ని సందర్శించి, ఆక్రమణదారులతో చర్చలు జరిపి, ప్రభుత్వ భూమిని ఖాళీ చేయమని సూచించారు. కానీ ఆక్రమణదారులు స్పందించలేదు. దీనిపై రెవెన్యూ శాఖ ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగానికి నివేదిక ఇవ్వకపోవడంతో అసలు అక్కడ ఏమి జరుగుతుందన్నది ప్రభుత్వానికి తెలియని పరిస్థితి నెలకొంది. కొందరు స్థానిక నేతలతో రెవెన్యూ అధికారులు కుమ్మక్కై కబ్జాలను ప్రోత్సహిస్తున్నట్లు ప్రచారం జరుగుతుంది.

### చెరువు కబ్జాను సీరియస్ గా తీసుకోని పెందుర్తి తహసిల్దార్..!!

గత వైసిపి ప్రభుత్వం నుంచి పెందుర్తిలో చెరువు కబ్జాకు గురవుతూనే ఉంది. ఆ చెరువును కాపాడే విషయంలో రెవెన్యూ శాఖ పూర్తిగా విఫలమైంది. ఒకసారి అక్కడ కబ్జాలను తొలగించినప్పటికీ కూడా మళ్లీ అదే ప్రాంతంలో ఇదివరకటి కంటే ఎక్కువ కబ్జాలు కొనసాగాయి. నేటి కూటమి ప్రభుత్వంలో కూడా కబ్జాల పర్వం ఆగలేదు. ఈ కబ్జాలపై సంబంధిత అధికారులకు ఎంతమంది ఫిర్యాదులు చేసినప్పటికీ కూడా ఎవరు పట్టించుకోలేదు. పెందుర్తి తాసిల్దార్ దృష్టికి వెళ్లినప్పటికీ కూడా ఆయన చూసి చూడనట్లు వదిలేసారు. సామాన్యుల లాగా ప్రేక్షక పాత్ర వహించారు. ఈ కబ్జాలపై ఎవరైనా అడిగితే తన చేతిలో ఏమీ లేదంటూ చేతులెత్తేస్తున్నారు. విశాఖ ఆర్డీవో దృష్టికి వెళ్లినా సరే ఆ అధికారి ఆదేశాలు కూడా బేఖాతరు చేస్తున్నారు. భారీగా వర్షం వస్తే మాత్రం ఆ చెరువు లో నిర్మించిన కొన్ని నిర్మాణాలు నీట మునగడం జరుగుతుంది. అది ప్రమాదం కూడా. అయినప్పటికీ అక్కడ ఆక్రమణల తొలగింపులో తాసిల్దార్ మీనమేషాలు లెక్కిస్తూ కూర్చున్నారు తప్ప ఎటువంటి చర్యలకు పూనుకోలేదు. సమస్య తనది కాదన్నట్లు వ్యవహరిస్తున్నారు.

### రాజకీయ నేతల మద్దతు..?

ఇక్కడ కబ్జాలను మొదటి నుంచి స్థానిక రాజకీయ నేతలు ప్రోత్సహిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. తమకు నివాసిత గృహాలను కేటాయించాలని కోరుతూ ప్రభుత్వానికి అర్జీలు పెట్టుకోవాల్సింది పోయి, ప్రభుత్వ స్థలాలను బహిరంగంగానే కబ్జాదారులు ఆక్రమించుకునేలా కొందరు నేతలు ప్రోత్సహిస్తున్నారు. తాజాగా పెందుర్తి చెరువు భూమి విషయంలో అలాగే జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఇక్కడ జరుగుతున్న ఆక్రమణలపై మీడియాలో వరుస కథనాలు వస్తున్నప్పటికీ కూడా అధికారులు చోద్యం చూస్తున్నట్లు ఉన్నారే తప్ప ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఆక్రమణల వెనకాల రాజకీయ నేతల ప్రోత్సాహం ఉందనే విషయం అధికారులే చెబుతున్నట్లు సమాచారం. కబ్జా చేసిన చెరువు స్థలాలను కబ్జాదారులు మరొకరికి విక్రయిస్తున్నట్లు తెలుస్తుంది. ఇక్కడ ఇంత జరుగుతున్న అటు ప్రభుత్వ అధికారులు కానీ ఇటు రాజకీయ నేతలు కానీ ఎందుకు సైలెంట్ గా ఉన్నారనే విషయం తెలియాల్సి ఉంది. ప్రభుత్వ మీద ఎవరైనా ఒత్తిడి తీసుకు వస్తున్నారా ? లేదా అధికారులను ఎవరైనా బెదిరిస్తున్నారా అనేది కూడా తెలియాల్సి ఉంది. ఏదైనప్పటికీ కూడా రూ. 100 కోట్ల రూపాయల విలువచేసే చెరువు భూమి కబ్జా జరిగిందన్నది వాస్తవం. ప్రభుత్వం దీనిపై స్పందించి చెరువు ఆక్రమణలు తొలగించి ఆ భూమిని తిరిగి స్వాధీనం చేసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# ఇదీ.. యాపారం

ప్రజలకు వివరిస్తారు. అలాగే ఏయే ప్రాంతాల్లో జ్వరాలు ఎక్కువగా ఉన్నాయో అక్కడ నియంత్రణ చర్యలు చేపడతారు. ఇలా గత పదేళ్లకు పైగా 400 మంది సీజనల్ కార్మికులు ఆరు నెలలు పనిచేస్తూ వస్తున్నారు. మిగిలిన సమయంలో ఇతర పనులు చేసుకుంటున్నారు. అటువంటి కార్మికులను ఇపుడు తొలగించారు. తాజాగా జూన్ 1వ తేదీ నుంచి డిసెంబర్ 31వ తేదీ వరకు సీజనల్ వ్యాధుల నియంత్రణకు జీవీఎంసీ ప్రజారోగ్య విభాగం ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తోంది. మలేరియా, డెంగ్యూ వ్యాధుల నియంత్రణ, ప్రజలకు అవగాహన కలిగించేందుకు 431 మందిని తాత్కాలికంగా నియమించే ందుకు జిల్లా కలెక్టర్, జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ హరేంధిర ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరికోసం రూ.6.01 కోట్లు కేటాయించారు. వీరికి డిసెంబర్ వరకు ప్రతి నెలా రూ.15 వేలు వేతనం అందించనున్నారు. పీఎఫ్, ఈఎస్ఐతో కలిపి రూ.17,438 రానుంది.

### ఎమ్మెల్యేలకు 10.. కార్పొరేటర్‌కు 3

దీర్ఘకాలంగా పనిచేస్తున్న కార్మికులను తొలగించాలని నగర మేయర్ పీలా శ్రీనివాస్ ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. వారి స్థానంలో కొత్త వారిని నియమించాలని అధికారులకు హుకుం జారీ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. దీనిపై అధికారులు అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. గత పదేళ్లుగా అవసరమైన సమయాల్లో కార్మికులు సేవలందిస్తూ వస్తున్నారని, అటువంటి వారిని తొలగించడం సబబు కాదని చెప్పినప్పటికీ మేయర్ అంగీకరించలేనట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. వారి స్థానంలో ఎమ్మెల్యేలు, కార్పొరేటర్ల సిఫార్సు లేఖలు ఉన్న వారిని మాత్రం నియమించాలని అధికారులకు తేల్చి చెప్పినట్లు సమాచారం. ఎమ్మెల్యేకు 10, కార్పొరేటర్లకు 3 పోస్టులు కేటాయించినట్లు చర్చ జరుగుతోంది. ఇందుకు తగ్గట్టుగానే ఇంచార్జ్ కమిషనర్ కార్మికుల నియామకాలకు ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటికే పలువురికి ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు సిఫార్సు లేఖలు అందించినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే ఎమ్మెల్యేలకు 10 పోస్టులు కేటాయించడం పట్ల పలువురు కార్పొరేటర్లు గుర్రుగా ఉన్నారు. ఎమ్మెల్యేలకు అన్ని పోస్టులు ఇవ్వాల్సిన అవసరం ఏంటని ప్రశ్నిస్తున్నారు. కొంత మంది సిఫార్సు లేఖలు ఇవ్వకుండా అలకబూనారు. ఇదిలా ఉంటే పలువురు ఈ పోస్టులను రూ.25 నుంచి 30 వేలకు అమ్ముకుంటున్నారు. ఆరు నెలల ఉద్యోగంలో రెండు నెలల జీతం వీరే తీసేసుకోవాలని చూస్తున్నారు. గతేడాది ఆరు నెలలు పనిచేయించుకున్న కాంట్రాక్టర్ నెలన్నర జీతం ఇవ్వకుండా ఎగనామం పెట్టారు. ఇపుడు రెండు నెలల జీతాన్ని ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లకు ఇచ్చేస్తే.. చివరి ఒకటి, రెండు నెలలు కాంట్రాక్టర్ ఇవ్వని పక్షంలో కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతుంది. అయితే దీర్ఘకాలంగా పనిచేసిన తమకే ఈ పనులు కల్పించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. వీరికి మద్దతుగా జీవీఎంసీ కార్మిక సంఘాలు కూడా మంత్రులను కలవడానికి సమాయత్తమవుతున్నాయి.

# అయిపోయింది!

అరెస్టు చేసి పెద్ద తప్పు చేశావు. అందుకే విశాఖ ప్రజలు నిన్ను విశాఖలో అడుగుపెట్టనీయకుండా చేశారు.' అని మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన విశాఖ జిల్లా మహానాడులో గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గౌరవాధ్యక్షురాలుని సైతం ఓడించి వెనక్కి పంపించిన ఘనత విశాఖ ప్రజలదని ఆయన అన్నారు. గత ఎన్నికల్లో వైసిపికి తగిన బుద్ధి చెప్పినా నీలో అహం తగ్గలేదు అని గంటా శ్రీనివాసరావు తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని నిలబెట్టేందుకే ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని, రెండు రూపాయలకే కిలో బియ్యం ఇచ్చి పేదలను ఆదుకొని వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని చెప్పారు. అంతేకాకుండా మహిళలకు ఆస్తి హక్కు కల్పించడంతోపాటు, రాజకీయ రిజర్వేషన్ కల్పించి మహిళల పక్షపాతిగా ఎన్టీఆర్ ఖ్యాతినార్జించారని ఆయన వివరించారు.

ఎన్టీఆర్ ఆదర్శాలను అందిపుచ్చుకుని చంద్రబాబు నాయుడు కూడా డ్వాక్రా సంఘాలను ఏర్పాటు చేసి మహిళలను ఆర్థికంగా బలోపేతం చేశారని చెప్పారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ పార్టీ నాయకులు, కార్యకర్తల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపడుతున్నారని వీటివలన తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో ఎప్పటికీ చిరస్థాయిగానే మిగిలిపోతుందని గంటా చెప్పారు.

ప్రభుత్వ విప్ గణబాబు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం హయాంలోనే ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందుతాయని చెప్పారు. లోకేష్ చొరవతో రాష్ట్రంలో ఐటీ పరిశ్రమలు పెద్ద ఎత్తున ఏర్పాటు అవుతున్నాయని, తద్వారా ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయని చెప్పారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఆరాధ్యుడని అన్నారు. తెలుగుదేశంది సంక్షేమ ప్రభుత్వం అయితే, వైసిపిది సంక్షోభ ప్రభుత్వమని విమర్శించారు. ఎస్.సి సెల్ కార్యదర్శి విజయ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని వైసిపి ప్రభుత్వం చీకట్లోకి నెట్టేసింది అని, తెలుగుదేశం అధికారంలోకి వచ్చి వెలుగులు నింపుతోందని అన్నారు. మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు మాట్లాడుతూ తెలుగు జాతి ఉన్నంతవరకు తెలుగుదేశం పార్టీ విజయ పతాకం ఎగురుతూనే ఉంటుందని అన్నారు.

వి.ఎం.ఆర్.డి.ఏ మాజీ చైర్పర్సన్ అక్కరమాని విజయనిర్మల మాట్లాడుతూ పంచ గ్రామాల సమస్యను పరిష్కరించడానికి మహానాడులో తీర్మానాన్ని ఆమోదించాలని కోరారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన గండి బాబ్జి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో నేతలు, కార్యకర్తలు గర్వంగా తలెత్తుకుని ఉంటారని, మిగిలిన పార్టీలకు ఆ స్థాయి లేదని అన్నారు.

ఈ కార్యక్రమంలో మేయర్ పీలా శ్రీనివాస్, విప్ చిరంజీవి రావ్, లోడగల కృష్ణ, ఆరేటి మహేష్, రాంబాబు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇది ఇలా ఉండగా ఈనెల 27, 28 తేదీల్లో కడపలో జరగనున్న తెలుగుదేశం పార్టీ మహానాడులో ప్రవేశపెట్టనున్న జిల్లా స్థాయి తీర్మానాలను గండి బాబ్జి ఈ సందర్భంగా స్థానిక నాయకులు నుంచి స్వీకరించారు.

## సాయ్ అకాడమీలో వాలీబాల్ శిక్షణకు ఎంపికలు


జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అధికారి జగన్మోహన్ రావు

**పాడేరు, మే 23, మేజర్‌న్యూస్ :** స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా రెసిడెన్షియల్ అకాడమీలో వాలీబాల్ శిక్షణకు బాలురు, బాలికల ఎంపికలకు ఆసక్తి గల క్రీడాకారులు జూన్ రెండవ తేదీన జరుగు ఎంపిక కార్యక్రమానికి హాజరు కావాలని జిల్లా క్రీడా ప్రాధికర సంస్థ అధికారి ఎ. జగన్మోహన రావు ఒక ప్రకటనలో తెలిపారు. 190 సెంటి మీటర్ల కన్నా ఎక్కువ ఎత్తు కలిగిన 14 – 16 మధ్య వయస్సు గల బాలురు, 16 సంవత్సరాలు దాటిన బాలురు రెండు కేటగిరీలలో, 170 సెంటి మీటర్ల కన్నా ఎక్కువ ఎత్తు కలిగిన 14 – 16 మధ్య వయస్సు గల బాలికలు, 16 సంవత్సరాలు దాటిన బాలికలు రెండు కేటగిరీలలో ఎంపిక చేయబడతారని, అదే విధంగా ఆటలో అనుభవం లేకపోయినప్పటికీ అసాధారణ ఎత్తును పరిగణలోకి తీసుకుంటారని ఆయన వివరించారు. కావున అర్హత ఆసక్తి గల క్రీడా కారులు, క్రీడాకారిణిలు వారి వారి ఆధార్, పుట్టిన తేదీ ధృవీకరణ, ఐదు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, స్పోర్ట్స్ సర్టిఫికెట్స్, మెడికల్ ఫిట్నెస్ ధృవీకరణలతో జూన్ రెండవ తేదీ న ఉదయం ఏడు గంటలకి విశాఖపట్నం అక్కయ్య పాలెంలో గల పోర్ట్ స్టేడియం వద్ద హాజరు కావలసినదిగా జిల్లా క్రీడా అభివృద్ధి అధికారి ఎ.జగన్మోహనరావు తెలియజేసారు. ఇతర వివరాలకు 9491607748 నంబర్ లో సంప్రదిన్చాలన్నారు.

## నేడు విశాఖలో ఇన్ ఛార్జ్ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పర్యటన

**విశాఖపట్నం, మే 23, మేజర్‌న్యూస్ :** విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజ నేయస్వామి నేడు విశాఖలో పర్యటించనున్నారు. శనివారం ఉదయం 6.3లకు ఆర్కే బీచ్‌లో జరిగే యోగా కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం ఉ.11.30కు జూన్ 21 న జరగనున్న ప్రధాని మోదీ విశాఖ పర్యటన ఏర్పాట్లపై కలెక్టరేట్లో అధికారులతో సమీక్షి స్తారు.

## పీఎం జన్ మన్ గృహాలు వెంటనే ప్రారంభించాలి



**పార్వతీపురం, మే 23 మేజర్ న్యూస్ :** పార్వతీపురం ఐటిడిఎ పరిధిలోని పీఎం జన్ మన్ కింద ప్రారంభించని గృహ నిర్మాణాలను వెంటనే ప్రారంభించాలని ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ ఆదేశించారు. కురుపాం మండలం నేరేడువలస మరియు తోటగూడ పంచాయతీల్లో నిర్మిస్తున్న పీఎం జన్ మన్ గృహాలను పీఓ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇంకా ప్రారంభం కాని ఇళ్లను వెంటనే ప్రారంభించాలని అన్నారు. అలానే నిర్మాణంలో ఉన్న ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యే విధంగా లబ్ధిదారులను మోటివేట్ చేయాలని సంబంధిత హౌసింగ్ సిబ్బందిని ఆదేశించారు. లబ్ధిదారులందరికీ ప్రభుత్వం నుంచి అందవలసిన నిధులు అందేలా చూస్తామని చెప్పారు. ఇళ్ల నిర్మాణాలలో జాప్యం లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత హౌసింగ్ సిబ్బందికి ఆదేశించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉమామహేశ్వరీ, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది, సంబంధిత సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఎమ్మెల్యే ను సత్కరించిన రేషన్ డీలర్లు.



**వి మాడుగుల, మే 23, మేజర్‌న్యూస్:** మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్య నారాయణమూర్తి ని మండల రేషన్ డీలర్లు అసోసియేషన్ మండల అధ్యక్షులు చింత వెంకట నారాయణమూర్తి కార్యదర్శి పెంటకోట జగన్నాధ రావు కోశాధికారి పుట్టా ప్రకాష్ వైస్ ప్రెసిడెంట్ ఎన్ని సురేష్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శాలువా కప్పి ఘనంగా సత్కరించారు రేషన్ డీలర్లు పడుతున్న కష్టాలను గుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించి ఇకనుంచి రేషన్ సరుకులు డిపోల ద్వారా ప్రజలకు అందించాలని నిర్ణయించడం పై వారు హర్షం వ్యక్తం చేశారు ప్రధాన నరేంద్ర మోడీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పౌరసరఫరాల శాఖ మాత్యులు నాదెండ్ల మనోహర్ సీఎం రమేష్ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి చిత్రపటాలకు రేషన్ డీలర్ పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో పలువురు రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

## ఫార్మా పరిశ్రమల్లో మత్సకారులకు ఉపాధి కల్పించండి

### - ఎమ్మెల్యే పంచకర్లను కోరిన సర్పంచ్ సుజాత



**పరవాడ, మే 23, మెజర్‌న్యూస్:** గతంలో ఫార్మాసిటీలో ఉన్న ఫార్మా పరిశ్రమలలో మత్స్యకారులకు ఉపాధి కల్పిస్తామని అంటూ మాట ఇచ్చి తప్పారని తమని ఆదుకోవాలని అంటూ పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును ముత్యాలమ్మ పాలెం సర్పంచ్ శుక్రవారం పరవాడ ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం సర్పంచ్ సుజాత విలేఖరులు తో మాట్లాడుతూ ఫార్మాసిటి, ఎన్టీపీసీ లలో ఉద్యోగ ఉపాధి కల్పించాలని ఆమరణ నిరాహార దీక్ష చేసిన సందర్భంగా జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో ఫార్మా కంపెనీల యాజమాన్యం వారు మా గ్రామానికి చెందిన 500 మంది మత్స్యకారులకు ఉద్యోగాలు ఇస్తామని వ్రాతపూర్వకంగా 2012వ సంవత్సరంలో హామీ ఇచ్చారని అలాగే మత్స్యకారులకు ఉద్యోగ ఉపాధి కల్పించాలని 2012వ సంవత్సరంలో ఎస్టీపిసి-సింహాద్రి గేటు ఎదుట మత్స్యకారులంతా 10 రోజుల పాటు వంటా వార్పు ద్వారా నిరసన తెలపడంతో ఉన్నతాదికారుల సమక్షంలో 60 మంది మత్స్యకారులకు ఉద్యోగాలు ఇస్తామని ఎన్టిపిసి అధికారులు హామీ ఇచ్చి నేటివరకు ఫార్మా పరిశ్రమల యాజమాన్యాలుగాని ఎన్టిపిసి యాజమాన్యంగాని ఇచ్చిన హామీలను నెరవేర్చలేదనీ అన్నారు. కావున మత్స్యకారులందు దయుంచి ఫార్మాసిటీ మరియు ఎన్టిపిసి లో మత్స్యకారులకు రావలసిన ఉద్యోగాలను ఇప్పించి ఆదుకోవాలని తాను ప్రజా దర్బార్ లో ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు కి వినతి పత్రం అందజేశానా నని తెలిపారు .సర్పంచ్ సుజాత ముత్యాలు వెంట ముత్యాలమ్మ పాలెం మాజీ ఎంపిటిసి చింతకాయల అమ్మోరు, మాజీ కో-ఆపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్ సూరాడ ముత్యాలరావు,మత్స్యకార నాయకులు, కొవిరి రాయుడు, చింతకాయల అప్పారావు, సమ్మంగి సోమేశ్వరరావు ఒలిశెట్టి అప్పలరాజు, కణితి చినసోమేశ్వరరావు, సమ్మంగి అప్పలరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన స్పీకర్ అయ్యన్న

**నర్సీపట్నం, మే 23, మేజర్‌న్యూస్:** నర్సీపట్నం లో స్పీకర్ క్యాంప్



కార్యాలయంలో శనివారం స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు నేతృత్వంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు నియోజక వర్గంలోని ఆరుగురు లబ్ధిదారులకు 7.62, 343 రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడు తున్న ఆర్థికంగా బలహీనంగా ఉన్న కుటుంబాలకు సీఎం సహాయనిధి గొప్ప భరోసాగా నిలుస్తోందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయనిధి అనేక పేద కుటుంబాలకు ఆపద సమయంలో ఆశ్రయంగా మారిందన్నారు. గత పది నెలల్లో నియోజకవర్గం లోని 25 మందికి పైగా లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందించామని తెలిపారు. ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం టిడిపి ప్రధాన కార్యదర్శి గవరెడ్డి వెంకట రమణ, కౌన్సిలర్ రాజుల నాయుడు, గోవిందు.. మర్రిపాలెం నందిపల్లి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై ప్రసాద్ రావుకు ఉత్తమ అవార్డు



**మునగపాక, మే 24, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన మునగపాక ఎస్సై పి ప్రసాద్ రావు కు శుక్రవారం జిల్లా ఎస్పీ తుహీన్ సనహ చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ కనబరచినందుకు ప్రశంసా పత్రం అందజేశారు, ఎస్సైగా విధుల్లో జాయిన్ అయిన దగ్గర నుంచి మండలంలో క్రైమ్ రేటు తగ్గించి, బంగారం దొంగతనం చేసిన దొంగలను పట్టుకోవడం లోనూ, ఫ్రెండ్లీ పోలీస్, ఇవి టీజింగ్, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా, అవగాహన కల్పించడంలోనూ, స్కూలు కాలేజీల్లో యువత కు పోలీసు చట్టాలపై అవగాహన కల్పించడంలో తదితర అంశాలలో ఎస్ఐపి ప్రసాదరావుకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందజేయడం పట్ల మండలం గల ప్రజా ప్రతినిధులు, యువకులు, ప్రజలు, సహచర పోలీస్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## విభిన్న ప్రతిభవంతునికి త్రిచక్ర వాహనం అందించిన కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, మే 23, మేజర్‌న్యూస్:** జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ వినతి మేరకు అచ్యుతపురం సెజ్ లో ఉన్న టొయోట్సా రేర్ ఎర్త్ జపాన్ కంపెనీ వారు సి ఎస్ ఆర్ నిధులతో త్రిచక్ర హెూండా యాక్టీవ్ వాహనన్ని శుక్రవారం ఉదయం కలెక్షరేట్ ఆవరణలో రావికమతం మండలం రోచుపణుకు గ్రామనికి చెందిన విభిన్నప్రతిభవంతుడైన తూర్రి రవి లబ్ధిదారుడికి కలెక్టర్ చేతులు మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమం లో ఇన్స్పెక్టర్ అఫ్ ఫ్యాక్టరీస్ సుధాకర్, కంపెనీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మురళీధర్, కంపెనీ క్వాలిటీ కంట్రోల్ హెడ్ ఆర్ రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాలు పాల సేకరణ కేంద్రం ప్రారంభించిన ఎమ్మెల్యే



**అచ్యుతాపురం, మే 23, మేజర్‌న్యూస్:** అచ్చుతాపురం మండలం.గొర్లె ధర్మవరం గ్రామంలో పాలు సొసైటీ 15 లక్షలు నిధులతో మరియు ఎస్సీ జెడ.జంగాల పాలెం.6 లక్షల. నిధులతో నూతన పాల సేకరణ కేంద్రం భవనం ప్రారంభించిన ఎలమంచిలి నియోజవర్గం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ గారు మరియు చైర్పర్సన్ పిల్ల రమాకుమార. రైతులు జనసేన టిడిపి బిజెపి గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

# రైవాడకు పొంచి ఉన్న ప్రమాదం

### - బీటలు బారిన రైవాడ స్పిల్వే స్పియర్
### - ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలి



దేవరాపల్లి, మే 23, మేజర్ న్యూస్ : రైవాడ ప్రాజెక్టుకు ప్రమాదం పోంచి ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు డి వెంకన్న పేర్కొన్నారు శుక్రవారం రైవాడ గేట్లను పరిశీంచిన అనంతరం అయిన మాట్లాడారు. రైవాడ ప్రాజెక్టు నిర్మాణం జరిగి సుమారుగా ఐదు దశాబ్దాల కావస్తుందని తెలిపారు, గేట్లు పూర్తిగా శిదిల వ్యవస్తకు చేరుకోవడం స్పిల్వే స్పియర్లు బీటలు బారిపోవడం జరిగాయని తెలిపారు, దీని యెక్క ప్రమాదాన్ని ఇరిగేషన్ అదికారులు గుర్తించి నిపునులను తీసుకు వచ్చి చూపించి పునర నిర్మాణం కోరకు ప్రతి పాదనులు పంపించిన ప్రభుత్వానికి చీమకుట్టినట్టు అయిన,లెదన్నారు,336 కోట్లు ప్రపంచబ్యాంకు నిదులు తీసుకు వచ్చి ప్రాజెక్టు అభివృద్ధి చేస్తామని కూటమి ప్రభుత్వ ప్రకటించిన దీనికి అతి గతి లెదన్నారు, ఉమ్మడి విశాఖపట్నం జిల్లా లోని,అత్యంత కీలకమైన ప్రాజెక్టు,అని దీనిని పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేసారని తెలిపారు, యలమంచిలి రాంబిల్లి మునగపాక అచ్చుతాపురం కె కోటపాడు దేవరాపల్లి చోడవరం మండలాల్లో వేలాది ఎకారాలు భూములకు సాగునీరు అందిస్తుందని తెలిపారు,దీంతో పాటు ఐదున్నర లక్షలు మంది విశాఖ ప్రజల తాగునీరు అవసారాలు తీరుస్తందని తెలిపారు ఒకప్పుడు స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి పూర్తిగా ఉప యోగ పడిందని తెలిపారు వచ్చే వర్షా కాలానికి వరద నీరు వచ్చి చేరితే రీపేరులో ఉన్న గేట్లుకు ప్రమాదం ఎర్పడితె శారదా నది పరివాహక ప్రాంతం చుట్టు ప్రక్కల గ్రామాలు పట్టణ ప్రాంతం మొత్తం తుడిసి పెట్టుకు పోతాయని అన్నారు,ఇప్పటికే అనేక ప్రమాదాలు జరుగు తున్నాయని ప్రాణా నష్టం హస్తినష్టం జరగకముందే ప్రభుత్వ ప్రాజెక్టు అబివఅద్ధి కి కావలసిన నిధులను మంజూరు చేయాలని రైవాడ వద్ద పోంచి ఉన్న ప్రమాదం నుండి కాపాడాలని కోరారు ,రైవాడ జలాశయం ఆధునికీకరణ పనులను రూ.336 కోట్లు అవసరం అవుతాయని జలవనరుల శాఖ జిల్లా అధికారులు నివేదిక రూపొందించి.దీనిని రాష్ట్ర ప్రభుత్వానికి పంపారని. ఆధుని కరణలో భాగంగా ఎర్త్ డ్యామ్, స్లూయిస్, సబ్వే, స్పిల్వే, గేట్లు ఆధునికీకరణ, ఇతరత్రా పనులు చేస్తున్నట్లు చేబుతున్న బీటలు బారిన రైవాడ స్పిల్వేకు మరమ్మతులు చేయడం కన్నా కొత్త స్పిల్వే నిర్మించడం ఉత్త మమని జలవనరుల శాఖ ప్రతి పాదించించారని అయితే కాపర్ డ్యామ్ నిర్మించిన తరువాతే స్పిల్వే నిర్మించాలి. ఇందుకోసం ప్రస్తుత స్పిల్వే ఉంచాలా? తొలగించాలా? అన్నదాని పై త్వరలో నిర్ణయం తీసుకుంటామని అదికారులు చేబుతున్నారని తెలిపారు,కేంద్ర జలవనరులు సంఘం అమోదం తెలిపినట్లు కూటమి నాయకులు చేబుతున్న ఆర్థిక సంఘం అమోదం రావల్సి ఉందని అన్నారు,దీనిపై రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని పూర్తి స్థాయిలో నిదులు మంజూరు చేసి ప్రాజెక్టు ఆదుణికరణ చేపాట్టాలని లేకుంటే ప్రాజెక్టుకు తీవ్రమైన ప్రమాదం పోంచి ఉందని వెంకన్న తెలిపారు.

## పూసపాటిరేగలో పారిశుద్ధ్యం నిర్వహణ



**పూసపాటిరేగ, మే 23, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన పూసపాటిరేగలో పారిశుద్ధ్య నిర్వహణ పనులను పున ప్రారంభించారు. పూసపాటిరేగలో వాణిజ్య సముదాయాలు అధికంగా ఉండడంతో పాటు కూరగాయలు మార్కెట్లతో పాటు చేపల మాంసం దుకాణాలు అధికంగా ఉండడంతో ప్లాస్టిక్ వినియోగ విపరీతంగా పెరిగిపోయింది. చాలావరకు దుకాడదారులు ప్లాస్టిక్ సంచులు కాలువల్లోనే విడిచిపెట్టడంతో కాలువలు అపరిశుభ్రతకు చిరునామాగా మారుతుంది. కాలువలను కూడిక తీసిన వారం రోజుల వ్యవధిలోనే మరల పేరుకుపోవడంతో పంచాయతీ పూడికతీతలకు అధిక వ్యయాన్ని వెచ్చించాల్సి వస్తోంది. అందులో భాగంగా తాజాగా పూడికతీతలను నిర్వహిస్తూ వీధులను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచుకోవాలని సర్పంచ్ సీతారాం స్థానికులకు అవగాహన కల్పిస్తున్నారు.

## కొత్తపేటలో కొట్లాట



**నెల్లిమర్ల, మే 24, మేజర్ న్యూస్:** మండలంలోని కొత్తపేట గ్రామంలో వైసీపీ, జనసేన వర్గీయుల మధ్య శుక్రవారం కొట్లాట చోటు చేసుకుంది. ఈ కొట్లాటలో వైసీపీకి చెందిన గ్రామ సర్పంచి అట్టాడ శ్రీనుకు, పలువురు జన సైనికులకు గాయాలయ్యాయి. స్థానికులు అందించిన వివరాల ప్రకారం... గ్రామ పరిధిలోని చిన్న జగ్గయ్య చెరువులో మట్టి తవ్వకాల విషయంలో ఇరువర్గాల మధ్య వివాదం తలెత్తింది. చెరువులో మట్టిని కేవలం గ్రామస్తులు మాత్రమే తరలించుకోవాలని, అయితే సర్పంచి ఆధ్వర్యంలో ఇతరులు కూడా ట్రాక్టర్లతో తీసుకుపోతున్నారని జనసేన నాయకులు సర్పంచిని నిలదీశారు. దీంతో వైసీపీ, జనసేన నాయకుల మధ్య మాటా మాటా పెరిగింది. చివరకు కొట్లాటకు దారితీసింది. ఈ కొట్లాటలో సర్పంచి శ్రీనుకు తలపై గాయమైంది. చికిత్స నిమిత్తం ఆయన జిల్లా కేంద్రాస్పత్రిలో చేరారు. అలాగే తమకు కూడా దెబ్బలు తగిలాయని జనసేన పార్టీకి చెందిన సువ్వాని రమణ, గురాన గోవింద, కల్యాణం లోకేష్, పంచాది రమణ మిమ్స్ ఆస్పత్రిలో చేరారు. ఇదిలా ఉంటే కొట్లాట విషయం ఇటు ఎమ్మెల్యే లోకం నాగ మాధవికి, అటు జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు వరకు వెళ్ళింది. ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీనును మాజీ ఎమ్మెల్యే బడుకొండ అప్పలనాయుడు, జడ్పీటీసీ సభ్యుడు గదల సన్యాసినాయుడు, వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు పరామర్శించారు. ఇరువర్గాల మీద కేసు నమోదు చేస్తామని ఎస్సై గణేశ్ తెలిపారు.

## బ్రహ్మంగారి మఠానికి విరాళం



**నెల్లిమర్ల, మే 23, మేజర్ న్యూస్:** మండలం లోని సారిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మద్వి రాట్ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయ అభివృద్ధికి ఇద్దరు భక్తులు విరాళాలు అందజేశారు. టెక్కలి వాస్తవ్యులు పూర్ణ చంద్, ఆయన సోదరుడు తారకేశ్వరరావు ఆలయంలోని స్వామి వారిని శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పూర్ణచంద్ రూ 10 వేలు, తారకేశ్వరరావు రూ 11 వేలు ఆలయ అభివృద్ధికి అందించారు. దాతలకు ఆలయ కమిటీ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఎంఈవో-2గా జ్ఞాన శంకర్ బాధ్యతలు స్వీకరణ



**నెల్లిమర్ల, మే 23, మేజర్ న్యూస్:** మండల విద్యాశాఖాధికారి-2గా విజ్ఞాన శంకర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కొండవెలగాడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న ఆయనకు ఎంఈవో-2గా బాధ్యతలు అప్పగిస్తూ సంబంధిత అధికారులు ఈ మేరకు ఉత్తర్వులు జారీచేశారు. బాధ్యతలు స్వీకరించిన జ్ఞాన శంకర్ ను ఎంఈవో-1 ఉపాధ్యాయుల సూర్యనారాయణ మూర్తి, కామన్ ఎగ్జామినేషన్స్ బోర్డు జిల్లా కార్యదర్శి సన్యాసిరాజు, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పతివాడ త్రినాధ్, ఉండ్రు శ్రీనివాసరావు, కుసుమంచి మోహన్, కెఎస్ఎస్ గణేష్ తదితరులు అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే 'ప్రజా దర్బార్': కళా వెంకట్రావు





**గుర్ల 23 మే మేజర్ న్యూస్ :** శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో ప్రజా దర్బార్ నిర్వహించారు ఈ సందర్భంగా కెల్ల గుర్ల గరికి వలస వల్లపురం కొండగండ్రేడు పెనుబర్తి తదితర గ్రామాల నుంచి వచ్చిన రైతులు ఫిర్యాదారులు ఫిర్యాదులు అందజేశారు ప్రతి సమస్యను పరిష్కరించడం జరుగుతుందన్నారు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సన్యాసినాయుడు కిరణ్ కుమార్ పిల్ల అప్పలనాయుడు కిలారి సూర్యనారాయణ దాసరి శివప్రసాద్ కనిమేరక కృష్ణ సన్యాసినాయుడు వివిధ గ్రామాల నాయకులు సర్పంచులు పాల్గొన్నారు




## నీటి చార్జీలను చెల్లించి నగరపాలక సంస్థకు సహకరించాలి



**విజయనగరం కార్పోరేషన్, మే 23, మేజర్ న్యూస్:** నీటి చార్జీలను సకాలంలో చెల్లించి నగరపాలక సంస్థకు సహకరించాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య కోరారు. ఈ మేరకు ఆయన ఆదేశాలతో సచివాలయ సిబ్బంది నగర వ్యాప్తంగా నీటి చార్జీల వసూలు ప్రక్రియను ముమ్మరం చేశారు. దీర్ఘకాల బకాయి పడ్డ నీటి చార్జీలను వసూలు చేసేందుకు టీముల వారీగా కృషి చేస్తున్నారు. మొండి బకాయిదారులకు నోటీసులను జారీ చేస్తున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ నీటి పంపిణీకి ఎంతో వ్యయ ప్రయాసలు కోర్చి తాము కృషి చేస్తున్నామన్నారు. నీటి పంపిణీకి నిరంతరం శ్రమించాల్సి ఉంటుందని చెప్పారు. కాబట్టి సకాలంలో నీటి చార్జీలను చెల్లించి సహకరించాలని చెప్పారు. నీటి చార్జీలు చెల్లించని వారి కుళాయి కనెక్షన్లను తొలగించి వేయాలని సిబ్బందికి ఆదేశించామని చెప్పారు. సిబ్బందికి రోజువారీ లక్ష్యాలను నిర్దేశించి, ప్రతివారం సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. నీటి చార్జీల వసూళ్ల ఆవశ్యకతను వివరిస్తూ ప్రజలలో అవగాహన కల్పిస్తున్నామన్నారు.

## ఎల్ఆర్ఎస్, బిపిఎస్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలి




**విజయనగరం కార్పోరేషన్, మే 23, మేజర్ న్యూస్:** పెండింగ్ లో ఉన్న ఎల్ఆర్ఎస్, బిపిఎస్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా కృషి చేయాలని ప్రణాళికా సిబ్బందికి విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. ఈ మేరకు ఈరోజు కార్యాలయంలో నిర్వహించిన టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి క్రిడయ్ సంస్థ ప్రతినిధులు హాజరై టౌన్ ప్లానింగ్ కి సంబంధించి ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త జీఓలలో ఎదురైన అభ్యంతరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లేలా కమిషనర్ కృషి చేయాలని కోరారు. చాలా కాలంగా పెండింగ్లో ఉన్న సమస్యలను సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని కోరారు. మరి కొంతమంది టిడిఆర్ సమస్యల పైన ప్రస్తావించారు. అనంతరం కమిషనర్ పల్లి నల్లనయ్య మాట్లాడుతూ ఎల్ఆర్ఎస్, బిపిఎస్ దరఖాస్తులను పరిష్కరించేందుకు ప్రభుత్వం మరో 3 నెలలు గడువు పొడిగించిందన్నారు. వ్యక్తిగత దరఖాస్తులను కూడా తక్షణమే పరిష్కరించేందుకు అవసరమైన చొరవ చూపాలన్నారు. క్షేత్రస్థాయిలో ఎదురయ్యే ఇబ్బందులను తమ దృష్టికి తెచ్చినట్లయితే అవి పరిష్కారం అయ్యే విధంగా చూస్తామన్నారు. నగరంలో అనధికార ఫ్లెక్స్ బోర్డులు ఉండరాదన్నారు. పోస్టర్లు లేకుండా చూడాలన్నారు. అనధికార ప్రకటన బోర్డులు గుర్తించి అపరాధ రుసుములను విధించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సిటీ ప్లానర్లు హరిబాబు, రమణమూర్తి, టిపిఓ అప్పలరాజు, క్రిడయ్ సంస్థ జిల్లా అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్, సురేంద్ర పాల్గొన్నారు.

## కరోనా నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి: జీవనరాణి



**విజయనగరం టౌన్, మే 23, మేజర్ న్యూస్:** కరోనా నివారణకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ జీవన రాణి ఒక ప్రకటన లో తెలిపారు. జ్వరం లేదా చలి, దగ్గు, అలసట, గొంతునొప్పి, రుచి లేదా వాసన కోల్పోవడం, తలనొప్పి, కండరాలు లేదా శరీర నొప్పులు, ముక్కు కావడం లేదా ముక్కుదిబ్బడ, వికారం, వాంతులు, విరోచనాలు ఉంటే దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని,ఎవరు ఆందోళన చెందవలసిన అవసరము లేదని తెలియ చేసారు. ప్రార్ధన సమావేశాలు, సామాజిక సమావేశాలు, ఇతర కార్యక్రమాల వంటివి వాయిదా వేసుకోవాలని, రైల్వే స్టేషన్లు , బస్టాండ్లు విమానాశ్రయాలు వంటి ఎక్కువ జనాభా ఉన్న ప్రదేశాల్లో మాస్కులు తప్పనిసరిగా వాడాలని, భౌతిక దూరం పాటించాలని, హ్యాండ్ వాష్ మొదలైన వాటితో పాటు, కోవిడ్ నిబంధనలు పాటించాలని తెలియ చేసారు. జిల్లాలో పి హెచ్ సి, యు పి హెచ్ సి లలో పనిచేయుచున్న వైద్య సిబ్బంది కోవిడ్ పై అప్రోపియట్ బిహేవియర్ కొరకు ప్రచారము చేయాలని ఆదేశించారు.




## ప్రజా ఫిర్యాదులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

: జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ఐపిఎస్



**పలాస, మే 23, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం లో వచ్చే ప్రజా ఫిర్యాదులు ను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలో గల పోలీసు అధికారులను ఆదేశించారు.జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర రెడ్డి శుక్రవారం కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ఆయా ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. కాశీబుగ్గ, పలాస పరిసర ప్రాంత ప్రజలు కొరకు శుక్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" నందు సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ మహేశ్వర రెడ్డి స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి,సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు.తక్షణమే ఆయా ఫిర్యాదులను గూర్చి సంబంధిత పోలీస్ అధికారులకు తెలిపి చట్ట ప్రకారం విచారణ జరిపి త్వరితగతిన పరిష్కారం అందించాలని ఆదేశించారు.కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో ప్రత్యేకంగా నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో సివిల్,కుటుంబ కలహాలు, ఆస్తి,కొట్లాట,మిస్సింగ్,చీటింగ్ ఇతరత్రా అంశాలపై ఫిర్యాదులు అందాయి.ఆయా పిర్యాదులు పై తీసుకున్న చర్యలు ను నివేదిక రూపంలో నిర్ణీత సమయంలో జిల్లా పోలీసు కార్యాలయానికి అందజేయాలని జిల్లా సంభందిత అధికారులను సూచించారు.

## జర్మనీలో నేడు మినీ మహానాడు

– ముఖ్య అతిథులుగా పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

– నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి హాజరు

– ఎయిర్ పోర్టులో ఘన స్వాగతం పలికిన ఆహ్వానకమిటీ



**పలాస, మే 23, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది.ఇందులో భాగంగా ఈ నెల 24,25 న అనగా శనివారం,ఆదివారం జర్మనీ లో మినీ మహానాడు కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.మినీ మహానాడులో పాల్గొనేందుకు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష,నియోజకవర్గ సమన్వయ కర్త వై.వెంకన్న చౌదరి ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.జర్మనీ ఎయిర్ పోర్టునకు చేరుకున్న ఎమ్మెల్యే దంపతులకు జర్మనీలోని మినీ మహానాడు ఆహ్వాన కమిటీ సుమంత్ కొర్రపాటి,అఖిల్ దున్న,రాజశేఖర్ పార్ణపల్లి,విక్రమ్ కుమార్ తల్లపనేని,కళ్యాణ్ సుంకు,తదితరులు పుష్ప గుచ్చాలు అందించి ఘన స్వాగతం పలికారు.

# పార్టీ ప్రతిష్ఠ అందరి బాధ్యత...

## వైకాపా జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్



**పోలాకి, మే 23, మేజర్‌న్యూస్:** వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ కార్యాలయం యందు జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అధ్యక్షతన శ్రీకాకుళం పార్లమెంట్ పార్టీ పరిశీలకులుగా నియమించబడిన ఎమ్మెల్సీ కుంభ రవిబాబు జిల్లాకి విచ్చేస్తున్న సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్తలు మరియు పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించడమైంది. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు అందరూ కలిసికట్టుగా కలిసి మెలిసి పని చేయాలన్నారు. కార్యకర్తలకు అభిమానులకు తగిన గుర్తింపు ఇవ్వడం జరుగుతుందన్నారు. 50సంవత్సరాలు దాటిన వారికి వృద్ధాప్యం పింఛను నేటివరకు దాని ఊసేలేదన్నారు. శ్రీకాకుళం పార్లమెంట్ పార్టీ పరిశీలకులు ఎమ్మెల్సీ కుంభ రవిబాబు మాట్లాడుతూ ఏపీలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని అభివృద్ధి సంక్షేమం ఊసేలేదని రెడ్ బుక్ రాజ్యమేలుతుందన్నారు. శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం మాట్లాడుతూ ప్రజలకు మేలు చేసిన పార్టీ మనదేనని భవిష్యత్తులో పేదలకు మేలు చేసే పార్టీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని తెలియజేశారు. రాష్ట్ర డాక్టర్స్ విభాగం అధ్యక్షులు సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచకపాలన జరుగుతుందని, పరిపాలన గాడి తప్పిందని రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ కార్యకర్తలను నాయకులను ఇబ్బంది పెడుతున్నారని తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం పార్లమెంట్ పార్టీ పరిశీలకులు ఎమ్మెల్సీ కుంభ రవిబాబు, శ్రీకాకుళం పార్లమెంటరీ పార్టీ సమన్వయకర్త తమ్మినేని సీతారాం,రాష్ట్ర డాక్టర్స్ విభాగం అధ్యక్షులు సీదిరి అప్పలరాజు, పార్టీ క్రమశిక్షణ కమిటీ సభ్యులు రెడ్డి శాంతి కి అభినందనలు తెలియజేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పిరియా విజయ సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావు, సమన్వయ కర్తలు రెడ్డి శాంతి (పాతపట్నం), చింతాడ రవి కుమార్ (ఆమదాలవలస), గొర్లె కిరణ్ కుమార్ (ఎచ్చెర్ల), పేడాడ తిలక్ (టెక్కలి) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిల్లి సత్యనారాయణ , పోలాకి జడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, వివిధ కార్పొరేషన్ మాజీ చైర్మన్ లో అందవరపు సూరిబాబు, మామిడి శ్రీకాంత్, ఎమ్.పి.పిలు వాన గోపి, అంబటి నిర్మల శ్రీనివాస్, గొండు రఘురాం, ముద్దాడ దమయంతి బైరాగినాయుడు , జిల్లా ప్రధాన కార్యదర్శి గేదెల పురుషోత్తం, ఎచ్చెర్ల శ్రీధర్,ఎం స్వరూప్, గొండు కృష్ణ,జిల్లా గ్రీవెన్స్ విభాగం అధ్యక్షులు రౌతు శంకరరావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు మార్పు పృథ్వీరాజ్,జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు కె సిహెచ్ గుప్తా,తమ్మినేని చిరంజీవి నాగ్, చిట్టి జనార్ధన, మూకాళ్ళ తాతబాబు, గుంగు నరేంద్ర, గుండ హరీష్,ఎస్సీ సెల్ అధ్యక్షులు ముంజేటి కృష్ణ, బైరి మురళీ, తంగి అప్పన్న స్వామి,కింజరాపు రమేష్, బేగ్, యస్.సత్యనారాయణ,యజ్జల గురుమూర్తి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదర్బార్ తో సమస్యలు పరిష్కారం

–అర్హత ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తా

–ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్



**ఆమదాలవలస, మే 23, మేజర్‌న్యూస్:** ప్రజా దర్బార్ తో ప్రజా సమస్యలను పరిష్కరించుకోవచ్చునని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు ప్రతి వారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో టిడిపి కార్యాలయంలో శుక్రవారం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించి, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ప్రజలు అందజేసిన దరఖాస్తులను పరిశీలించి వెంటనే అధికారులకు పరిష్కరించాలని ఆదేశించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని భరోసా ఇచ్చారు. ప్రజా సమస్యలు తీర్చేందుకు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా వచ్చి తమ సమస్యలను విన్నవించుకోవచ్చునని అన్నారు. ప్రజా పాలన దిశగా కూటమి ప్రభుత్వం నిరంతరం పని చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు ఆసరా, సీఎం సహాయ నిధి

– క్షతగాత్రునికి సీఎం సహాయ నిధి అందజేత

– ఎమ్మెల్యే గొండు. శంకర్



**శ్రీకాకుళం టౌన్, మే 23, మేజర్‌న్యూస్:** పేదలకు ఆసరా, సీఎం సహాయ నిధని, ప్రజారోగ్యమే మాకు ముఖ్యమని శ్రీకాకుళం ఎమ్యెల్యే గొండు. శంకర్ అన్నారు. స్థానిక మహాలక్ష్మి నగర్ కోలనీకి చెందిన వనరాస.సురేష్ రహదారి ప్రమాదంతో అనారోగ్య కారణంగా మంచానికే గత కొంత కాలంగా పరిమితమయ్యారు. ప్రస్తుతం చికిత్స పొందుతూ లివర్ సంబంధిత వ్యాధితో కూడా బాధపడుతున్నారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఆర్థిక స్థోమత అడ్డం కాగా, సీఎం సహాయనిధికి దరకాస్తు చెయ్యగా, స్పందించిన ఎమ్యెల్యే గొండు. శంకర్ సీఎం సహాయనిధినుండి 66,900 రూపాయల చెక్ ను బాధితునికి ఎమ్యెల్యే కార్యలయంలో అందించి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ఆరోగ్య సంపదతోనే అత్యుత్తమ అభివృద్ధి సాధ్యమని, శారీరకంగా, దృడంగా ఉంటేనే జీవించగలమన్నారు. కుటుంబంలో ఒకరు అనారోగ్యం పాలయితే కుటుంబమంతా అస్తవ్యస్తం అవుతుందని, కుటుంబంలో వ్యక్తి అనారోగ్యానికి గురికావడం నిజంగా బాధాకరమైన విషయమన్నారు. మీకు కష్టం ఎదురైనప్పుడు, మీ కుటుంబాన్ని 'పెద్దకొడుకు' గా ఆదుకుంటానని మాటఇచ్చానని, ఇప్పుడు నిలుపుకుంటున్నానన్నారు. వైద్య ఖర్చుల కోసం నా వంతుగా మీకు సీఎం సహాయ 'నిధి' నుంచి రూ.66,900/– మంజూరు చేశామన్నారు. మెరుగైన చికిత్సకు అవసరమైనవిధంగా ఖర్చు చేస్తూ ఆరోగ్యంగా ఉంటూ మీ కుటుంబానికి అండగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో వనరాస.సురేష్ కుటుంబ సభ్యులు, స్థానికులు, టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: మేయర్ పీలా



**విశాఖపట్నం, మే 23, మేజర్ న్యూస్:** మహా విశాఖనగరం టౌన్ కొత్త రోడ్ జంక్షన్ లో ప్రజలకు, రవాణా సౌకర్యానికి ఇబ్బంది కలగకుండా జరుగుచున్న కల్వర్టు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నియంత్రణ పట్ల అవగాహన కార్యక్రమాలు చేపడుతూ అప్రమత్తంగా ఉండాలని జీవీఎంసీ అధికారులకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు ఆదేశించారు. శుక్రవారం ఆయన జోన్-4,38వ వార్డు కార్పొరేటర్ విజయలక్ష్మి, టిడిపి నాయకులు గోడె నరసింహాచారి తో కలిసి టౌన్ కొత్త రోడ్డు, బురుజుపేట, కంచర వీధి, కనకమహాలక్ష్మి టెంపుల్, టౌన్ హాల్, వన్ టౌన్ శివాలయం వీధి తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ పర్యటనలో మేయర్ ముందుగా టౌన్ కొత్త రోడ్డు ప్రధాన రోడ్ లో జరుగుచున్న కల్వర్టు పనులను వెంటనే పూర్తి చేసి ప్రజా రవాణా సౌకర్యానికి వెసులుబాటు కల్పించాలని కనక మహాలక్ష్మి దేవాలయం ఎదురుగా బహిరంగ మూత్ర విసర్జన జరుగుతున్నందున అచట టాయిలెట్లను నిర్మించడానికి ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ప్రభుత్వ గోషా ఆసుపత్రి సమీపంలో ఫ్రైడే ఫ్రైడే సందర్భంగా దోమల నిర్మూలనకు మలేరియా విభాగం ఏర్పాటుచేసిన అవగాహన ప్రదర్శనను సందర్శించి దోమలు వృద్ధి కాకుండా ఎటువంటి జాగ్రత్తలు చేపడుతున్నారని, నిత్యం వార్డులలో వీధులలో ఫాగింగ్, స్ప్రేయింగ్ యాంటీ లార్వాల్ కార్యక్రమాలు అలాగే ప్రజల్లో చేపడుతున్న అవగాహన కార్యక్రమాల్లో ఎన్ని ఇళ్ల నుండి శాంపిల్స్ కలెక్ట్ చేశారని మలేరియా అధికారులను ఆరా తీసి సంబంధిత పుస్తకాలను పరిశీలించి మలేరియా సిబ్బంది అలసత్వంతో విధులు నిర్వహిస్తున్నందున ఒక మలేరియా వర్కర్ ను విధులనుండి తొలగించాలని, మలేరియా ఇన్స్పెక్టర్ రామచంద్రరావుకు షోకాజ్ నోటీస్ ఇవ్వాలని, సహాయ వైద్యాధికారి పర్యటన లోపం స్పష్టంగా కనిపిస్తుందని సరి చేసుకునేలా చర్యలు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారికి మేయర్ ఆదేశించారు. అనంతరం టౌన్ హాల్, వైజాగ్ పటమ్ క్లబ్, హెచ్ఆర్డి సెంటర్, వాటర్ ట్యాంక్ ప్రాంగణాన్ని సందర్శించి, టౌన్ హాల్ నందు వాచ్ మేన్ ను ఏర్పాటు చేయాలని, హెచ్ఆర్డి సెంటర్ జీవీఎంసీకి ఎంత అద్దె చెల్లిస్తున్నారని, వాటర్ ట్యాంక్ ప్రాంగణంలో పెరిగిన తుప్పలను వెంటనే తొలగించి అందంగా తీర్చి దిద్దాలని సంబంధిత వివరాలతో నివేదిక ను అందించాలని, అనంతరం వన్టౌన్ శివాలయం వీధిలో గాంధీ పార్కు కాంపౌండ్ వాల్ ను పెంచేందుకు రోడ్డుకు ఇబ్బంది లేకుండా స్థానికులతో చర్చించి అవసరమైతే ప్రతిపాదన సమర్పించాలని జోనల్ కమిషనర్ మల్లయ నాయుడుకు ఆదేశించారు. ఆ సమీపంలో వీధిలో ఆక్రమిత బడ్డీలను వెంటనే తొలగించాలని ఏసిపి ఝాన్సీ లక్ష్మికి ఆదేశించారు. అనంతరం మేయర్ కనకమహాలక్ష్మి అమ్మవారిని, కంచర్ వీధిలో వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించి దర్శించుకున్నారు. వెంకటేశ్వర స్వామి టెంపుల్ ఎదురుగా ఉన్న నూతికి మరమ్మతులు చేపట్టి ప్రజల తాగునీటికి సిద్ధం చేయాలని ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ వెంకటేశ్వరరావును ఆదేశించారు. ఈ పర్యటన కార్యక్రమంలో కార్యనిర్వాహక ఇంజనీర్లు మురళీకృష్ణ, యు ఎన్ నరసింహారావు, సహాయ వైద్యాధికారి కృష్ణంరాజు, ఏపీడి పద్మావతి, ఉప కార్యనిర్వాహక ఇంజనీర్లు, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 17 వినతులు

**విశాఖపట్నం, మే 23, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కి సంబంధించి 17 వినతులు వచ్చాయని జీవీఎంసీ సిటీ ప్లానరు కె.ధనుంజయ్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని సమావేశ మందిరం లో సిపి లు, డీసీపీలు, ఏసీపీలుతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిటీ ప్లానరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సోమవారం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ కార్యక్రమం లో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, ప్రతి శుక్రవారం జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, సిటీ ప్లానరు అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి జివిఎంసి కి సంబంధించి 17 వినతులు వచ్చాయని, అందులో ముఖ్యంగా 2వ జోన్ కు 05, 3వ జోన్ కు 02, 4వ జోన్ కు 04, 5వ జోన్ కు 01, 6వ జోన్ కు 03, 7వ జోన్ కు 01, 8వ జోన్ కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. జీవీఎంసీ పరిధిలో ప్రజలు పట్టణ ప్రణాళిక విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం నమోదుచేసుకోవచ్చునన్నారు. వచ్చిన దరఖాస్తులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలన్నారు.

## దువ్వాడ రైల్వే స్టేషన్లో డీఆర్ఎం తనిఖీలు



**విశాఖపట్నం, మే 23, మేజర్‌న్యూస్ :** వాల్తేరు డివిజన్ రైల్వే జనరల్ మేనేజర్ (డిఆర్ఎం) లలిత్ బోహ్రా, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్-1 కె. సందీప్ బ్రుందం తూర్పు తీర రైల్వే దువ్వాడ స్టేషన్లో అమృత భారత్ పథకం క్రింద జరుగుతున్న పునరాభివృద్ధి పనులను తనిఖీ చేశారు. ప్రధాన రైల్వే స్టేషన్ నిర్మాణాన్ని పరిశీలించి, ప్లాటుఫారమ్-1 వద్ద భవన నిర్మాణం, 12అడుగుల వెడల్పుగల ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు, సుందరీకరణ, ప్లాటుపారమ్4 వైపు ఉన్న రోడ్డు విస్తరణ పనులు పరిశీలించి ప్లాటుపారమ్పై ఉన్న దుకాణదారులతో సంభాషించారు. ఈ సందర్భంగా జడ్ఆర్యూసిసి సభ్యుడు కంచుమూర్తి ఈశ్వర్, దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జాషువా, కామేశ్వరరావు డిఆర్ఎం, సీనియర్ డిసిఎం-1లను ఘనంగా సత్కరించి వినతి పత్రం సమర్పించారు. 1. విశాఖ- తిరుపతి విశాఖపట్నం ఎసి డబుల్ డెక్కర్ రాత్రి ఎక్స్ ప్రెస్ ట్రైన్ నం.22707-08లో తాత్కాలికంగా లేదా శాస్వతంగా 2ఎసి, 3ఎసి, 3ఇ కోచ్లను చేర్చాలని, 2. దువ్వాడ రైల్వే స్టేషన్లో కోచ్లకు నీటి సరఫరా సౌకర్యం కల్పించడం, కోచ్ నిర్వహణ సిబ్బందిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. బౌద్ధకొండ ప్రాంతంలో నీటి సరఫరాతో పచ్చదనం పెంపకం, పిఎఫ్ 4 వద్ద లోకాస్ట్ దుఖాణాల ఏర్పాటు, రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన సర్కిల్ సుందరీకరణపై డిఆర్ఎం అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిఆర్ఎంతో పాటు కె.సందీప్, ఆర్పిఎఫ్ సర్కిల్ ఇనస్పెక్టర్ రమణ, దువ్వాడ సీనియర్ డివిజనల్ ఇంజనీర్(సౌత్) సాయినువాబ్నాథ్, ఐఒడబ్ల్యూ శ్రీనివాసులు, రవికిరణ్, ఎలక్ట్రికల్ డి.వి.రమణ, ఎం.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు. దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్, మానవ వికాస్: మానవత, స్పందన చేయూత ఫౌండేషన్, లయన్స్ క్లబ్, సత్యసాయి సమితి, ఇతరులు ప్రపంచ పర్యావరణ దినోత్సవవం ప్రచార సందర్భంగా ఈ నెల 25 ఆదివారం ఉదయం 10గంటలకు నిర్వహించే ర్యాలీ, స్వచ్ఛ భారత్ కార్యకలాపాలకు కె.సందీప్ సీనియర్ డిజియం1 అనుమతి ఇచ్చారు.

## 20 పడకలతో విమ్స్ లో కోవిడ్ వార్డు సిద్ధం

- అందుబాటులోకి కోవిడ్ రాపిడ్ కిట్స్, మందులు
- కొత్త కోవిడ్ వైరస్ పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి
- విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు



**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** మూడేళ్ల కిందట ప్రపంచాన్ని అతలాకుతలం చేసిన కరోనా మరో రూపాంతరం చెంది విజృంభిస్తున్న వేళ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైందని విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ డైరెక్టర్ డాక్టర్ కే రాంబాబు తెలిపారు. సరికొత్త వేరియంట్ జెఎన్ 1, ఎల్ ఎఫ్ 7, ఎన్ బి 1.8 ఆందోళన కలిగిస్తున్న తరుణంలో ప్రభుత్వం ఆదేశాల మేరకు విమ్స్ ఆస్పత్రిలో 20 పడకలతో ప్రత్యేక వార్డు సిద్ధం చేసినట్లు తెలిపారు. నగరంలో ఒక కేసు నమోదు కావడంతో కోవిడ్ వైద్య పరీక్షల నిమిత్తం రాపిడ్ కిట్లను కూడా అందుబాటులోకి తీసుకొని వచ్చామన్నారు.. రాపిడ్ కిట్ లో పాజిటివ్ అని వస్తే వెంటనే ఆర్టిపిసిఆర్ పరీక్షలకు పంపించి కోవిడ్ నిర్ధారణ చేయనున్నట్లు తెలిపారు.. ముందు జాగ్రత్త చర్యలో భాగంగా కోవిడ్ రోగులకు వైద్యం అందించేందుకుగాను వైద్యులకు సిబ్బందికి పిపి కిట్లను.. రోగులకు అవసరమైన మందులను సమకూర్చమని అన్నారు. కోవిడ్ కొత్త వేరియంట్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని.. భౌతిక దూరం పాటించాలని డాక్టర్ సూచించారు.

## వీఎంఆర్‌డీఏ 2041 మాస్టర్ ప్లాన్‌పై అభ్యంతరాల స్వీకరణ

### జూన్ 21 వరకూ గడువు



**విశాఖపట్నం, మే 23, మేజర్‌న్యూస్ :** వీఎంఆర్‌డీఏ రూపొందించిన బృహత్ ప్రణాళిక -2041(మాస్టర్ ప్లాన్) ను సరి చేసేందుకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం అభ్యంతరాలను స్వీకరిస్తోంది. ఈ మేరకు శుక్రవారం ప్రకటన జారీ చేసింది. గత ప్రభుత్వ పెద్దలు మాస్టర్ ప్లాన్‌ను తమకనుకూలంగా స్వప్రయోజనాల కోసం మార్పులు చేర్పులు చేసుకొని అనుచిత లబ్ది పొంది, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురి చేసిన విషయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు దృష్టికి ఛైర్ పర్సన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ తాజాగా తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో గతంలో జరిగిన తప్పిదాలను సరిద్దే విధంగా కూటమి ప్రభుత్వం బృహత్ ప్రణాళికను (మాస్టర్‌ప్లాన్) పునః పరిశీలనకు అనుమతించినదని పేర్కొన్నారు. ఈనెల 22వ తేది నుంచి జూన్ 21 వరకు అభిప్రాయాలు/సలహాలను వీఎంఆర్‌డీఏ ఆఫీస్ 7వ ఫ్లోర్ నందు స్వయంగా గాని, పోస్ట్ ద్వారా గాని లేదా వీఎంఆర్‌డీఏ.జీవోవీ.ఇన్./అబ్జెక్షన్స్ వెబ్ సైట్ ద్వారా తెలుపవచ్చునని, ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాల వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ప్రణవ్ గోపాల్ తెలిపారు

## హైదరాబాద్‌లో అదిరిన వీఎంఆర్‌డీఏ రోడ్ షో

**విశాఖపట్నం, మే 23, మేజర్‌న్యూస్ :** విశాఖను ఆర్థిక రాజధానిగా చేసేందుకు నిరంతరం తపిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్దేశిస్తున్న లక్ష్యాలను చేరుకునేందుకు శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన రోడ్ షో అదిరింది. హైదరాబాద్ రహేజ మైండ్ స్పేస్ లో నిర్వహించిన రోడ్ షో కార్యక్రమంలో మధురవాడలో ఉన్నటువంటి వీఎంఆర్‌డీఏకి చెందిన మధురవాడ హైట్స్ 87.80 ఎకరాల భూమిని ప్రైవేట్ అండ్ పబ్లిక్ పద్ధతిలో జాయింట్ గా డెవలప్మెంట్ చేసేందుకు గల అవకాశాలను వివరించేందుకు ఏర్పాటు చేసిన రోడ్ షో కార్యక్రమానికి జీఎంఆర్, రహేజా, సముద్ర మరియు ఇతర ముఖ్యమైన రియాల్టీ డెవలపర్లు హాజరయ్యారు. విశాఖపట్నం ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు ఇతర అనుబంధిత విషయాలపై చర్చించి తమ యొక్క సంసిద్ధతను వ్యక్తం చేశారని జాయింట్ కమిషనర్ రమేష్ తెలిపారు. ఈ రోడ్ షోలో పర్యవేక్షక ఇంజినీర్ భవానీ శంకర్, ప్రణాళికాధికారి వెంకటేశ్వర రావు పాల్గొన్నారు.

## సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

### జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**విశాఖపట్నం, మేజర్ న్యూస్:** ఈ నెల 25వ తేదీన జరిగే సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని, విశాఖ పరిధిలోని 19 పరీక్షా కేంద్రాల్లో జామర్లు ఏర్పాటు చేయాలని బెల్ అధికారులకు సూచించారు. పరీక్షకు 8,424 మంది అభ్యర్థులు హాజరుకానున్న నేపథ్యంలో తగిన విధంగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని, తాగునీరు, టాయిలెట్ల వంటి కనీస వసతులు కల్పించాలన్నారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ మీటింగు హాలులో జేసీ, డీఆర్వో, ఇతర అధికారులతో కలిసి పరీక్ష నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు, ఇతర అంశాలపై సుదీర్ఘంగా సమీక్షించిన ఆయన అధికారులకు పలు మార్గదర్శకాలు జారీ చేశారు. యూపీఎస్సీ ఆధ్వర్యంలో సివిల్స్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా ముందు జాగ్రత్త చర్యగా కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. 0891-2590100, 0891-2590102 నెంబర్లను అందుబాటులో ఉంచుతున్నామని, ఏమైనా సమస్యలుంటే పై నంబర్లను సంప్రదించాలని సూచించారు. పరీక్షా కేంద్రాల వద్ద మౌలిక వసతుల కల్పనతో పాటు నిరంతరాయ విద్యుత్ సరఫరా, తాగునీరు అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్ష రెండు సెక్షన్లలో అనగా ఉదయం 9.30 నుంచి 11.30 గంటల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 4.30 గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. అభ్యర్థులు గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని హితవు పలికారు.

# హత్యల మిస్టరీగా మిస్సింగ్ కేసులు..!!

(మేజర్ న్యూస్, సిటీ క్రైమ్)

విశాఖ నగరం ఇప్పుడు నేరాలకు కేరాఫ్ అడ్రస్ గా మారింది.ప్రతిరోజు ఏదో చోట నేరం జరగడం సర్వసాధారణమైపోయింది.అత్యధికంగా మిస్సింగ్ కేసుల్లో థ్రిల్లర్ తలపించే మిస్టరీ హత్య కేసులో కోకొల్లలుగా వెలుగులోకి వస్తున్నాయి. ఇందులో పోలీస్ స్టేషన్లో నమోదు అయిన కేసులు కొన్ని ఉంటే నమోదు కాని కేసులు మరెన్నో ఉన్నాయి. ఇందులో దొంగతనాలు, దోపిడీలు, కొట్లాటలు, ఆత్మహత్యలు, హత్యలు, ఇలా ఎన్నో ఉన్నాయి. వీటిలో కొన్ని మిస్సింగ్ కేసులు మాత్రమే పోలీసులు వరకు వస్తున్నాయి. మిగతా కేసులు పోలీసుల స్టేషన్ల చుట్టూ రావడం లేదనే తెలుస్తోంది! ప్రస్తుతం నగరంలో హత్యలు, ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపిన కేసులు కూడా విశాఖ లో పురుడు పోసుకున్నాయి. ప్రేమోన్మాది ఘాతుకాలు, హత్యలు, కిడ్నాప్ లు ,హత్యాయత్నాలు ఒకటి కాదు విశాఖ లో అనేక కేసులు సంచలనప్త్రగా మారి పోలీసులకు సవాల్ గా నిలిచాయి. చట్టం తన పని తాను చేసుకుపోతుంది అనేది రొటీన్ మాట. కానీ ఆ చట్టమే సరిగా పనిచేయకుండా పక్కదారి పడితే పర్యవసానం ఎలా ఉంటాదన్నది కొన్ని పోలీసు స్టేషన్లో కేసులో వ్యవహరించిన తీరును బట్టి తెలుస్తుంది. చివరికి అధికారులు గొప్పలు కోసం ఇప్పుడు వీరి చేసిన కేసులు సోషల్ మీడియా లో పోస్టులు పెట్టుకొని పబ్లిసిటీ చేసుకొనే పనిలో మన విశాఖ పోలీసులు ఉన్నారనే చెప్పాలి.ప్రస్తుతం విశాఖలో క్రైమ్ కథ ఇక్కడతో ఆగిపోలేదు. నేరాలు ఇంకా పెరుగుతూనే ఉన్నాయి. ఇందులో ముఖ్యంగా మిస్సింగ్ కేసులు సంఖ్య పెరుగుతూ ఉంది.రోజురోజుకు పెరిగిపోతున్న మిస్సింగ్ కేసులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఈ కేసుల దర్యాప్తులో పోలీసులు అంతగా శ్రద్ధచూపడం లేదనే విమర్శలు ఉన్నాయి. తాజాగా మహారాణి పేట పోలీసులు మిస్సింగ్ కేసు హత్య కేసుగా తేల్చారు.. మహారాణి పేట పోలీస్ స్టేషన్ లో నమోదైన మిస్సింగ్ ఎట్టకేలకు మూడేళ్ళ తర్వాత హత్య కేసుగా తేల్చారు. మృతురాలు పల్లా గీత (45) కుమార్తె ఆబోతు సునీత 2021 డిసెంబర్ 21న తన తల్లి కనిపించడం లేదని,ఆమె అదృశ్యం వెనుక పలు అనుమానాలు ఉన్నట్లు 2022 జనవరిలో పోలీసులకు ఫిర్యాదు చేసింది.మహారాణి పేట పోలీస్ స్టేషన్ లో ' ఉమెన్ మిస్సింగ్ ' కేసు నమోదు అయ్యింది. దర్యాప్తు లో ఆమె ఆచూకీ లభించనందున కేసును 2022 లో అక్టోబర్ నెలలో అన్ డిటెక్టబుల్గా క్లోజ్ చేశారు.తన తల్లి ఆచూకీ దాదాపు మూడున్నర సంవత్సరాలుగా తెలియలేదని తనకు న్యాయం జరగలేదని, ఆమె కూతురు ఆబోతు సునీత ఈ మే నెల ప్రథమార్ధంలో మళ్లీ పోలీస్ కమీషనర్ శంఖబ్రత బాగ్చీ ని కలసి అభ్యర్థించడంతో సీపీ ఈ కేసును పి.సి.ఆర్ సీఐ షేక్ హుస్సేన్ కి ఇచ్చారు. ప్రత్యేక టీమ్ తో దర్యాప్తు చేపట్టి ఇందుకు సంబందించిన పలు ప్రదేశాలను సందర్శించి, సంబందిత అనేక సాక్షులను విచారించి, సాంకేతిక విషయాలను అధ్యయనంచేసి, లోతుగా విచారించి ఆమె అదృశ్యం మిస్టరీని ఛేదించారు.లేకపోతే ఎన్నాళ్ళైన ఈ కేసు ను పట్టించుకునే దాఖలాలు లేవు.ఈకేసు లో ఆమెతో బాగా పరిచయమున్న అలుగు దివాకర్ ఆమెను పాశవికంగా హత్య చేసి తదుపరి పెద్ద మనిషిలా సమాజంలో తిరుగుతున్న అంశాన్ని పక్కా సాక్ష్యాధారాలు సేకరించి అరెస్ట్ చేశారు.

## ఇక వివరాల్లోకి వెళ్తే..

మృతురాలు శ పల్లా గీత తన భర్త తో వచ్చిన విభేదాలు వలన భర్తను, పిల్లలను విడిచిపెట్టి మహారాణి పేట పోలీస్ స్టేషన్ పరిధి లోనున్న మెలోడీ థియేటర్ ఎదురుగా తన తల్లిదండ్రుల ద్వారా వచ్చిన ఫ్లాట్ లో ఒంటరిగా నివశిస్తున్నారు. ఆమె రియల్ ఎస్టేట్ ఏజెంట్ గా పనిచేసేవారు. ఆమె నివశించే ఫ్లాట్ నిర్మాణదశలో బిల్డర్ తో వచ్చిన ఇబ్బందులను పరిష్కరించడంలో ముద్దాయి దివాకర్ సహకరించి ఆమెకు దగ్గరయ్యాడు. అందుకు ఆమె కృతజ్ఞతతో తన ఫ్లాట్ లో ఒక రూంలో దివాకర్ ను రియల్ ఎస్టేట్ ఆఫీస్ పెట్టుకోవడానికి అంగీకరించింది. ఆమె దివాకర్ ను నమ్మి అతను చెప్పిన కొంతమందికి లక్షల్లో అప్పు ఇచ్చింది. ఆమె ఒక రూమ్ లో, ఇంకో రూమ్ లో ఆఫీసు నిర్వహించడంలో వారి సాన్నిహిత్యం బాగా పెరిగి, ఆమె దివాకర్ ను పెళ్లి చేసుకోమని బలవంతం చేయడం ప్రారంభించింది. దివాకర్ కు ఆమెను వివాహం చేసుకోవడం ఇష్టం లేదు. అతను ఆమెను క్రమేణా దూరం పెట్టడం ప్రారంభించాడు. అది గ్రహించిన మృతురాలు బుచ్చిరాజుపాలెంలో నివసిస్తున్న దివాకర్ ఇంటికి వెళ్ళి అతడిని వివాహం కోసం బలవంతం చేయడం ప్రారంభించింది. 2021 నవంబర్, 20 వ తేదిన మొదటిసారి అతని ఇంటికి వెళ్ళి బహిరంగంగా ఆమె అతడిని వివాహం చేసుకోమని దివాకర్ స్టాఫ్ సమక్షంలో అడిగి ఇంట్లో వెళ్ళి కూర్చోవడంతో దివాకర్ తన స్టాఫ్ తో కారెక్కి తన ఇంటికి తాళం వేయకుండా అక్కడ నుండి పారిపోయాడు.తరువాత 2021 న డిసెంబర్, 26 వ తేది ఉదయం 8 గంటలకు మరల దివాకర్ ఇంటికి తన ద్విచక్ర వాహనంపై పల్లా గీత వెళ్ళి వివాహం చేసుకోమని బలవంతం చేయడంతో ఇద్దరి మధ్య సాయంత్రం వరకు ఘర్షణ పడ్డారు. దివాకర్ వివాహానికి అంగీకరించకపోవడంతో మృతురాలు గీత తీవ్రంగా ప్రతిఘటించింది. ఘర్షణలో దివాకర్ కు ముఖంపై, చేతులపై మృతురాలు గోళ్ళతో రక్కడంతో నిందితుడు దివాకర్ ఆమెతో తనకు జీవితాంతం ఈమె ఇలాగే వేదిస్తుందని కాబట్టి ఆమెను లేకుండా చేయాలని నిర్ణయించుకొని ఇంట్లో ఎవరు లేని సందర్భాన్ని తనకు అనుకూలంగా తీసుకొని ఆమెను చంపాలనే ఉద్దేశ్యంతో బలంగా ఆమెను త్రోసి చేతులతో ఆమె తలను పట్టుకొని గోడకు తలను బలంగా ప్రాణం పోయేవరకు కొట్టి హత్య చేసాడు.తరువాత హైదరాబాద్ కు చెందిన తన రియల్ ఎస్టేట్ స్నేహితుడు వరప్రసాద్ రాగా ఇద్దరూ ఆమె మృతదేహాన్ని దుపట్లో చుట్టి, ఆమె శవాన్ని నిందుతుడు తన ఫోర్డ్ ఐకాన్ కారు వెనుక సీట్లో పడుకోబెట్టి తూర్పుగోదావరి జిల్లా ఎర్రవరం దగ్గర పారుతున్న ఎర్ర కాలువ లో అర్ధరాత్రి సమయంలో విసిరివేశారు. ఆ తర్వాత హైదరబాద్ చేరుకొని కొన్నిరోజులు విశాఖపట్నం రాకుండా ఉన్నారు. ఆమె తను వచ్చిన అదేరోజు సాయంత్రం తన స్నేహితులతో కలిపి తిరుపతి వెళ్లినట్లు ఒక కధ అల్లి ఆమె కూతురు, మిగతాబందువులకు చెప్పి నమ్మించాడు. ఆమె సెల్ ఫోన్ ను హత్య అనంతరం స్విచ్ ఆఫ్ చేసి తరువాత చెన్నై తీసుకుపోయి ఆన్ చేసి కాలువలో విసిరివేశాడు.కొన్నిరోజుల తర్వాత ఆమె ద్విచక్రవాహనంను అతనే తీసుకు వెళ్ళి ఆమె కూతురుకి అప్పగించి నేరాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఆమె కూతురు కు సహాయం చేస్తూ పెద్ద మనిషిలా తప్పించుకొని తిరిగాడు. హత్యచేసి ఎంతో తెలివిగా తప్పించుకొని తిరుగుతున్న ముద్దాయి అలుగు దివాకర్ ను తగిన సాక్ష్యాధారాలతో అరెస్ట్ చేసి మృతురాలు శవం రవాణా కొరకు ఉపయోగించిన ఫోర్డ్ ఐకాన్ కారును దర్యాప్తు లో స్వాదీనం చేసుకున్న ప్రత్యేక దర్యాప్తు బృందం సభ్యులను, నాయకత్వం వహించిన షేక్ హుస్సేన్ ను పోలీస్ కమీషనర్ ప్రశంసాపత్రాలతో సత్కరించారు.

## మిస్సింగ్ కేసులలో ఎక్కువగా మహిళలే..

నగరంలోని వివిధ పోలీసు స్టేషన్ల పరిధిలో నమోదైన మిస్సింగ్ కేసులలో ఎక్కువగా మహిళలే ఉండటం విశేషం. అదృశ్యమైన తమ కుటుంబ సభ్యుల కొరకు చాలా కుటుంబాలు ఏళ్లతరబడి కళ్లల్లో ఒత్తులు పెట్టుకొని ఎదురుచూస్తున్నాయి. పోలీసుల రికార్డుల్లో నమోదు అవుతున్న కేసుల కంటే అసలు పోలీసు దృష్టికి రానివి ఎన్నో ఉన్నట్టు కూడా సమాచారం. మారుమూల గ్రామాల్లో యువతీ యువకుల అదృశ్యాల గురించి ఫిర్యాదు చేయడానికి కుటుంబ సభ్యులే వెనుకంజ వేస్తున్నారు. ముఖ్యంగా కుటుంబ గౌరవప్రతిష్టలకు భంగం వాటిల్లు తున్నదని పక్కింటివారికి కూడా తెలియకుండా జాగ్రత్తపడ్డ సంఘటనలు ఎన్నో ఉన్నాయి.పోయిన యువతి తిరిగి వచ్చినా వివాహం, తదితర విషయాల్లో సమస్యలు ఎదురవుతాయని నోరు విప్పలేకపోతున్నారు. ఇలా ఎన్నో కేసులు నమోదు కావడం లేదు. అయితే నమోదు అయిన కేసులను కూడా పోలీసులు పెద్దగా పట్టించుకోవడం లేదు అనేది మహారాణి పేట పోలీసులతో మరోసారి తేటతెల్లమైంది.

## పోలీసు వ్యవస్థ పటిష్టంగా పనిచేయాలి..

అదృశ్యమైన వ్యక్తికి సంబంధించిన వారసత్వపు హక్కుల ధృవీకరణ పత్రం రాదు. పింఛన్ లాంటి అవకాశాలు అంత సులభం కాదు.ఏడు సంవత్సరాలు ఎదురుచూడాల్సిందే. ఏడేళ్ల తర్వాత ఆచూకీ దొరకకపోతే అప్పుడు ఆయన మరణించినట్లుగా భావించి పింఛన్, ఇతర సౌకర్యాలు వారసత్వం కుటుంబ సభ్యులకు కల్పిస్తుంది. ఈ విషయంలో శ్రద్ధ చూపాలి. అవసరం అనుకుంటే చట్టానికి మార్పులు చేయాలి.పోలీసు శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆచూకీ తెలియక నరకయాతన అనుభవిస్తూ.. దీంతో కొందరు బాధితులు న్యాయస్థానాలను ఆశ్రయిస్తున్నారు. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకొని న్యాయస్థానం కొన్ని కేసుల్లో జోక్యం చేసుకోవడమేకాక అదృశ్యమైన వారిని కోర్టుకు హాజరుపరచాల్సిందని కూడా ఆదేశాలు ఇచ్చిన సంఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. అనారోగ్యం కారణంతోనో, ప్రమాదవశాత్తు లేక, ఇతర కారణాలతో మరణిస్తే బాధ ఉంటుంది. కానీ కాలం గడిచే కొద్దీ రోజువారీ కార్యక్రమాల్లో నిమగ్నం కావడం, ఇతర పనుల ఒత్తిడితో క్రమేపీ ఆ బాధను మరిచిపోతారు. ఆ లోటు పూర్తిగా మరిచిపోకపోయినా మృతిచెందిన వ్యక్తులకు సంబంధించిన జ్ఞాపకాలు అప్పుడప్పుడు నెమరవేసుకుంటుంటారు. కానీ ఆకస్మికంగా ఎవరైనా అదృశ్యమైపోతే నెలల తరబడి, ఏళ్లతరబడి వారి ఆచూకీ తెలియకపోతే ఆ కుటుంబం ఎదురుచూపులతో అనుభవిస్తున్న నరకయాతను మాటల్లో వర్ణించలేం. మరికొన్ని కుటుంబాలు గుడులు, గోపురాల చుట్టూ తిరుగుతూ కన్పించిన ప్రతిస్వామికి, బాబాలకు మొక్కుతున్నారు. అంజనం వేసి జాడచెప్పేవారి ఆచూకీ తెలుసుకొని వారిని ఆశ్రయిస్తున్నారు. అదృశ్యమైతున్న వారిలో అధికశాతం మహిళలే ఉండటం ఆందోళన కలిగించే అంశం.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, మే 23, మేజర్ న్యూస్:** కురుపాం మండలంలో బూగన్నగూడ గ్రామానికి చెందిన బిడ్డిక బుచ్చిరాజు, గౌరీ దంపతులు ఆహ్వానం మేరకు బిడ్డిక వారి కల్యాణ మహోత్సవానికి హాజరై నూతన వధూవరులు చి. మెహన్ దాస్, చి.ల.సౌ మల్లేశ్వరి లను ప్రభుత్వ విప్, కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి ఆశీర్వదించారు. ఆమె వెంట మాజీ ఏఎంసీ చైర్మన్ కోలా రంజిత్ కుమార్, సుబ్బలక్ష్మి తదితరులు ఉన్నారు.

## ఒడిస్సా మద్యం అమ్ముతున్న ఒకరు అరెస్ట్



**గుమ్మలక్ష్మీపురం, మే 23, మేజర్ న్యూస్:** అక్రమంగా ఒడిస్సా మద్యం అమ్ముతున్న ఒక మహిళను కురుపాం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాస రావు మరియు ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది గురువారం రాత్రి అరెస్ట్ చేశారు. ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు వివరాలు ప్రకారం.... గుమ్మలక్ష్మీపురం మండలం, దుడ్డుకల్లు గ్రామంలో అక్రమంగా ఒడిస్సా మద్యం అమ్ముతున్నారన్న సమాచారమే ముందుగా తెలుసుకొని దాడి చేశామని అన్నారు. అక్రమ మద్యం, ఒడిస్సా మద్యం అమ్మకాలను నిరోదించే కార్యక్రమం లో భాగంగా దాడులు చేసి ఒడిస్సా మద్యం అమ్ముతున్న ఒక మహిళను అదుపులోకి తీసుకొని ఆమె వద్దనుండి 14 ఒడిస్సా మద్యం సీసాలు సీజ్ చేసి ఆమె పై కేసు నమోదు చేసామన్నారు.ఇకపై గ్రామాలలో ఎవరైనా గాని అక్రమంగామద్యం అమ్మకాలు చేసినా, గ్రామాలలో గొలుసు దుకాణాల నిర్వహణకు వేలం పాటలు నిర్వహిస్తున్నా అటువంటి వారిపై కూడా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.అక్రమంగా మద్యం అమ్మకాలు చేపట్టిన వారీ సమాచారం ఇవ్వవలసిందిగా ప్రజలకు తెలుపమని అన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా ఉంచబడతాయని సీఐ తెలిపారు.

## ఆర్కే బీచ్‌లో యువకులను కాపాడిన జీవీఎంసీ లైఫ్ గార్డ్స్




**విశాఖపట్నం, మే 23, మేజర్ న్యూస్:** ఆటవిడుపుగా ఆర్.కె.బీచ్ లో స్నానానికి దిగి మునిగిపోతున్న యువకులను జీవీఎంసీ లైఫ్ గార్డ్స్ కాపాడారని జీవీఎంసీ ఇంచార్జ్ స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఆటవిడుపుగా గడిపేందుకు హైదరాబాదు నుండి విశాఖపట్నం 8 మంది యువకులు వచ్చారని వారు విశాఖపట్నం ఆర్.కె.బీచ్ లో స్నానానికి సముద్రంలోనికి వెళ్ళగా వారిలో షబ్బీర్ 19, అబ్బాస్ 18, విద్రస్ 16, హుస్సేన్ 18 అను నలుగురు యువకులు సముద్ర అలల తాకిడి కారణంగా మునిగిపోతున్న వారిని జీవీఎంసీ బీచ్ లైఫ్ గార్డులు ఎం.ధనరాజు, ఎం.నవీన్, వి. ఆనంద్, సిహెచ్ .లక్ష్మణ్ రావు, కే .పి .ఎస్ వాసు లు కాపాడి వారిని బయటికి తీసుకువచ్చిన అనంతరం వారిని పోలీసులకు అప్పజెప్పి కౌన్సిలింగ్ ఇచ్చిన తర్వాత వారిని పంపడం జరిగిందని తెలిపారు.

## అసిరిపెద్దబంగారమ్మ తల్లిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, మే 23 , మేజర్ న్యూస్:** కురుపాం మండలం, వలసబల్లేరు గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీశ్రీశ్రీ అసిరిపెద్ద బంగారమ్మ తల్లి అమ్మవారి పండుగ సందర్భంగా శుక్రవారం ప్రభుత్వవిప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి శ్రీశ్రీశ్రీ అసిరిపెద్దబంగారమ్మ తల్లిని దర్శించుకుని, పసుపు, కుం కుమలతో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. నియోజకవర్గంలోని ప్రజ లందరూ చల్లగా, సుఖసంతో షాల తో ఉండాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి కోలా రంజిత్ కుమార్, తెదేపా నాయ కులు ఆరిక కడాయి, పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## విద్య ప్రాధాన్యతను ప్రతి ఆడపిల్ల గుర్తించాలి



**గుమ్మలక్ష్మీపురం, మే23, మేజర్ న్యూస్:** విద్య యొక్క ప్రాధాన్యత గురించి ప్రతి ఆడపిల్ల తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని గుమ్మలక్ష్మీపురం సచివాలయ మహిళా పోలీసు ఏ.లక్ష్మి అన్నారు. శుక్రవారం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన విద్య యొక్క ప్రాధాన్యత అనే కార్యక్రమం లో హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి కూడా విద్య గురించి క్షుణ్ణంగా తెలుసుకుని భవిష్యత్తులో మంచి ఉన్నత స్థానాలకు వెళ్లేలా కృషి చేయాలని కోరారు. విద్య లేనివాడు వింత పసువు అనే సామెత పోరం ఉండేదని కాబట్టి విద్య ఎవరికైనా అవసరమనే అన్నారు. నేటి సమాజంలో విద్య లేకపోతే చాలాచోట్ల మోసపోయే ప్రమాదాలు ఉన్నాయని అన్నారు. నేటి సమాజంలో ప్రస్తుతం విద్యకు ఉన్న ప్రాధాన్యత చాలా ఉందని అన్నారు. కాబట్టే ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదువుకొని మంచి స్థాయికి వెన్నెల కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమానికి 18 సంవత్సరాల లోపు బాలికలు హాజరై శిక్షణను వినియోగించుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సుధా, తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపురంలో కిషోరి వికాస కార్యక్రమం



**గరుగుబిల్లి,మే 23, మేజర్ న్యూస్:** ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తు న్న కిశోరి వికాసం కార్యక్రమంను విజయవంతంగా నిర్వహిం చడం జరుగుతుందని కొమ రాడ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గరుగుబిల్లి సెక్టార్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి అన్నారు. మండలంలోని కొంకడివరం పంచా యతీ పరిధిలోని సీతారాంపురం గ్రామంలో ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కిషోరి వికాసం సమ్మర్ క్యాంపు కార్యక్రమంను నిర్వహిం చారు. అనంతరం జరిగిన సమా వేశంలో మాట్లాడుతూ సూపర్వైజర్ రౌతు లక్ష్మి మాట్లాడుతూ విద్య యొక్క ఆవశ్యకతను ప్రతి ఆడపిల్ల తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. అదే విధముగా కిషోరి వికాసం కార్య క్రమమును వచ్చేనెల 12వ తేదీ వరకు నిర్వహిం చడం జరుగుతుందని పేర్కొన్నారు. అదే విధంగా 11 సంవత్సరాల నుంచి 18 సంవత్సరాలు బాలికలకు విద్య, ఆరోగ్యం, భద్రత, ఆర్థిక స్వావలం బనను మెరుగు పరచ డమే ఈకార్య క్రమము యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. కిషోరి వికాసం కార్యక్రమం బాలికల బంగారు భవిష్య త్తుకు పునాది వేస్తుందని,అదే విధంగా ఉజ్వల ఆరోగ్యకరమైన సాధికార దిశగా వేసే అడుగులకు చేయూతను ఇద్దామని పేర్కొన్నారు. రక్తహీనత నివారణే ధ్యేయంగా గర్భిణీలు బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పౌష్టి కాహారమును పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమం లో అంగన్వాడి సిబ్బంది, తదితరు లు పాల్గొన్నారు.

## నాటు సారా రహిత గ్రామాలుగా రేగిడి, టిక్కాబాయి, పులిగూడ



**గుమ్మలక్ష్మీపురం, మే 23, మేజర్ న్యూస్:** గుమ్మలక్ష్మి పురం మండల పరిధిలోని రేగిడి, టిక్కా బాయి, పులిగూడ అనే సి.కేటగిరి లో ఉన్న 3 గ్రామాలను నవో దయం2.0 కార్యక్రమంలో భా గంగా సారా రహిత గ్రీన్ విలేజ్లు గా ప్రకటించడం జరిగిందనీ కు రుపం ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. నవో దయం 2.0 కార్యక్రమంలో భా గంగా తరువాత గత మూడు నెలల కాలం నుంచి ఈ గ్రామంలో అవగాహన సదస్సులు ప్రతిరోజు నిర్వహించడం జరిగిందని, అలాగే దాడులుచేయడం, తనిఖీలు నిర్వ హించడం జరిగింద న్నారు. గ్రామంలో ఉన్న పాత సారా ముద్దాయిలను బైండ్ ఓవర్ చేయడం వలన మూడు నెలల కాలంలో సదరు రేగిడి, పులిగూడ గ్రామంలో నాటు సారా తయారు చేసినట్టుగానీ, అమ్మినట్టుగాని ఒక్క ఫిర్యాదు రాలేదని, ఒక్క కేసు కూడా నమోదు కాలేదన్నారు. టిక్కా బాయా గ్రామంలో ఒక కేసు మాత్రమే నమోదు చేయడం జరిగిందనీ,కాబట్టి ఈ 3 గ్రా మాలను నాటు సారాలేని గ్రీన్ గ్రామాలుగా ప్రకటించామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొ హిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెం ట్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ సింహాద్రి , దత్తత తీసుకున్న అధికా రులు,గ్రామ సర్పంచ్లు, సబ్ ఇన్స్పెక్టర్ జే. రాజ శేఖర్,పంచా యతీ సెక్రెటరీలు, గ్రామ పెద్దలు, యువకులు, స్వయం సహాయక గ్రూపు మహిళలు పాల్గొన్నారు.

## రైతు బజార్లలో పైనాపిల్ అమ్ముకొనే అవకాశం



**సీతంపేట, మే 23, మేజర్ న్యూస్:** ఐటిడిఏ సీతంపేట ప్రాజెక్ట్ అధికారి ఆదేశాల మేరకు సీతం పేట ఐటీడీఏ పరిధిలో పైనాపిల్ సింహాచలం రకం పండిస్తున్న టువంటి రైతులకు శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలలో ఉన్నటువంటి రైతు బజార్లో పైనాపిల్ పండ్లు అమ్ముకొనుటకు అవకాశం కల్పిస్తామని ఐటిడిఏ పీహెచ్ వో వెంకట్ గణేష్ తెలిపారు. కావున ఆసక్తి కలిగిన గిరిజన రైతులు, సంఘాలు మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాలు రైతు బజార్లలో అమ్ముకొనుటకు అనుమతి కొరకు ఐటీడీఏ ఉద్యాన శాఖను సంప్రదించగలరని తెలిపారు.




## అభివృద్ధిని అడ్డుకుంటున్న పార్వతీపురం మున్సిపల్ చైర్మన్
### ఎమ్మెల్యే బోనెల విజయ్‌చంద్ర ఆగ్రహం




**సీతానగరం/పార్వతీపురం మే 23 మేజర్ న్యూస్:** మున్సిపల్ చైర్పర్సన్ అచ్చం వైసిపి సైకో జగన్ లాగే వ్యవహరిస్తున్నారని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ చంద్ర ఆరోపించారు. శుక్రవారం జరిగిన పార్వతీపురం మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో పాల్గొన్న ఆయన అనంతరం మీడియాతో మాట్లాడుతూ పార్వతీపురం చైర్ పర్సన్ కు ప్రజల సమస్యల పరిష్కారం కంటే వ్యక్తిగత ప్రయోజనాలే ముఖ్యంగా కనిపిస్తున్నాయని విమర్శించారు. సుమారు మూడేళ్ల తర్వాత పార్వతీ పురంలో ఇప్పల పోలమ్మ, ఎర్ర కంచమ్మ, బంగారమ్మ పండుగలను ఘనంగా జరిపించుకునేందుకు ప్రజలందరూ ఉత్సాహంగా ఎదురు చూస్తుంటే చైర్పర్సన్ వారి ఆశలపై నీళ్లు జల్లుతున్నారని మండిపడ్డారు. పది రోజుల్లో జరగనున్న పండుగ ఏర్పాట్లు కోసం ప్రత్యేకంగా మున్సిపల్ సమావేశం నిర్వహించగా, సభాధ్యక్షులుగా ఉన్న చైర్ పర్సన్ పండుగ అంశాలను కనీసం ప్రస్తావించకుండా అడ్డుకున్నారని విమర్శిం చారు. అంతేకాకుండా సభ జరుగుతుండగానే మధ్యలోనే లేచి వెళ్లిపోయి సభను అగౌర పరిచారని దుయ్యబట్టారు. వైసిపి చెందిన మున్సిపల్ చైర్మన్ తో పాటు ఆ పార్టీ కౌన్సిలర్లకు పార్వతీపురం అభివృద్ధి చెందడం ఏ మాత్రం ఇష్టం లేనట్లుగా కనిపిస్తోందని అన్నారు. సుమారు 80 లక్షల ఖర్చుతో పండుగ ఏర్పాట్ల కోసం కౌన్సిల్ సమావేశం నిర్వహించగా మున్సిపల్ చైర్పర్సన్ దుర్మార్గంగా అడ్డుకున్నారని మండిపడ్డారు. ఆ పార్టీ అధినేత జగన్ కూడా ఇలాంటి వ్యవహార శైలితోనే కేవలం 11 సీట్లకే పరిమితం అయ్యారని గుర్తు చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ తో పాటు స్థానిక వైసిపి నాయకులకు కూడా అదే గతి పడుతుందని హెచ్చరించారు. ప్రజల కోసం పాటుపడే పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. పార్వతీపురం ప్రజలందరూ వైసిపి నాయకుల కుయుక్తులను కుట్రలను తెలుసుకోవాలని ఎమ్మెల్యే విజయ చంద్ర సూచించారు.

## తోటపల్లి సుందరీకరణ పనులు చేపట్టాలి



**గరుగుబిల్లి, మే 23, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తోటపల్లి ప్రాజెక్టు కుడిమట్టి కట్ట సమీపంలోని ఐటీడిఏ పార్క్ సుందరీకరణకు సంబందించి న పనులు నిర్దేశించిన సమయంలో గా పూర్తి చేయాలని పార్వతీపురం ఐటీడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ పేర్కొన్నారు.ఐటీడిఏ పార్క్ దగ్గర చేపడుతున్న పావుల నిర్మాణం పనులను ఐటిడిఏ పీ ఓ శుక్రవారం పరిశీలించారు.అనంతరం పిఓ మాట్లాడుతూ ప్రస్తుతం చేపడుతున్న సుందరీ కరణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని,పార్కు సుందరీకరణకు సంబంధించి తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను పీఓ ఆదేశించారు. పర్యాటకులను మరింతగా ఆకర్షిం చేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. ఈసందర్భ నలో ఐటీడిఏ ఏ ఈ జీ.తిరుపతి రావు, పార్క్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎండియు నిర్వాహకులను ప్రభుత్వమే ఆదుకోవాలి



**మక్కువ, మే 23 ,(మేజర్ న్యూస్) :** ఎండియు నిర్వాహకులను ప్రభుత్వమే ఆదుకోవాలని మక్కువ మండలంలో గల ఎండియు నిర్వా హకులు ప్రభుత్వ తీరుకు నిరసన వ్యక్తం చేస్తు తహశీల్దార్ కి వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు శు క్రవారం నాడు మక్కువ తహశీల్దార్ షెక్ ఇబ్రహీం కు డిమాండ్లను తో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఎండియు ఆపరేటర్లను ప్రభుత్వం రద్దు చేయడంతో వేలాది కుటుం బాలు జీవనోపాధి లేక రోడ్డు నా పడ్డాయని , వారికి ఉపాధి కల్పించే దిశగా ప్రభుత్వం ఆలోచన చేయా లని కోరుతున్నారు. గత రెండున్నర ఏళ్లుగా తమకు చెల్లించాల్సిన అంగ న్వాడి , మిడ్ డే మీల్సు బకాయిలను వెంటనే రిలీజ్ చేయాలని తాము వినతి పత్రంలో పేర్కొన్నారు. గత నెలలో తమ వ్యక్తిగత ఖాతాల ద్వారా చెల్లించిన ఇన్సూరెన్స్ పై కాన్ని తిరిగి తమకు చెల్లించాలని డి మాండ్ చేస్తున్నారు. 2027 జనవరి వరకు అగ్రిమెంట్ ఉన్న తమ వాహనాలకు , ప్రభుత్వమే బ్యాంకు లావాదేవీల బాధ్యతలు వహించి , క్లియరెన్స్ ఇప్పించాలని పెర్కొ న్నారు. విజయవాడ వరదలు సమ యంలో ఉపయోగించిన వావహ నాలకు సంబంధించి డబ్బులను తక్షణమే మంజూరు చేయాలని , తమకు రెండేళ్ళ కాలపరిమితి ఉన్నప్పటికీ , మధ్యంతరం గా తమను తొలగిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వమే తమకు ఉపాధి అవకాశాలు కల్పించాలనీ తెలియ చేస్తు తహశీల్దార్ కి ఎండియు నిర్వాహకులు వినతిపత్రం అందచేశారు.

## సైనిక్ స్కూల్ ఫలితాలలో విద్యార్థుల ప్రతిభ




**లక్కవరపుకోట/శృంగవరపుకోట, మే 23, మేజర్ న్యూస్:** ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఫలితాలలో ఏపీ ఇన్స్టిట్యూట్ కోచింగ్ ద్వారా సూర్యోదయ , తినేత్ర పాఠశాల విద్యార్థులు ప్రభంజనం... గురువారం విడుదల అయిన ఆల్ ఇండియా సైనిక్ స్కూల్ ఫలితాల్లో 9వ తరగతి ఎంట్రన్స్ లో 400 కి 364 అత్యధిక మార్కులతో . ధనుష్ (త్రినేత్ర స్కూల్, ఎస్.కోట) పాటు 6వ తరగతి క్లాస్ ఎంట్రన్స్ లో 300కు 283 మార్కులు తో %ూ%. చాణక్య (త్రినేత్ర స్కూల్) , 281 మార్కులు తో తమన్ తనీష్ ( సూర్యోదయ స్కూల్ ,కొత్తవలస ) 271 . %ణ% . అంజనా శ్రీ (త్రినేత్ర స్కూల్, %ం%. కోట) మార్కులతో పాటు అనేకమంది విద్యార్థులు 250 లు పైగా మార్కులు సాధించి ఆల్ ఇండియా ర్యాంకులను సాధించారు. 2025 సైనిక్ ఫలితాలు లో 200 పైగా మార్కులు సాధించిన సుమారు 70 మంది విద్యార్థులను సంస్థ డైరెక్టర్ బి. గణేష్ అభినందించారు.వీళ్లందరూ కోరుకొండ , కలికిరి తో పాటు కొత్త సైనిక్ స్కూలలోకూడా సీట్లను సాధిస్తారు అని తెలిపారు. కొత్తవలస , ఎస్.కోట లో గల ఏపీ ఇన్స్టిట్యూట్ ద్వారా 2025 లో ఆర్ఎంసీ సీటుతోపాటు నవోదయలో 18 సీట్లు ను సాధించారు అని తెలిపారు. ఎస్.కోట మరియు కొత్తవలస గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఆల్ ఇండియా టాప్ ర్యాంకులను సాధించి పాఠశాలకు మరియు వారి ప్రాంతాలు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చినందుకు పలువురు అభినందించారు .

## ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి



**పాచిపెంట, మే 23, మేజర్ న్యూస్:** ప్రతి ఒక్క రైతు ప్రకృతి వ్యవసాయం చేపట్టాలి అని సాలూరు వ్యవసాయ కమిటీ ఛైర్మెన్ ముఖీ సూర్యనారాయణ సూచిం చారు. మండలంలో శుక్రవారం తాడూరు గ్రామంలో ప్రకృతి వ్యవసాయ ఖరీఫ్ ప్రణాళికలో భాగంగా సమావేశం ను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏ ఎం సి ఛైర్మెన్ ముఖీ సూర్యనారాయణ మాట్లాడుతూ రైతులుకు వున్న వ్యవసాయ భూమిలో పదిహేను శాతం ప్రకృతి వ్యవసాయం సాగు చేసూకోవాలని అన్నారు.అలాగే రైతు తన కుటుంబానికి ప్రాధాన్యత ఇవ్వాలని, కనీసం వారు తినే తిండిగింజలు మరియు కూరగాయలు పంటలకు రసాయనక ఎరువులు ఉపయోగించ కుండా పండించుకోవాలని అన్నారు. వ్యవసాయ శాఖ మరియు ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది ఇచ్చిన సూచనలను పాటిస్తూ ముందుకు సాగాలని కోరారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా భూమి ఆరోగ్యంతో పాటుగా కుటుంబ ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని తెలిపారు. పోటీ తత్వంతో ఎక్కువ రసాయనాలు వినియోగించకుండా చూడాలని కోరారు. మండల వ్యవసాయశాఖ అధికారి కొల్లి తిరుపతిరావు మాట్లాడుతూ భూమిలో ఒక శాతం ఉండాల్సిన సారం 0.01 % మాత్రమే ఉందని, ఒక పక్క ఎరువుల ధరలు పెరగడమే కాకుండా ఎరువుల తయారీకి కావలసిన ఖనిజ నిలవలు తగ్గిపోతున్నాయని కాబట్టి కేవలం రసాయన వ్యవసాయం మీదే ఆధారపడకుండా ప్రకృతి వ్యవసాయాన్ని రసాయన వ్యవసాయంతో అనుసంధానం చేసూకోవాలని అన్నారు. నవధాన్య గణ ద్రవ జీవామృతం కషాయాలు వంటి వాటిని అవసరం మేరకు వాడుతుండాలని తెలిపారు. అనంతరం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ఉద్దేశంతో రైతులు డి రాము మరియు డి శంకరరావు లను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా కత్తెర పురుగు మరియు ఇతర పురుగుల నివారణకు అవసరమైన అగ్ని ఆస్త్రాన్ని రైతు దండుపాటి రాము ద్వారా తయారు చేయించి చూపించారు. కేవలం 150 రూపాయలతో ఐదు ఎకరాలకు సరిపడా అగ్ని అస్త్రం తయారు చేసుకోవచ్చుని, ఇదే రసాయన పురుగు మందులు కొనాలంటే నాలుగు వేల రూపాయల పైనే ఖర్చు అవుతుందని తెలిపారు. రైతులందరూ ప్రకృతి వ్యవసాయ సిబ్బందిని వినియో గించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు దినేష్ కుమార్, ఎల్ వన్ సూర్యారావు, ఐ సి ఆర్ పి కుమార్ పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న వైకాపా కన్వీనర్ పరీక్షిత్ రాజు



**గరుగుబిల్లి, మే 23, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని పెద్దూరు గ్రామం లో శుక్రవారం జరిగిన వివాహ వేడు కల్లో పార్వతీపురం మన్యం జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ శత్రుచర్ల పరీక్షిత్ రాజుతో పాటు మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈమేరకు పెద్దూరు గ్రామానికి చెందిన మర్రాపు శ్రీనువాసరావు,నాగమణి దంపతుల కుమార్తె వివాహ వేడుకల్లో పార్వతి పురం మన్యం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజుతోపాటు,మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతిరెడ్డి అచ్యుతరావు,మాజీ ఎంపి టిసి సభ్యులు మండల శంకర్రావు, పెద్దూరు గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ తెర్లి ఎల్లము నాయుడు, గంట సింహాచలంనాయుడు,తది తరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈకార్యక్రమంలో గరుగుబిల్లి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం మాజీ అధ్యక్షులు బొబ్బిలి వెంకటదామోదరావు, గుంట్రెడ్డి చంద్రశేఖరరావు,తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ టీడీపీ అధ్యక్షుడిగా గవిడి నాగరాజు



**చీపురుపల్లి మే 23 మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడుగా రెండవసారి గవిడి నాగరాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పార్టీ కోసం నిస్వార్ధంగా చేస్తున్న కృషికి గుర్తించిన అధిష్టానం నాగరాజు ని రెండవసారి పట్టణ పార్టీ అధ్యక్షుడు గా ఎంపిక చేయడం పట్ల అన్ని వర్గాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే నాగరాజు ఉత్తరాంధ్ర కల్పవల్లి, చీపురుపల్లి గ్రామ దేవత శ్రీ కనక మహాలక్ష్మి అమ్మవారి ఆలయ కమిటీ చైర్మన్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తన ఎంపిక పట్ల నాగరాజు పార్టీ అధినాయకత్వానికి కృత్ఞతలు తెలియజేశారు. నాగరాజు ఎంపికపట్ల పట్టణ యువత, పార్టీ అభిమానులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.

## యోగా దినోత్సవానికి ఘనంగా ఏర్పాట్లు




**బాడంగి, మే 23, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 21న మం డలంలో ఘనంగా నిర్వహించబోయే అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని, మే 27 నుండి 31వ తేదీ వరకు మండల స్థాయిలో టి ఓ టి లకు ప్రత్యేక శిక్షణా శిబిరాలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో ఎస్ రామకృష్ణ తెలిపారు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయిలో యోగా పై అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు ఆయన తెలిపారు ఈ శిక్షణలు జిల్లా స్థాయిలో ఎంపికైన మాస్టర్ ట్రైనర్లు రోషిని మరియు రమేష్ నేతృత్వంలో జరుగనున్నాయి. ట్రైనింగ్ అనంతరం మండలంలోని 126 మంది సచివాలయ ఉద్యోగులు గ్రామ పంచాయతీల పరిధిలో 15 రోజుల పాటు యోగా శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తారని ఆయన అన్నారు అలాగే మండలంలో యోగా పై అవగాహన పెంపొందించేందుకు ఒక ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని దీనికి సంబంధించిన తేదీని త్వరలో ప్రకటిస్తామన్నారు. ప్రజలు పెద్ద ఎత్తున దీని లో పాల్గొనాలనే ఉద్దేశ్యంతో రిజిస్ట్రేషన్ కోసం ఒక క్యూ ఆర్ కోడ్ ను కూడా అందుబాటులోకి ప్రభుత్వం తీసుకువచ్చింది అని ప్రజలందరూ స్వచ్ఛందంగా రిజిస్టర్ కావాలని, యోగా ద్వారా ఆరోగ్యంగా ఉండాలనే సందేశాన్ని కలెక్టర్ గారు అందించారని ఆయన తెలిపారు ఆరోగ్యవంతమైన గ్రామీణ జీవనశైలి కోసం యోగా దినోత్సవం లో అందరూ భాగస్వామ్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## రెగ్యులర్ జిల్లా విద్యా శాఖ అధికారిని నియమించాలి

**గుమ్మలక్ష్మీపురం, మే 23, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యం జిల్లాలో పాఠశాల విద్యా రంగాన్ని రాజకీయం చేయొద్దని,తక్షణమే పార్వతీపురం మన్యం జిల్లాకు రెగ్యులర్ జిల్లా విద్యా శాఖ అధికారి (డీఈఓ) నీ నియమించాలని మాజీ విద్యార్థి సంఘం నాయకులు, గిరిజన సంక్షేమ సంఘం ఉత్తరాంధ్ర ప్రధాన కార్యదర్శి పాలక రంజిత్ కుమార్ డిమాండ్ చేసారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, వరుసగా మూడుసార్లు పదవ తరగతి ఫలితాల్లో రాష్ట్రం లో మొదటి స్థానం వచ్చిన జిల్లాకు రెగ్యులర్ డీ ఈ ఓ ను నియమించలేరా? అని విద్యా శాఖ మంత్రి లోకేష్ ను ప్రశ్నించారు. రాష్ట్రంలో ఎందరో సీనియర్లు ఉండగా ఒక జూని యర్ ను ఇన్ ఛార్జ్ డీఈఓ గా ఎలా నియమిస్తారని రంజిత్ కుమార్ ప్ర శ్నించారు. మన్యం జిల్లా పాఠశాల విద్య నాశనం అయిపోయినా కూటమి ప్రభుత్వానికి పరవా లేదా? అని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇదేనా ప్రభుత్వ పాఠశాల విద్యను బలోపేతం చేసే విధానం అని ప్రశ్నించారు. రాజకీయం కోసం పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాల విద్యను నాశనం చేయటానికి పూనుకుంటారా? అని ఆవేదన వ్యక్తం చేసారు.ఒక ఎం ఈ ఓ ను అదికూడా సీనియర్ లు ఉండగా జూనియర్ ను ఎలా నియమించారని ప్రశ్నించారు. ఒక హెడ్ మాస్టర్ ప్రమోషన్ కు సీనియారిటీ చూస్తారని, మరి ఒక డీ ఈ ఓ నియామకం లో ఇవేవి చూడరా? అని ప్రశ్నించారు. తక్షణమే పార్వతీపురం మన్యం జిల్లాకు రెగ్యులర్ డీ ఈ ఓ ను నియమించాలని, లేదంటే పోరాటం తప్పదని రంజిత్ కుమార్ స్పష్టం చేసారు.

## నిర్దేశించిన సమయంలో మద్యం అమ్మకాలు నిర్వహించాలి




**సీతానగరం మే 23 మేజర్ న్యూస్:** ప్రభుత్వ ప్రైవేటు మద్యం షాపులు నిర్దే శించిన సమయంలో అమ్మకాలు నిర్వహిం చాలని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.పద్మావతి మద్య షాప్ నిర్వాహకులకు హెచ్చరించారు . ఆమె తన సిబ్బందితో రాత్రి సమయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు మేరకు నిర్దేశించిన ధరలు ప్రకారమే మద్యం అమ్మకాలు నిర్వహిం చాలని ఎవరైనా అధిక ధరలకు అమ్మిన లేక గ్రామాలలో సారాలు అమ్మకాలు నిర్వహించిన సమాచారం ఇవ్వాలని సమాచార ఇచ్చిన వ్యక్తులు వివరాలు రహస్యంగా ఉంచడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సీతానగరం ప్రొహిబిషన్ ఎస్సై శరీఫ్, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతీ మలేరియా కేసును చికిత్స జరిగేలా చూడాలి



**గుమ్మలక్ష్మీపురం, మే 23, మేజర్ న్యూస్:** పార్వతీపురం మన్యంలో ప్రతీ మలేరియా కేసు చికిత్స జరిగేలా చూడాలని మలేరియా డిప్యూటీ డైరెక్టర్ రామనాధరావు అన్నారు. శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా వచ్చిన సందర్భంగా గుమ్మ లక్ష్మీపురం మండలం, దుడ్డుఖల్లు పీ హెచ్ సీ పరిధిలోని జర్న గ్రామంలో ఇటీవల మలేరియా గా గుర్తించిన కేసులను కలిసి వారికి క్షేత్ర స్థాయిలో అందిస్తున్న చికిత్స గురించి ఆరా తీసారు. మలేరియా బాధితులను ప్రత్యక్షంగా కలిసి వారి బాగోగులను అడిగి తెలుసుకున్నారు.దుడ్డుఖల్లు పీ హెచ్ సీ ల్యాబ్ ను తనిఖీ చేసి వైద్యాధికారి ప్రవీణ్ ను జ్వరాల అదుపుకోసం తీసుకుంటున్న చర్యలను గురించి చర్చించారు. అనంతరం రేగిడి పీ హెచ్ సీ లోని పెంగవ గ్రామాన్ని సందర్శించి అక్కడ దోమల లార్వా ప్రదేశాలను గమనించి సిబ్బందికి ఫ్రైడే డ్రైడే ప్రాధాన్యతను వివరించారు. అనంతరం రేగిడి పి హెచ్ సీలోని ల్యాబ్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారిణి వై.మణి, సహాయ అధికారి సూర్యనారాయణ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## ఆర్ ఇ సి ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో 50శాతం సీట్లు వినియోగదారులకే - ఎండి ప్రసాద్



**మునగపాక, మే 24, మేజర్‌న్యూస్:** స్థానిక రాజీవ్ గాంధీ ఆర్. ఇ. సి. ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో, ప్రభుత్వ ఉత్తర్వులు 160, 729ల ప్రకారం కశింకోట, అనకాపల్లి, మునగపాక, సబ్బవరం, పరవాడ మండలాలకు చెందిన వినియోగదారుల పిల్లల కొరకు మరియు సంస్థ ఉద్యోగుల పిల్లల కొరకు కేటాయించిన 50 శాతం సీట్లలో అడ్మిషన్ కొరకు దరఖాస్తుల విక్రయం సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జి ప్రసాద్ ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయు ప్రభుత్వ పాలిసెట్ కౌన్సిలింగ్ లో భాగంగా సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించిన అనంతరం, పూరించిన దరఖాస్తులను కళాశాలలో సమర్పించాలని విద్యార్థులకు సూచించారు. ఆసక్తి గల వినియోగదారులు కళాశాల పని వేళలో దరఖాస్తులను పొందవచ్చు అని తెలియ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి ఫీజు రీయింబర్స్మెంట్ పథకం వర్తింపు జరుగుతుంది పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ బి. ఉమా శంకర్, అసోసియేట్ ప్రిన్సిపల్ కర్రి శివ, విభాగాధిపతి గణేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయంలో అభివృద్ధి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల



**అనకాపల్లి ప్రతినిధి , మే 24, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో జరుగుతున్న దేవాలయ అభివృద్ధి పనులను మాజీ మంత్రి, స్థానిక శాసనసభ్యు లు కొణతాల రామకృష్ణ శు క్రవారం పర్యవేక్షించారు. దేవాదాయ శాఖ అధికారులతో సుదీర్ఘంగా 4 గంటలు సమీక్ష సమావేశం నిర్వహించి దేవాలయం లో జరుగుతున్న అభివృద్ధి పనుల గురించి మరియు జరగబోవు అభివృద్ధి పనుల గురించి చర్చించారు, వాటికి కావలసిన నిధులు, ఇప్పటి వరకు ఖర్చుపెట్టినటువంటి ఖర్చుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.త్వరితగతిన మిగిలి ఉన్న దేవాలయ నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే దేవాలయ లోపల జరుగుతున్న పనులను పరిశీలించి భక్తులకు అనువుగా ఉండే విధంగా కొన్ని సూచనలు చేసి ఉన్నారు, అందులో భాగంగా దేవాలయంలో వేస్తున్నటువంటి గ్రానైట్ ఫినిషింగ్ టైల్స్ ను వాడకూడదని దీనిని మార్చి రఫ్ గ్రానైట్, న్యాచురల్ స్టోన్ ఫ్లోరింగ్ వేయమని ఆదేశించారు.అలాగే ఆలయ ప్రాంతమంతా సుందరంగా తీర్చిదిద్దాలని, దేవాలయంలో ఏసీలు మరియు విద్యుత్ దీపాలు విరివిగా ఏర్పాటు చేయాలని సూచించారు.దేవాలయ ప్రాగణం లో ఇకపై చేయు అభివృద్ధి పనులు మాస్టర్ ప్లాన్ ప్రకారం నాణ్యతా ప్రమాణాలతో చేయాలని, మాస్టర్ ప్లాన్ కు కావలసిన ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.అదేవిధంగా దేవాలయానికి కావలసినటువంటి భూములు కొనుగోలు చేయడానికి సంబంధిత యజమానులతో సంప్రదించాలని అధికారులను ఆదేశించారు.భక్తుల సౌకర్యార్థం కావలసినటువంటి ఏర్పాట్లు మరియు భక్తుల సౌకర్యార్థం కుంకుమ పూజలు, వివిధ పవిత్ర దినాలలో ప్రత్యేక పూజలు నిర్వహించాలని సూచించారు. పై కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను, ఈవో వి రాంబాబు,దేవాదాయ శాఖ డీఈఈ కృష్ణ, ఉపసపతి శ్రీనివాసచార్యులు, ఏఈ శివప్రసాద్, జిల్లా సహాయ కమిషనర్ సుధారాణి, ధర్మకర్తలు సూరే సతీష్,దాడి రవికుమార్ పొలిమేర ఆనంద్,మారిశెట్టి శంకర్రావు,కాండ్రేగులరాజారావు,మజ్జి శ్రీనివాసరావు, కొడుకుల శ్రీకాంత్,వడ్డాది మంగ,కోనేటి సూర్యలక్ష్మి ఎర్రవరపు లక్ష్మి , దేవాలయ సిబ్బంది, పలువురు అధికారులు, పాల్గొన్నారు.

## విస్తృతంగా త్రైత సిద్ధాంత భగవద్గీత ప్రచారం



**దేవరాపల్లి, మే 23, మేజర్‌న్యూస్:** మండలంలోని తిమిరాం, ఎం. అలమండ, తారువ గ్రామాలలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక విజయరాంపురం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత, అనుబంధ త్రైత సిద్దాంత జ్ఞాన గ్రంథాల ప్రచారాన్ని శు క్రవారం విస్తృతంగా నిర్వహించారు. దైవ జ్ఞానం ప్రకారం కులాలు అహేతుకం అని, మతాలు నిషిద్ధం అని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలి అన్నారు. త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి అసలైన జ్ఞానం ను తెలియజేస్తుంది. ప్రతి ఒక్కరూ కర్మ యోగం విశిష్టత, త్రైత సిద్ధాంత జ్ఞానం తెలుసుకోవాలనే ముఖ్య ఉద్దేశంతో భగవద్గీత ప్రచారం చేస్తున్నామని అన్నారు. మన శరీరంలో దేవుడు మూడు ఆత్మలు గా విభజింపబడి ఉన్నాడని – జీవాత్మ, ఆత్మ, పరమాత్మ ల గురించి తెలుసుకోవడమే త్రైత సిద్ధాంతం అని తెలిపారు, భగవద్గీత లో కర్మయోగం, బ్రహ్మయోగం, భక్తియోగం అనేవి దైవ ధర్మాలు అని వాటి ప్రకారం నడుచుకుంటే కర్మ నుండి బయట పడేసి మనిషికి ముక్తిని ఇస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక విజయరాంపురం కమిటీ అధ్యక్షుడు కె.త్రినాధరావు సభ్యులు జి. కృష్ణ సూరప్పుడు, వి సురేష్ , బి పైడన్న , సత్యం, భవాని లు పాల్గొన్నారు.

## సత్యసాయి ప్రేమ రథయాత్రను విజయవంతం చేయండి



**దేవరాపల్లి, మే 23, మేజర్‌న్యూస్:** అనకాపల్లి జిల్లాలో ఈనెల 26, 27, 28 తేదీలలో జరగబోయే సత్యసాయి ప్రేమరథ యాత్రను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు కసిరెడ్డి అప్పలనాయుడు కోరారు. దేవరాపల్లిలో శుక్రవారం జోనల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరము ఏప్రిల్ 24వ తేదీన జరిగిన సత్యసాయి ఆరాధన మహొత్సవంలో భాగంగా రాబోయే శత జయంతి ఉత్సవాల (నవంబరు 23) సందర్భంగా నాలుగు ప్రేమ రథాలను దేశమంతా స్వామి దర్శనము జరగాలని ప్రతి ఒక్కరూ సత్యసాయి చూపిన ప్రేమ, సేవా మార్గంలో నడవాలని ఈ ప్రేమరథయాత్రను పుట్టపర్తిలో ప్రారంభించారని అన్నారు. ఈ రథయాత్ర మండలాలలోని ప్రధాన రహదారులలో నిర్వహిస్తామని ,జిల్లాలోని ఆయా ప్రాంతాలకు చెందిన భక్తులు అపూర్వ స్వాగతం పలకాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో జోన్ ఇంచార్జ్ సిహెచ్ వి రవిశంకర్, సేవాదళ్ ఇంచార్జ్ కన్నూరు అప్పలనాయుడు, జోన్లో ఉన్న సత్యసాయి భజన మండలి కన్వీనర్లు, సేవదళ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఐద్వా శిక్షణ తరగతులు జయప్రదం చేయండి



**అచ్యుతాపురం, మే 23, మేజర్‌న్యూస్:** అఖిల భారత మహిళా సంఘం రాష్ట్ర శిక్షణ తరగతులు తిమ్మరాజుపేట దావెన్సి పాఠశాలలో 24 ,25, 26 మూడు రోజులు పాటు జరుగుతున్నాయి ఈ శిక్షణ తరగతుల్లో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు పోరాట కార్యక్రమాలు రూపొందిస్తారు ఈ శిక్షణ తరగతులు జయప్రదం కావాలని పూర్వ నాయకులు ఆళ్ల చంద్రకళ 5000 విరాళం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పి .మాణిక్యం, ఉపాధ్యక్షులు ఆర్. లక్ష్మి ధన్యవాదాలు తెలియజేశారు.

## సమస్యల పరిష్కారానికి మన లేవల్ కోర్ కమిటీ




**కశింకోట, మే 23, మేజర్‌న్యూస్:** కశింకోట మండల పరిషత్ కార్యాలయంలో మండల్ లెవెల్ అధికారుల, పంచాయతీ కార్యదర్శులు అందరితో సమావేశం శుక్రవారం ఏర్పాటు చేశారు. ఈనెల 21 నుండి జూన్ 21 వరకు జరుగు యోగాంధ్ర కార్య క్రమం లో చేపట్టవలసిన కార్యక్రమాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిని తనుజరాని తహసీల్దార్ జి సత్యనారాయణ, ఎంపీడీఓ వీరి రవికుమార్ , మండల ఎడ్యుకేషన్ అధికారులు కేవీ సురేష్, మూర్తి, వివిధ శాఖలమండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు ను సన్మానించిన రేషన్ డీలర్లు



**రావికమతం, మే 23, మేజర్‌న్యూస్:** ఎండియు( మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ ) ఆపరేటర్ల వ్యవస్థ రద్దు చేసినందుకు కృతజ్ఞతగా మండలంలోని రేషన్ డీలర్ల సంఘం శుక్రవారం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజును సన్మానించింది. స్థానిక తిరుమల ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించారు. ఎన్నికల హామీల భాగంగా ఎండియు ఆపరేటర్ల వ్యవస్థ ను రద్దుచేసి రేషన్ డీలర్లకు ప్రజా పంపిణీ బాధ్యత అప్పగిస్తామని హామీ ఇచ్చిన మేరకు జూన్ 1 నుంచి తమకు బాధ్యతలు అప్పగించే నిర్ణయం తీసుకున్నందుకు డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. తమపై ముఖ్యమంత్రి ఉంచిన నమ్మకాన్ని వమ్ము కానీయమని ప్రజా పంపిణీ లో భాగంగా ప్రభుత్వం కేటాయిస్తున్న అన్ని రకాల సరుకులను ప్రజలకు నిర్ణీత సమయంలో ఖచ్చితమైన తునిఖలతో పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి తాము కృతజ్ఞతగా ఉంటామని ఈ సందర్భంగా ప్రకటించారు.

## ఏఐ నేటివ్ కామర్స్ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించిన గ్లాన్స్

**విశాఖపట్నం, మే 23, మెజర్‌న్యూస్:** ప్రపంచ వాణిజ్యం మరియు ఏఐ ఆవిష్కరణలకు కీలకమైన సమయంలో, గూగుల్ మద్దతు ఉన్న ప్రముఖ వినియోగదారు సాంకేతిక సంస్థ గ్లాన్స్, తమ అత్యంత అధునాతన యాజమాన్య ఏఐ నమూనాల ద్వారా శక్తివంతమైన ఏఐ నేటివ్ వాణిజ్య వేదిక అయిన గ్లాన్స్ ఏఐ ని ఆవిష్కరించింది. ప్రజలు షాపింగ్ చేసే విధానాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి , నిర్ణయాలు మరియు ఆర్థిక వ్యవస్థలను తెలివితేటలు ఎలా నడిపిస్తాయో పునర్నిర్మించడానికి రూపొందించబడిన గ్లాన్స్ ఏఐ , శోధనకు మించి ప్రేరణ–ఆధారిత ఆవిష్కరణ అనుభవానికి ఆన్‌లైన్ షాపింగ్‌ను మారుస్తుంది. బ్రౌజ్ చేయడానికి వేచి ఉండని, సాంకేతికత తమను అర్థం చేసుకుంటుందని, తమ కోసం ఊహించుకుంటుందని మరియు తాము ఏమి కోరుకుంటున్నారో తెలియక ముందే కోరికను రేకెత్తించాలని ఆశించే 'ఏఐ వినియోగదారు' ఆవిర్భావాన్ని కూడా ఇది సూచిస్తుంది.

ఈ స్వతంత్ర యాప్ నేడు ప్రపంచవ్యాప్తంగా గూగుల్ ప్లే స్టోర్ మరియు యాపిల్ యాప్ స్టోర్ రెండింటిలోనూ అందుబాటులోకి వచ్చింది, ఆండ్రాయిడ్ హ్యాండ్‌సెట్ తయారీదారులు మరియు టెలికాం ఆపరేటర్లకు లోతైన అనుసంధానాలు అందుబాటులోకి వస్తున్నాయి. ప్రారంభ మోడల్ ఫ్యాషన్‌పై శిక్షణ పొందినప్పటికీ, గ్లాన్స్ ఈ సంవత్సరం చివర్లో అందం, ఉపకరణాలు , ప్రయాణం వంటి వర్గాలకు అదే అనుభవాన్ని విస్తరించాలని యోచిస్తోంది, ఏఐ వాణిజ్యంలో కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పనుంది.

బ్రౌజ్ చేయడానికి లేదా శోధించడానికి బహుళ ఉత్పత్తులను ప్రదర్శించే సాంప్రదాయ ఇ–కామర్స్ స్టోర్‌ల మాదిరిగా కాకుండా, గ్లాన్స్ ఏఐ వినియోగదారులను వారి ఏఐ –క్యూరేటెడ్ శైలీకృత రూపాలను కనుగొనడానికి అనుమతిస్తుంది.

## పక్షుల సంరక్షణతోనే, పర్యావరణ పరిరక్షణ

**- సామాజిక, సంఘ సేవకులు ఉర్లం.శివతేజ పట్నాయక్**



**శ్రీకాకుళం , మే 23, మేజర్‌న్యూస్:** పక్షో రక్షిత రక్షితః, పక్షుల సంరక్షణతో, పర్యావరణ పరిరక్షణ కాపాడగలమని సామాజిక, సంఘ సేవకులు లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ మార్కెటింగ్ ఛైర్పర్సన్ లయన్ ఉర్లం. శివతేజ పట్నాయక్ శుక్రవారం అన్నారు. పక్షుల ప్రాముఖ్యత, వాటి సంరక్షణ అవసరాలపై మాట్లాడుతూ పక్షులు, పర్యావరణానికి, మానవ జీవనానికి చాలా అవసరమని, విత్తనాలను వ్యాప్తి చేయడం, పురుగులను తినడం, పర్యావరణ వ్యవస్థను సమతుల్యం చేయడంలో సహాయపడతా యన్నారు. చాలా పక్షులు పురుగులను తింటాయని, దీనివల్ల పంటలకు నష్టం కలగకుండా ఉంటుందని, పక్షుల గొంతు, రూపం, నడక మనకు ఆనందాన్ని కలిగిస్తాయన్నారు. అంతరించిపోతున్న కొన్ని జాతుల పక్షులను సంరక్షించాలని, పూర్వం పల్లెల్లో విరివిగా పక్షులకు ఆహారం అందిస్తూ పెంచుకునేవారని, ఆరుబయట వాటినివాసం కోసం పొడవాటి కర్రను పాతిపెట్టి ఒక చెక్క పెట్టెను అమర్చేవారని గుర్తుచేశారు. కొన్ని పక్షుల కనుమరుగకు పరోక్షముగా మనమేనని, వాయు కాలుష్యం వలనో, శబ్ద కాలుష్యం చేతనో, ఇతరాత్ర కారణాలతో పక్షులు అంతరిచిపోయావన్నారు. వేసవిలో నీళ్లు లేకపోతే మనమెలా ఉండాలేమో, మూగ జీవులు, పక్షులు సైతం అంతేనని, చిన్న పక్షి గూడులను తయారుచేసి మిద్దెలపై ఉంచితే వాటికి నివాసం అందించగలమని, నేను అలానే చేశానన్నారు. వీలైనంతవరకు ఉడతలకకు, పక్షులకు, మూగజీవులకు ఆహారాన్ని, నీటిని అందించి, స్వచ్ఛమైన ప్రేమను పొందాలన్నారు.

## మంచి సందేశాత్మక చిత్రం “రొమియో”

**– రెడ్ క్రాస్ ఛైర్మన్ పి. జగన్మోహనరావు**



**శ్రీకాకుళం, మే 23, మేజర్‌న్యూస్:** సందేశాత్మక చిత్రంగా “రొమియో” నిలుస్తుందని, ముఖ్యంగా యువతకు హత్తుకునేలా ఉంటుందని రెడ్ క్రాస్ ఛైర్మన్ పి.జగన్మోహనరావు శుక్రవారం అన్నారు. స్థానిక పి.ఎన్ కాలనీలో ఉన్న వరసిద్ధి వినాయక పంచాయతన దేవాలయంలో రొమియో ఇండిపెండెంట్ చిత్రం ముహూర్తపు సన్నివేశాన్ని రెడ్ క్రాస్ ఛైర్మన్ పి.జగన్మోహనరావు క్లాప్ కొట్టి ప్రారంభించి మాట్లాడుతూ ఈ దేవాలయంలో పూజ కార్యక్రమం జరుపుకున్న చిత్రాలన్నీ విజయవంతం అయ్యాయని, ఈ చిత్రం కూడా ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులతో విజయం సాధిస్తుందన్నారు. వారి ప్రతిభను బయట ప్రపంచానికి తెలియజేయటం హర్షణీయమన్నారు. ఈ చిత్రంలో నటించే ప్రతీ ఒక్కరూ కష్టపడి నటించాం ని, వారి ప్రతిభను ప్రత్యక్షముగా చూశానన్నారు. రొమియో చిత్రం మంచి విజయం సాధించి మన కళాకారులకు, చిత్ర దర్శక, నిర్మాతలకు, నటీ, నటులకు, సహాయ నటులకు, చిత్ర యూనిట్ సభ్యులకు మంచి పేరు, ప్రఖ్యాతులు సంపాదించాలని ఆకాంక్షించారు. చిత్ర హీరో, కెమెరా మాన్, డైరెక్టర్ ఐన తేజ్ మహేంద్ర, డైరెక్టర్ ప్రేమ్ సుప్రీమ్, డైరెక్టర్ తారక్, సీని యర్ నటులు రమేష్ నారాయణ్, అగ్గున బాబురావు, రమణ మణిగాము, సహజ నటుడు సాయి సుధాకర్, ఇతర నటి, నటులు పాల్గున్నారు.

## మామిడి పండ్లు కృత్రిమంగా ముగ్గిస్తే చట్టపరమైన చర్యలు

**: జిల్లా ఫుడ్ కంట్రోల్ అధికారి కె. వెంకటరత్నం**



**శ్రీకాకుళం, మే 23, మేజర్‌న్యూస్:** మామిడి పండ్లను కృత్రిమంగా ముగ్గిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఫుడ్ కంట్రోల్ అధికారి కె. వెంకటరత్నం వెల్లడిం చారు. జిల్లాలో మార్కెట్, పరిసర ప్రాంతా లలో ఫుడ్ సేఫ్టీ అధికారులు పండ్ల దుకా ణాల మీద శుక్రవారం దాడులు నిర్వహిం చారు. కృత్రిమంగా పండ్లను మాగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకొబ డునని తెలియపరచి మామిడి పండ్లును శాంపిల్స్ తీసికొని లేబ్ కు పంపించారు.

## యోగా దినోత్సవానికి ఊపందిన కార్యక్రమాలు



**శ్రీకాకుళం, మే 23, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం (జూన్ 21) నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా యోగా కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఈ దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖపట్నంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పాల్గొననున్న ప్రత్యేక కార్యక్రమాన్ని దృష్టిలో పెట్టుకొని అన్ని జిల్లాల్లోనూ నెల రోజుల పాటు యోగా శిక్షణా శిబిరాలు నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశించింది. దీనిలో భాగంగా జిల్లా కలెక్టర్ డా. స్వప్నిల్ దినకర్ పుండ్కర్ సూచనల మేరకు శుక్రవారం ఉదయం శ్రీకాకుళం పట్టణంలోని 80 అడుగుల రోడ్డులో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యోగా శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో శ్రీకాకుళం, ఎచ్చెర్ల, గార మండలాల నుండి ఐసిడిఎస్ సిబ్బంది, చిల్డ్రన్ హొమ్స్‌కు చెందిన చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొత్తం 700 మందికి పైగా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం విశేషం. కార్యక్రమంలో జిల్లా ఆయుష్ సమన్వయ అధికారి డాక్టర్ జగదీష్, ఐసిడిఎస్ అధికారి బి.శాంతి శ్రీ, నోడల్ అధికారి మనెమ్మ, ఇద్దరు మాస్టర్ శిక్షకులు పాల్గొన్నారు. యోగా ద్వారా శరీర ధృడత్వం, మానసిక ఆరోగ్యం సాధ్యమవుతుందని వారు వివరించారు. ప్రజలు యోగా ప్రాముఖ్యతను తెలుసుకొని దాన్ని జీవనశైలిలో భాగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

## రేషన్ ఎండియు వాహనాలు రద్దు చేయడంపై డీలర్లు హర్షం



**నర్సీపట్నం, మే 23, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం రేషన్ ఎండియు వాహనాలు రద్దు చేయడంపై డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం గొలుగొండ డీలర్ అసోసియేషన్ అధ్యక్షులు దళ్ళే కొండబాబు, మండల సెక్రెటరీ ఎం.స్వామి నాయుడులు జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్రను కలిసి సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ రేషన్ వాహనాలను రద్దు చేసి మళ్లీ చౌక ధరల దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేయాలన్న నిర్ణయంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. సూర్యచంద్ర మాట్లాడుతూ గత ప్రభుత్వం డోర్ డెలివరీ పేరుతో అనాలోచితంగా తెచ్చిన రేషన్ వాహనాల వల్ల ఆర్థిక భారంతో పాటు అనేక సమస్యలు ఉత్పన్న మయ్యాయన్నారు. ఇప్పుడు వాటిని రద్దు చేసి తిరిగి రేషన్ షాపుల ద్వారా సరుకుల పంపిణీ చేయాలనే నిర్ణయం ఎంతో హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు గండం దొరబాబు జిల్లా సెక్రెటరీ అల్లాడు సురేష్ నాయకులు రేషన్ షాప్ డీలర్ పాల్గొన్నారు.

## “కొత్త విద్యుత్ లైన్ ఏర్పాటు

**– గ్రామస్తుల హర్షాతిరేకాలు**



**నందిగాం, మే 23, మేజర్‌న్యూస్:** నందిగాం మండలం నౌగాం పంచాయతీ అభివృద్ధిలో భాగంగా కేంద్ర, రాష్ట్ర మంత్రివర్యులు కింజ రాపు రామ్మోహన్ నాయుడు గారు, అచ్చంనాయుడు గారి సహకారంతో గ్రామంలో బి. సి కాలనీ నుంచి వంశ ధార కాలువ వరకు విద్యుత్ స్థంబాలు ఏర్పాటు చేస్తూ నూతన కనెక్షన్ ఇవ్వడం జరిగింది అని నందిగాం మండల విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ వెల్లడించారు. ఈ విద్యుత్ లైన్ ఏర్పాటు పై సహకరించిన గ్రామ పెద్దలకు, నాయకులుకు మా తరుపున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాము అని సంబంధిత కాలని వాసులు పేర్కొన్నారు.

## ప్రజాసమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయం



**శ్రీకాకుళం టౌన్, మే 23, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ ప్రజల కోసం ఎమ్మెల్యే గొండు శంకర్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. నియోజకవర్గం నలుమూలల నుంచి వివిధ వర్గాల ప్రజలు నియోజకవర్గంలోని గార, శ్రీకాకుళం రూరల్ మండలం, శ్రీకాకుళం టౌన్ నుంచి పెద్ద ఎత్తున ప్రజలు విశాఖ ఎ కాలనీలోని ఎమ్మెల్యే కార్యాలయానికి చేరుకొని వినతులను శుక్రవారం అందజేశారు. ప్రతి ఒక్కరి సమస్యలను అధికారులతో చర్చించి పరిష్కారం మార్గం చూపిస్తామని శంకర్ అన్నారు. కూటమి పాలనలో అందరికీ సమన్యాయం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా గత ఐదేళ్లలో నిరుద్యోగ యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించక పోవడంతో పెద్ద ఎత్తున నిరుద్యోగుల నుంచి దరఖాస్తులు అందుతున్నాయన్నారు. అలాగే గ్రామాల్లో పారిశుధ్యం, విద్యుత్, డ్రైన్లు, సాగునీరు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి వినతులు అందుతున్నాయని వాటిని పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కించే దిశగా చర్యలు చేపడుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ పాలనలో సంక్షేమం, అభివృద్ధి సమాంతరంగా నిర్వహిస్తున్నామని గత 10 నెలల్లోనే ప్రజాప్రభుత్వంగా ప్రజలతో మన్ననలు అందుకున్నామని వివరించారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధికి, అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతున్నామని శంకర్ వివరించారు. ఇళ్లు కావాలని పెద్ద ఎత్తున వినతులు అందుతున్నాయని రాష్ట్ర మంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్లి ఒక ప్రణాళిక రూపొందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆర్డిఓ ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి జిల్లా అధ్యక్షులు

**– బిజెపి నేతలు తో కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేత**



**టెక్కలి, మే 23, మేజర్‌న్యూస్:** బిజెపి జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు శుక్రవారం బిజెపి నేతలతో కలిసి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తి ని మర్యాదపూర్వకంగా కలిశారు. డివిజన్ కార్యాలయంలో ఆయనను కలిసి దుస్సాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ప్రధానంగా అనేక సమస్యలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. బిజెపి నేతల కార్యక్రమాలకు తమరు తప్పకుండా హాజరయ్యి, తమ కార్యకర్తలు సమస్యలు పరిష్కరించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. ఆర్డీవో సానుకూలంగా స్పందించి మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా పనిచేస్తున్నామని, ప్రతి ఒక్కరి సమస్య కూడా పరిశీలించి తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.. పార్టీ నేతలు కొన్ని కార్యక్రమాలకు సహకరిస్తే అధికారులు సహకారం ఎప్పుడు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ ఇన్చార్జ్ అట్టాడ రవిబాబ్జి, రాష్ట్ర అధికారి ప్రతినిధి పూడి తిరుపతిరావు, పూర్వపు జిల్లా అధ్యక్షులు బిర్లంగి ఉమామహేశ్వరరావు, టెక్కలి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ, నియోజవర్గ కో కన్వీనర్ నడుపూరు లక్ష్మి నారాయణ, జిల్లా ఎస్టి మోర్చా జన్ని పరమేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి నేతీంటి రాజారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుపానరాజ్ కుమార్, ఉపాధ్యక్షులు పినిమెంటు ఉమాబాబు, పోతూజు నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## సైనిక స్కూల్ ప్రవేశ పరీక్షల్లో రాష్ట్రస్థాయి 123వ ర్యాంక్..



**నరసన్నపేట, మే 23, మేజర్న్యూస్:** దేశవ్యాప్తంగా ఉన్న సైనిక్ స్కూల్ లో 6వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశ పరీక్ష అల్ ఇండియా సైనిక్ స్కూల్ ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ - 2025 పరీక్ష ఫలితాలలో నరసన్నపేట పట్టణం దేశవానిపేటకు చెందిన కింజరాపు రోహిత్ 300 మార్కులకు గాను 271 మార్కులు సాధించి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రములో 123 వ ర్యాంక్, ఆల్ ఇండియా 1751 ర్యాంక్ సాధించాడు. రోహిత్ జవహర్ నవోదయ విద్యాలయ ఎంపిక పరీక్ష 2025, కూడా ఎంపికై వెన్నెలవలస నవోదయ పాఠశాల యందు అడ్మిషన్ సాధించగలిగాడు. తండ్రి నరసన్నపేట మండల పరిషత్ కార్యాలయములో సీనియర్ సహాయకులుగా విధులు నిర్వహిస్తున్నారు. పలువురు విధ్యార్థి రోహిత్ ను అభినందించారు .

## మడపాంలో యోగా అవగాహన కార్యక్రమం..



**నరసన్నపేట, మే 23, మేజర్న్యూస్:** ఈనెల 21వ తేదీ నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్న అంతర్జాతీయ యోగా మాసోత్సవాలు సందర్భంగా నరసన్నపేట మండలం మడపాం గ్రామంలో మండల అధికారుల ఆదేశాల మేరకు యోగాంధ్ర 2025, యోగ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మాకి వలస ఆయుష్ వైద్యాధికారిని డాక్టర్ సీతామహాలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వే రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించారు. మానవ జీవనంలో యోగా ఆవశ్యకతను వివరిస్తూ, యోగాతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని ప్రతి ఒక్కరూ యోగ ప్రతిరోజు నిర్వహించాలని ఇంటింటా వైద్యాధికారిణి డాక్టర్ సీతామహాలక్ష్మి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మడపాం సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాణాంతక మైన పాలకొండ రోడ్డు



**కొత్తూరు, మే 23, మేజర్న్యూస్:** పాలకొండ -హడ్డుబంగి ఆర్ అండ్ బి రహదారికి కొత్తూరు ఆర్టీసీ కాంప్లెక్స్ మలుపు దగ్గర పాలకొండ రోడ్డు వాహన చోదకులకు ప్రాణాంతకం గా మారింది. స్థానిక మండల వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదురుగా రోడ్డు పూర్తిగా గోతులు మైయం గా మారింది. గత రెండు రోజులు గా కురుస్తున్న వర్షాలకు గోతులు నిండా నీరు చేరిపోవడం తో వాహనాలతో ప్రయాణానికి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ రోడ్డు పై రాకపోకలు సాగిస్తున్న వాహన దారులు చిన్న గోతులే నని దిగి పోవడం తో ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదాలు జరగక కుండా ఉండేందుకు కొంతమంది స్థానికులు గోతుల్లో కర్రలు కట్టి వాటికి హెచ్చరిక జెండాలు పెట్టారు. వాటిని చూసి వాహన చోదకులు ఆ ప్రదేశం లో మెల్లగా రాకపోకలు సాగిస్తున్నారు. ఇంత జరిగిన ఆర్ అండ్ బి ఇంజనీరింగ్ అధికారులు గోతులు పూడ్చాడానికి చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు విన్పిస్తున్నాయి.

## బొమ్మికపేట గిరిజన గ్రామానికి పక్కా రోడ్డు..



**సారవకోట, మే 23, మేజర్న్యూస్:** గుమ్మపాడు పంచాయతీ భద్రి-కొత్తూరు ఆం & బి రహదారి- నుండి 'బొమ్మికపేట' మారుమూల గిరిజన గ్రామంనకు రూ.25.00 లక్షల నిర్మించిన 320 మీటర్లు సిమ్మెంట్ రహదారి, రక్షణ గోడ నిర్మించి స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి గ్రామ ప్రజల చిరకాల వాంఛ తీర్చారని మండల టిడిపి అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ అన్నారు. 2018'వ సంవత్సరంలో నాటి శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి బొమ్మికపేట రహదారి నిధుల మంజూరు చేసి పనులు ప్రారంభించారని, తర్వాత వచ్చిన వైసిపి ప్రభుత్వంలో ఈ రహదారి పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రి హెరీదాలో ఉన్న ధర్మాన కృష్ణ దాస్ ఈ రహదారి నిర్మాణంపై చర్యలు చేపట్టలేదు అన్నారు. నాడు ప్రతి పక్షంలో ఉన్నప్పుడు స్వయంగా "సెల్ఫీ ఛాలెంజ్ కార్యక్రమం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు నిలిచిపోయిన ఈ రోడ్డు పై ఆనాటి ప్రభుత్వానికి ఛాలంజ్ విసిరిన సారవకోట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కత్తి'రి వెంకటరమణ.రోడ్డు నిర్మాణ పనులను నిర్వహించలేదని 2024 సంవత్సరం సాధారణ ఎన్నికల'లో కూటమి ప్రభుత్వం తరుపున టీడీపీ శాసనసభ్యులుగా గెలుపొందిన బగ్గు రవణమూర్తి బొమ్మికపేట గ్రామ రహ దారి నిర్మాణానికి రూ.25.00 లక్షల "ఉపాధి హామీ మెటీరియల్ కాంపోనెంట్" కింద మంజూరు నిధులు చేయడమే కాకుండా కేవలం 60 రోజుల్లో పక్క సిమ్మెంట్ రహదారిని పూర్తి చేయించి అందుబాటులోకి తీసుకొచ్చారు . తమ చిరకాల వాంఛ నెరవేరడం పట్ల గ్రామస్తులు కూటమి ప్రభుత్వ పెద్దలకు, స్థానిక శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి కి కృతజ్ఞతలు తెలియజేసారు.

## ఉద్యానవన పంటలపై అవగాహన...



**జలుమూరు, మే 23, మేజర్న్యూస్:** ప్రభుత్వ ఆదేశాలు అనుసరించి వ్యవసాయరంగం లో 15 శాతం వృద్ధి రేటు పెంచడానికి గాను గ్రామ వ్యవసాయ సహాయకులకు అవగాహన కల్పించడం జరిగినది ఇందులో భాగంగా ఉద్యాన పంటలు అయిన ఆయిల్ పామ్, జీడిమామిడి విస్తీర్ణం పెంచడానికి కృషి చేయాలని,డ్రిప్ మరియు స్ప్రింక్లర్ వినియోగించి తక్కువ నీటితో మొక్కలు ఎరువులు సక్రమంగా వినియోగించుకొని నాణ్యమైన అధిక దిగుబడులు పొందేటట్లు రైతులకు ప్రోత్సహించాలని కోరడం జరిగినది. వరి పంట నుండి ఉద్యాన పంటలు సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని,డ్రోన్ ద్వారా పురుగు మందులు స్ప్రేయింగ్ చేసే రైతులను గుర్తించాలని,పురుగు తెగుళ్లను గుర్తించడానికి వీలుగా NPSS యాప్ ను రైతులు డౌన్లోడ్ చేసి ఉపయోగించే విధంగా చేయాలని సూచించడం జరిగినది.కౌలు రైతులను గుర్తించి కౌలు కార్డ్స్ ఇచ్చే విధంగా అవగాహన కల్పించాలని కోరడం జరిగినది.ఫార్మ్ పాండ్స్ ప్రతి RSK పరిది లో 20 చొప్పున చేయడానికి గాను రైతులను గుర్తించాలని కోరడం జరిగినది. ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని VAA లను కోరడం జరిగినది. ఎంపీడీవో అప్పలనాయుడు ,వ్యవసాయ అధికారి సురేష్ ,ఉద్యాన శాఖ అధికారిని మంగమ్మ , వి ఏ ఏ లు పాల్గొన్నారు.

## పాఠశాలలు తెరిచేనాటికే విద్యా కానుకలు..



**నరసన్నపేట, మే 23, మేజర్న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచితంగా అందించే సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా కానుకలు స్టాక్ పాయింట్ డిప్యూటీ డిఈఓ ఆర్. విజయ్ కుమారి శుక్రవారం ఉదయం పరిశీలించారు. పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు బ్యాగులు ఇతర విద్యా సామాగ్రి అందజేయాలని, అందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని మండల విద్యాశాఖ అధికారులకు ఆదేశించారు. ఈ పరిశీలనలో మండల విద్యా శాఖ అధికారులు ఉప్పాడ శాంతారావు, పేడాడ దాలినాయుడు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు..

## ఉపాధి హామీ కూలీలతో టీడీపీ మహానాడు



**ఆమదాలవలస, మే 23, మేజర్న్యూస్:** ఆమదాలవలసలో టీడీపీ నిర్వహించిన మహానాడుకు వచ్చిన ప్రజలంతా ఉపాధిహామీ కూలీలని, వారికి మస్టర్లు వేసి మహానాడుకు తరలించారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ చింతాడ రవికుమార్ ఆరోపించారు. ఆమదాలవలస పార్టీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి నిర్వహించిన మహానాడుకు స్వచ్ఛందంగా వచ్చిన వారు చాలా తక్కువని, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేక వైకాపాను తిట్టడమే మహానాడు ప్రధాన అజెండాగా సాగుతుందని అన్నారు. సంవత్సర కాలంలోనే కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని, టీడీపీ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పలేక బెదిరింపులకు పాల్పడి, అక్రమ కేసులు బనాయించి డివెర్సన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆరోపించారు. సూపర్ సిక్స్ లో ఒక్క పథకాన్ని కూడా అమలుచేయలేని కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను మోసం చేస్తూ, రాష్ట్ర సంపదను మొత్తం అమరావతిలో పెడుతున్నారని అన్నారు. మహానాడు కార్యక్రమంలో ఆమదాలవలస ఎమ్మెల్యే, కేంద్ర మంత్రి మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో అభివృద్ధిని వైసీపీ అడ్డుకుంటుందని అబద్దాలు చెప్పారని, శ్రీకాకుళం జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలు వైసీపీ హయాంలోనే జరిగాయని, దీనిపై వాళ్లకు దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని రవికుమార్ సవాల్ చేశారు. ఈ సమావేశంలో సరుబుజ్జిలి జడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, సరుబుజ్జిలి మండల పార్టీ అధ్యక్షులు బెవర మల్లేశ్వరరావు, ఆమదాలవలస మునిసిపల్ పార్టీ అధ్యక్షులు పొడుగు శ్రీనివాసరావు, ఆమదాలవలస మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గురుగుబెల్లి శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దుంపల శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నా క్యాంటీన్ భవనానికి శంకుస్థాపన చేసిన బండారు



**వి మాడుగుల, మే 23, మేజర్న్యూస్:** నిరుపేదలకు ఐదు రూపాయలకే అల్పాహారం మధ్యాహ్నం భోజనం రాత్రికి భోజనం అందించేందుకు అన్నా క్యాంటీన్ కు భూమి పూజ పనులకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో మండలంలో నాయకులు మాజీ ఎంపీపీ మార్కెటింగ్ చైర్మన్ పుప్పాల అప్పలరాజు మండల టిడిపి పార్టీ అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారాం ఎంపీడీవో కె అప్పారావు తహసిల్దార్ కే రమాదేవి సర్పంచ్ ఎడ్ల కళావతి తదితరులతో కలిసి భూమి పూజ చేసి నిర్మాణ పనులు ప్రారంభించారు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ అన్నా క్యాంటీన్ లో ఐదు రూపాయలకే ఉదయం అల్పాహారం మధ్యాహ్నం భోజనం రాత్రికి భోజనం ప్రభుత్వం ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జవ్వాది వరహాలు వడ్డీ రాజ్ కుమార్ లెక్కలు కాశి బాబు. మైనార్టీ నాయకులు మస్తాన్ షేక్ మండల యాదవ సంఘం అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మరువాడ ఈశ్వరరావు క్లస్టర్ ఇంచార్జ్ పుప్పాల రమేష్ పెంటకోట జగన్నాధ రావు పుప్పాల లక్ష్మీనారాయణ మజ్జి బాబ్జి రొబ్బ మహేష్ ఈవో మూర్తి బాబు అధికారులు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చినబరడ గ్రామంలో త్రాగునీటి సౌకర్యం కల్పించాలి



**చింతపల్లి, మే 23, మేజర్‌న్యూస్:** మండలంలోని చిన బరడ గ్రామానికి త్రాగునీటి సౌకర్యం కల్పించాలని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు ఆధ్వర్యంలో గ్రామస్తులు శుక్రవారం స్థానిక ఎంపీడీవో శ్రీనివాసరావును కలిసి లిఖిత పూర్వకంగా విజ్ఞప్తి చేశారు. చింతపల్లి మండలం పెదబరడ పంచాయతీలోని చినబరడ గ్రామంలో సుమారు 90 కుటుంబాలు జీవిస్తున్నప్పటికీ పూర్తి స్థాయిలో త్రాగునీటి సదుపాయం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ మేరకు 2014 లో నవనిర్మాణ సమితి ఆధ్వర్యం లో పెదబరడ, చినబరడ గ్రామాల ప్రజల సౌకర్యార్థం గ్రావిటీ పథకం ద్వారా త్రాగునీటి సదుపాయం కల్పించార న్నారు. ప్రస్తుతం ఆ త్రాగునీరు కేవలం పెదబరడ గ్రామానికి మాత్రమే సరిపోతుందని, చినబరడ గ్రామానికి త్రాగు నీరు సరఫరా కావడం లేదని ఈ సందర్భంగా గ్రామస్తులు ఎంపీడీవో కు వివరించారు. ఈ నేపథ్యంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి త్రాగునీటి సమస్యపై సానుకూలంగా స్పందించడమే కాకుండా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి రాజబాబు, గ్రామస్తులు ధర్మ, శివ, రామకృష్ణ ,చిన్ని రాజు బాబు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో ఉపాధ్యాయుడి మృతి



**దుంబ్రిగుడ, మే 23, మేజర్‌న్యూస్:** మండలం లోని కంద్రుం పంచాయతీ జాకరవలస గ్రామంలో మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు చేపడుతున్న పోరపు కొండలరావు అనారోగ్యంతో మృతి చెందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో విశాఖ కేజీహెచ్ లో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి గురువారం రాత్రి మృతి చెందారని బాధిత కుటుంబీకులు తెలిపారు. మృతదే హాన్ని బాధిత ఉపాధ్యాయుడి స్వగ్రామం ఒనభంగిలో అంత్రక్రియలకు తరలించారు. ఉపాధ్యాయుడి మృతి విషయాన్ని తెలుసుకున్న మండల విద్యాశాఖ అధికారి సుందర్రావు, యూటీఎఫ్, పీఆర్టీయూ ఉపాధ్యాయ సంఘాల నాయకులు చేరుకుని బాధిత కుటుంబానికి పరామర్శించారు. బాధిత ఉపాధ్యాయుడికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

## ట్రాన్స్ ఫార్మర్ చోరికి యత్నం..

### - నిలిచిన తాగునీటి సరఫరా



**దుంబ్రిగుడ, మే 23, మేజర్‌న్యూస్:** మండలంలోని కించుమండలో గురువారం అర్ధరాత్రి గుర్తు తెలియని దుండగులు విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ చోరికి యత్నించారు. రక్షిత నీటి సరఫరాకు ఉపయోగకరంగా ఉన్న విద్యుత్తు ట్రాన్స్ ఫార్మర్ సామాగ్రిలను చోరి చేసేందుకు అర్ధరాత్రి యత్నించి కిందకు దించారు. స్థానికులు మేలుకోవడంతో దుండగులు పరుగులు పెట్టి విడిచి వెళ్లిపోయారు. రక్షిత తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడడంతో గ్రామస్థులు ఇబ్బందులు పడ్డారు. మరమ్మతుకు స్థానిక సర్పంచి చెల్లమ్మ విద్యుత్తుశాఖ అధికారులకు సమాచారం అందించారు. కరోనా సమయంలో అదనుగా చేసుకున్న దుండగులు జైపూర్ కూడలి, సాగర, కితలంగి పంచాయతీ పరిధి గ్రామంలో చొరబడి ట్రాన్స్ ఫార్మర్ సామాగ్రిలను చోరి చేశారు. నాలుగేళ్ల తర్వాత దుండగులు చొరబడడంతో గిరిజనులు భయందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి చోరీలు చేసే దుండగులపై నిఘా పెట్టాలని గిరిజనులు కోరుతున్నారు.

## కుట్టు మిషన్ శిక్షణను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి.



**చింతపల్లి, మే 23, మేజర్‌న్యూస్:** కుట్టు మిషన్ శిక్షణ ను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెదేపా పాడేరు నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, స్థానిక ఎంపీపీ కోరాబు అనూష దేవి, స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. ఎంపీడీవో యు ఎస్ వి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ సచివాలయంలో శుక్రవారం నిర్వహించిన కుట్టు మిషన్ శిక్షణ శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గిడ్డి ఈశ్వరి ఎంపీపీ అనూష దేవి సర్పంచ్ పుష్పలత, ఎంపీటీసీ సభ్యురాలు జయలక్ష్మి, ఎంపీడీవో శ్రీనివాసరావు తెదేపా మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు లతో కలిసి శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీసీ, ఓసి మహిళలకు మూడు నెలల పాటు అందిస్తున్న కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాన్ని బిసి, ఓసి మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. శిక్షణ పూర్తి అయిన తర్వాత మహిళలకు ఉపాధి నిమిత్తం కుట్టుమిషన్లు అందజేయడం జరుగుతుందన్నారు. అనంతరం స్థానిక ఎంపీపీ అనూష దేవి, సర్పంచ్ పుష్పలత లను దుస్సా లువాలతో ఆమె సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన పాడేరు నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరిని ఎంపీపీ, సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీడీవో లు పుష్ప గుచ్ఛం అందించి దుస్సాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు బేతాలుడు, రీమల ఆనందరావు సోమేశ్వరరావు, కాసిం వలి, బేత నూకరత్నం, కూటమి పార్టీలకు చెందిన నాయకులు, సచివాలయ సిబ్బంది అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## చింతాడ రెవెన్యూకు వీఆర్వో సేవలను కొనసాగించాలి

**ఆమదాలవలస, మే 23, మేజర్‌న్యూస్:** చింతాడ రెవిన్యూ పరిధిలో వీఆర్వో ను కొనసాగించాలని, సుమారు రెవెన్యూ పరిధిలో ఉన్న 12 గ్రామాల రైతులు ఆందోళన చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ నాలుగు ద్వారా సచివాలయ ఉద్యోగుల రేషన్ లైజేషన్ ప్రాప్తి ప్రకారం ఆమదాలవలస మున్సిపాలిటీ శ్రీకాకుళం రూరల్ మండలం చింతాడ రెవెన్యూ పరిధిలో ఉన్న 12 గ్రామాలను సచివాలయ నెంబర్ 6 ఎస్సీ కాలనీ వన్ సచివాలయాన్ని ఆమదావలసి మున్సిపల్ అధికారులు సీ క్యాటగిరి కింద ఏర్పాటు చేశారు. ఇక్కడ పనిచేస్తున్న రెవెన్యూ విలేజ్ ఆఫీసర్ (వీ ఆర్ ఓ) పోస్టును రేషన్ లైజేషన్ ప్రాప్తికి సచివాలయం నెంబర్ 8 విఆర్ఓ అక్కడ కేటాయించారని, రైతుల ఆవేదన. వెంగళరావు కాలనీలో పనిచేసే విఆర్ఓ రెండు మండలాలకు సంబంధించిన రెండు రెవెన్యూ కార్యాలయాల్లో ఆయన పని చేయవలసి వస్తుందని, అటువంటి అప్పుడు ఆయనకి పని భారం అవుతుందని, ఏ ఒక్కరైతుకు కూడా సక్రమంగా సేవలు అందువని, కావున చింతాడ రెవెన్యూ పరిధిలో విఆర్వో సేవలు అవసరమని ఆ రెవెన్యూ పరిధిలో ఉన్న రైతులందరూ కలిసి వీఆర్వో సేవలను చింతాడ రెవెన్యూ కొనసాగించాలని రైతులందరూ కోరుకుంటున్నారు. చింతాడ రెవెన్యూ పరిధిలో సుమారు 12 గ్రామాల్లో 2200 ఎకరాలకు భూములు ఉన్నాయని, సుమారు 1700 నుంచి 1900 వరకు రైతులు ఉన్నారు. వెంగళరావు కాలనీలో పట్టణ పరిధిలోకి వస్తుంది ఎక్కువగా రైతులు ఉండరు సుమారు 800 మంది రైతులు వరకు ఉంటారని తక్కువ రైతులు ఉన్న గ్రామ సచివాలయంలో వీఆర్వో సేవలు కొనసాగించడం విడ్డూరంగా ఉందని. ఎక్కువ రైతులు ఉన్న దగ్గర రైతు సమస్యలు ఎక్కువగా ఉన్న సచివాలయంలో వీఆర్వో సేవ లేకుండా చేయడం సమన్యయమా అని రైతులు అంటున్నారు . ఈనెల 17వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మున్సిపల్ అధికారులు రేషలైజేషన్ ప్రాప్తికి సర్వే నిర్వహించారు. కావున పై అధికారులు గమనించి చింతాడ రెవిన్యూ పరిధిలో విఆర్ఓ కొనసాగించాలని రైతులు, ప్రజలందరూ కోరుకుంటున్నారు.

## ఎం డి యు వ్యవస్థను కొనసాగించాలి



(విలేకరులతో మాట్లాడుతున్న సిపిఎం నేత)

**అరకులోయ, మే 23, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎండియు వ్యవస్థను కొనసాగించాలని సిపిఎం నాయకుడు కిండంగి. రామారావు డిమాండ్ చేశారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉన్న ఈ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించకపోతే ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అమలులోకి వచ్చిన ఈవ్యవస్థను కొనసాగించకుండా కూటమి ప్రభుత్వం రాజకీయ కక్షతో రద్దు చేయడం తగదని ఆయన పేర్కొన్నారు.ఈ ప్రజా పంపిణీ వ్యవస్థ వల్ల రేషన్ కార్డు దారులు సులభతరంగా లబ్ది పొందుతున్నారని,నేడు ప్రభుత్వం ఎండియు వ్యవస్థను రద్దు చేస్తే డిపోలకు వెళ్లి నిత్యవసర సరుకులు తెచ్చుకునేందుకు లబ్ధిదారులు నానారకాలుగా అవస్థలు పడాల్సి వస్తుందన్నారు.ఎం డి యు వాహన వ్యవస్థను రద్దు చేయడంతో వేలాదిమంది నిరుద్యోగులు ఉపాధి కోల్పోతున్నారని ఆయన చెప్పారు. ఎండియు వ్యవస్థను రద్దు చేసి డిపోల ద్వారా సరుకులు తీసుకునేలా చేస్తామన్న ప్రభుత్వం నిర్ణయాన్ని గిరిజనులు వ్యతిరేకిస్తున్నారని ఆయన తెలిపారు.కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక పాలనపై పేద ప్రజలు తిరగబడక మునుపే ఎండియు వ్యవస్థ రద్దు పై పునరాలోచించి ఈ వ్యవస్థను కొనసాగించేలా తగు చర్యలు తీసుకోవాలని కిండంగి. రామారావు డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో సిపిఎం నాయకుడు, సుంకరమెట్ట పంచాయతీ సర్పంచ్ గెమ్మెలి.చిన్నబాబు, సిపిఎం మండలశాఖ నాయకుడు జన్ని.భగత్ రాం, పద్మాపురం మేజర్ పంచాయతీ ఉపసర్పంచ్ పాంగి.రామన్న తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ అప్పల నరసింహ సేవలు మరువలేనివి

### - మళ్ల సురేంద్ర



**మునగపాక, మే 24, మేజర్‌న్యూస్:** మండలంలోని నాగులాపల్లి గ్రామంలో అనకాపల్లి మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ వుడా చైర్మెన్ పెతకంశెట్టి అప్పలనరసింహ 18వ వర్ధంతి సందర్భంగా పంచాయతీ కార్యాలయం వద్ద గల అప్పలనర్సింహం విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర పూజ కార్యక్రమాలు నిర్వహించి, పూలమాలలువేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మళ్ల సురేంద్ర మాట్లాడుతూ పెద్దలు అప్పలనరసిహం ఎంపీ గా ఉన్న సమయంలో అనకాపల్లి పార్లమెంట్ లో అప్పటిలో మంచినీటి కొరతను గుర్తించి అనేక వాటర్ ట్యాంకులు తన ఫండ్స్ ద్వారా నిర్మించారని, అనేక గ్రామాలలో బ్రిడ్జి నిర్మాణం లు చెప్పటారని, అప్పటి రాజకీయాల్లో క్రమశిక్షణ మారుపేరు గా ఉండేవారని, వారి ఆశయాలను వారు కుమారుడు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పెతకంశెట్టి గణబాబు నిరంతరం ప్రజలకు ఎన్నో సేవలు అందిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యల్లపు వెంకట భాస్కరరావు, పెతకంశెట్టి రాజునాయుడు, హైస్కూల్ కమిటీ చైర్మన్ పొలమరశెట్టి మురళి సూకాలయ్య, ఉప సర్పంచ్ గోసాల గోవిందా,రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శ్రీను, వేగి సోమేశ్వరరావు, మళ్ల కాశేశ్వరరావు, శరగడం సత్యనారాయణ, మోరా రమేష్, మళ్ల బాపునాయుడు, మళ్ల సుధాకర్ నాయుడు,మూర్తి, వేణు, శివాజీ, కుమార్, శ్రీను, అప్పలనరసిహం అభిమానులు. పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్ కార్మికుల సమ్మె నివారణకు చర్యలు తీసుకోవాలి



**విశాఖపట్నం, మే 23, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ కార్మికుల అక్రమ తొలగింపు చర్యలు ఆపాలని గత 4 రోజులు కార్మికులు సమ్మె చేస్తున్నారు. ఈ సమ్మె నివారణ చర్యలు చేపట్టి ప్లాంట్ ఉత్పత్తికి ఆటంకాలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని సిపిఎం, సిపిఐ, ఎస్‌యుసిఐసి, ప్రజాపోరు పార్టీలతో పాటు కార్మిక, ప్రజాసంఘాలు సంయుక్తంగా విశాఖ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేసాయి.

ఈ సందర్భంగా సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.రెహ్మాన్‌లు మాట్లాడుతూ విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచాలంటే మరో 6వేల మంది కార్మికులు అవసరం పడుతుందన్నారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్టీల్‌ప్లాంట్ యాజమాన్యం అన్యాయంగా ఇప్పటికే 1700 మందిని తొలగించగా మరో 2500 మంది కార్మికులను తొలగించడానికి పూనుకోవడంతో ఈ నెల 20 నుండి కాంట్రాక్ట్ కార్మికులు నిరవధిక సమ్మెకు దిగారని తెలిపారు. మరో 1200 మంది పర్మినెంట్ కార్మికులను వి.ఆర్.ఎస్ పేరుతో తొలగించారు. కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కారం చేయకుండా రాష్ట్ర పోలీసులను డిపార్టుమెంట్లలో పోలీసులను నియమించి కార్మికులపైన, నాయకులను నిర్భంధించడం, సమ్మెలో ఉంటే తొలగిస్తామని బెదిరింపులకు దిగటం, పాసులు రెన్యువల్ చేయకుండా నిలుపుదల చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నట్లు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. స్టీల్‌ప్లాంట్ పోరాటాల ద్వారా ఏర్పడిన విషయాన్ని గుర్తుచేసారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మికుల ప్రయోజనాలను, ప్లాంట్ రక్షణకు నిలబడాల్సి పోయి కార్మికులపై నిర్భంధం ప్రయోగించడం సరికాదన్నారు. సమ్మె ఇలాగే కొనసాగినట్లు అయితే ప్లాంట్ ఉత్పత్తికి విఘాతం కలిగి నష్టాలకు దారితీస్తుందన్నారు. తక్షణమే నివారణకు చర్యలు తీసుకోవడానికి యాజమాన్యం, కార్మిక సంఘాలతో కలిసి జాయింట్ సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. నాయకులు తెలిపిన విషయాలపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ ప్రజాపోరు జిల్లా కార్యదర్శి ఎస్.దేవా, ఎస్‌యుసిఐ (కమ్యూనిస్టు) రాష్ట్ర కార్యదర్శి ఎస్.గోవిందరాజులు, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, 78వవార్డు కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, సిపిఐ పూర్వ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, సిఐటియు జిల్లా కార్యదర్శి పి.మణి, కె.ఎం.కుమార్ మంగళం, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం.మన్మధరావు, నాగభూణం, సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వి.కృష్ణారావు, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర వస్తువులు పంపిణీ




**గాజువాక, మే 23, మేజర్‌న్యూస్:** గ్రేటర్ విశాఖ గాజువాక జోను 66 వార్డులో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, గాజువాక నియోజకవర్గం శాసనసభ్యులు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలతో జీవీఎంసీ, సచివాలయం వెల్ఫేర్లు ఆధ్వర్యంలో శానిటేషన్ సిబ్బందికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ఏ ఎం హెచ్ వో కిరణ్ కుమార్ , మాజీ కార్పొరేటర్ మహ్మద్ రఫీ, వార్డ్ అధ్యక్షులు గోమాడ వాసు, క్లస్టర్ ఇంచార్జ్ గూడుపు సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పెంటకోట పవన్ కుమార్, మహిళా నాయకురాలు ఆశ, వార్డు ట్రెజరర్ లక్ష్మను మరొక మైనార్టీ నాయకులు భాషా, జీవీఎంసీ శానిటేషన్ అధికారులు, సచివాలయం వెల్ఫేర్ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మోడీ విధానాలు దుర్మార్గం .

**- కార్మికుల సమ్మె కు సిపిఐ జిల్లా సమితి సంపూర్ణ మద్దతు**

**- తొలగించిన కాంట్రాక్ట్ కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి**



**గాజువాక, మే 23, మేజర్‌న్యూస్:** విశాఖ ఉక్కు కర్మాగారం లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ కార్మి కుల తొలగింపును తక్షణమే ఉపసంహరించుకోవాలని సిపిఐ జిల్లా సమితి డిమాండ్ చేసింది. ఉక్కు కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న సమ్మె శుక్ర వారం 4 వ రోజుకు చేరుకుంది . ఉక్కు కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న సమ్మె కు సిపిఐ జిల్లా సమితి సంపూర్ణ మద్దతు ప్రకటించింది . శుక్ర వారం సిపిఐ జిల్లా నాయకత్వం కూర్మ న్న పాలెం కూడలిలో ని ఉక్కు దీక్షా శిబిరం వద్ద కు చేరుకుని కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. అనంతరం సిపిఐ విశాఖ జిల్లా కార్యదర్శి షేక్ రహిమాన్ మాట్లాడుతూ కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ కార్మిక వర్గాన్ని నిర్వీర్యం చేస్తున్న దని ఆరోపించారు . విశాఖ ఉక్కు కర్మాగారం లో విధులు నిర్వహిస్తున్న రెండు వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను అకారణంగా తొలగించడం అమానుషం అన్నారు . నరేంద్ర మోడీ మూడో సారి అధికారం లోకి వచ్చాక ప్రభుత్వ రంగ పరిశ్రమ లను కారు చౌకగా తన దోస్తులకు కట్టబెట్టేందుకు కుట్రలు చేస్తున్నాడని అన్నారు .ఇప్పటికే దేశం లో అనేక పరిశ్రమలు , సంస్థ లను ప్రైవేటికరించారని అన్నారు . ఉక్కు లో పని చేస్తున్న కార్మికులను దశల వారీగా తొలగించి స్టీల్ ప్లాంట్ ను అమ్మేందుకు కేంద్రం ప్రయత్నాలను



ముమ్మరం చేస్తున్న దని అన్నారు .ఎన్నో పోరాటాలు ,ఉద్యమాల ద్వారా ఏర్పాటైన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరిస్తే సిపిఐ చూస్తూ ఊరుకోదు అని అన్నారు .తొలగించిన ఉక్కు కాంట్రాక్ట్ కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, లేని పక్షంలో సిపిఐ ఆందోళనకు పూనుకుంటుందని హెచ్చరించారు. సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎం. పైడి రాజు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కాంట్రాక్ట్ కార్మికులను ఉక్కు యాజమాన్యం తొలగిస్తుంటే రాష్ట్రం లోని కూటమి ప్రభుత్వం ఏమి చేస్తుందని ప్రశ్నించారు . గాజువాక నియోజక వర్గం లో ఎన్నికైన శాసనసభ్యులు పల్లా శ్రీనివాస రావు ను ఈ ప్రాంత ప్రజలు అత్యధిక ఓట్లు వేసి గెలిపిస్తే కాంట్రాక్ట్ కార్మికుల ను ఉక్కు యాజమాన్యం అకారణంగా తొలగిస్తే స్థానిక ఎమ్మెల్యే పట్టనట్టు వ్యవహరించడం దారుణ మన్నారు .విశాఖ ఉక్కు కర్మాగారం ఎవడి దయా దాక్షిణ్యాల మీద రాలేదని , 32 మంది ప్రాణత్యాగాలు , పోరాటాల తో ఏర్పాటైంది అని అన్నారు. కేంద్రం లోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల ముందు ఏటా 2 కోట్ల మంది కి ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చిందని , తీరా ఎన్నికలయ్యాక ఇచ్చిన హామీ ని మరచిందని అన్నారు . సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి. చంద్ర శేఖర్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు యాజమాన్యం దుందుడుకు చర్యలకు పాల్పడుతూ కార్మికులను తొలగించడం సరైంది కాదన్నారు. ఉక్కు ప్రగతికి పాటు పడుతున్న కార్మికులను తొలగించి ఏమి సాదిస్తుందని అన్నారు . ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు క్షేత్రపాల్ రెడ్డి , ఎన్. నాగభూషణం , ఎం. మన్మధ రావు , జిల్లా సమితి సభ్యులు జి. ఆనంద్ , ఏ. ఐ.టి.యూ సి జాతీయ ఉపాధ్యక్షులు డి. ఆదినారాయణ ,, ఏ. ఐ.వై. ఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అచ్యుత రావు పాల్గొన్నారు.

## దువ్వాడ రైల్వే స్టేషన్లో డిఆర్ఎం తనిఖీలు



**దువ్వాడ, మే 23, మేజర్‌న్యూస్:** వాల్తేరు డివిజన్ రైల్వే జనరల్ మేనేజర్ (డిఆర్ఎం) లలిత్ బోహ్రా, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్-1 కె. సందీప్ బృందం శుక్రవారం తూర్పు తీర రైల్వే దువ్వాడ స్టేషన్లో అమృత భారత్ పథకం క్రింద జరుగుతున్న పునరాభివృద్ధి పనులను తనిఖీ చేశారు. ప్రధాన రైల్వే స్టేషన్ నిర్మాణాన్ని పరిశీలించి, ప్లాటుఫారమ్-1 వద్ద భవన నిర్మాణం, 12అడుగుల వెడల్పుగల ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు, సుందరీకరణ, ప్లాటుపారమ్4 వైపు ఉన్న రోడ్డు విస్తరణ పనులు పరిశీలించి ప్లాటుపారమ్ పై ఉన్న దుకాణదారులతో సంభాషించారు. ఈ సందర్భంగా జెడ్ ఆర్ డబ్ల్యు సి సి సభ్యుడు కంచుమూర్తి ఈశ్వర్, దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జాషువా, కామేశ్వరరావులు డిఆర్ఎం, సీనియర్ డిసిఎం-1లను ఘనంగా సత్కరించి వినతి పత్రం సమర్పించారు. 1. విశాఖ- తిరుపతి విశాఖపట్నం ఎసి డబుల్ డెక్కర్ రాత్రి ఎక్స్ ప్రెస్ ట్రైన్ నం.22707-08లో తాత్కాలికంగా లేదా శాశ్వతంగా 2ఎసి, 3ఎసి, 3ఇ కోచ్లను చేర్చాలని, 2. దువ్వాడ రైల్వే స్టేషన్లో కోచ్లకు నీటి సరఫరా సౌకర్యం కల్పించడం, కోచ్ నిర్వహణ సిబ్బందిని నియమించాలని విజ్ఞప్తి చేశారు. బౌద్ధకొండ ప్రాంతంలో నీటి సరఫరాతో పచ్చదనం పెంపకం, పిఎఫ్ 4 వద్ద లోకాస్ట్ దుఖాణాల ఏర్పాటు, రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన సర్కిల్ సుందరీకరణపై డిఆర్ఎం అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో డిఆర్ఎంతో పాటు కె.సందీప్, ఆర్పిఎఫ్ సర్కిల్ ఇనస్పెక్టర్ రమణ, దువ్వాడ సీనియర్ డివిజనల్ ఇంజనీర్(సౌత్) సాయినువాబ్నాథ్, ఐఒడబ్ల్యూ శ్రీనివాసులు, రవికిరణ్, ఎలక్ట్రికల్ డి.వి.రమణ, ఎం.ఎస్.రావు తదితరులు పాల్గొన్నారు. దువ్వాడ రైల్వే యూజర్స్ అసోసియేషన్, మానవ వికాస్: మానవత, స్పందన చేయూత ఫౌండేషన్, లయన్స్ క్లబ్, సత్యసాయి సమితి, ఇతరులు ప్రపంచ పర్యావరణ దినోత్సవం ప్రచార సందర్భంగా ఈ నెల 25 ఆదివారం ఉదయం 10గంటలకు నిర్వహించే ర్యాలీ, స్వచ్ఛ భారత్ కార్యకలాపాలకు కె.సందీప్ సీనియర్ డిజియం1 అనుమతి ఇచ్చారు.

## పూడికల తొలగింపుపై సంయుక్త ప్రణాళిక



**ములగాడ, మే 23, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 40వ వార్డు పరిధిలో గల ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఒసీ) వద్ద ఉన్న ప్రధాన గెడ్డ పూడికలతో నిండిపోయి చిన్నపాటి వర్షానికే రోడ్లపైకి, ఐఒసీ లోపలకు నీరు చేరుకుంటుండడంతో జీవీఎంసీ అధికారులు పలుమార్లు పర్యటించి పూడికతీతపై ఐఒసీ, హెచ్ పీసీఎల్ తో సంయుక్త ప్రణాళికలు రూపొందించారు. ఈ మేరకు శుక్రవారం మధ్యాహ్నం జీవీఎంసీ, ఐఒసీ, హెచ్ పీసీఎల్ సంస్థల అధికారులు సమస్యాగత ప్రదేశానికి చేరుకొని నెల రోజులలో మొత్తం గెడ్డలో గల పూడికలను తొలగించేందుకు అలాగే దీని వ్యయాన్ని కూడా ఇటు జీవీఎంసీతో పాటు అటు ఐఒసీ, హెచ్ పీసీఎల్ సంస్థలు భరించేందుకు అంగీకరించి తక్షణమే పనులను ప్రారంభించేలా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రజా ఆరోగ్య శాఖ ప్రధాన వైద్యాధికారి నరేష్ కుమార్, జోన్ సహాయ వైద్యాధికారి సునీల్ కుమార్, ఎస్ ఎస్ జనార్ధన్, వార్డు శానిటరీ ఇనిస్పెక్టర్ రమేష్ తదితరులతో పాటు ఇంజనీరింగ్ విభాగ అధికారులు, ఐఒసీ, హెచ్ పీసీఎల్ సంస్థల అధికారులు పాల్గొన్నారు.

# మద్యంపై కట్టుకథలు ఆపండి జగన్

**– టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు**



**భీమునిపట్నం, మే 23, మేజర్‌న్యూస్:** దశలవారీగా మద్యపాన నిషేధం అంటూ 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి దశలవారీగా అవినీతికి తెరతీశారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు కౌంటర్ ఇచ్చారు. భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు మీడియాతో మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ సత్యహరిచంద్రుడికి తమ్ముడిలా మాట్లాడుతున్నారని, నీతి నిజాయితీ అంటూ ప్రజలను మోసం చేయడంలో ఆయన పి. హెచ్. డీ.చేశారని అన్నారు. అధికారంలో ఉండగా ఒక్కరోజు కూడా మీడియా ముందుకు రాని జగన్ ఇప్పుడు రాష్ట్రంలో కూటమి సర్కార్ పాలనలో ఏదో జరిగిపోతుంది అన్నట్లు మీడియా ముందుకు వచ్చి ఊగిపోతున్నారని ఎద్దేవా చేసారు. అధికారంలో ఉన్న ఐదేళ్లు నాశిరం మద్యం అమ్మి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడినసంగతి మర్చిపోతే ఎలా అని అన్నారు. ఆర్థిక పరమైన లావాదేవీల్లో ఉన్నతాధికారుల సైతం నేడు కటకటాల పాలైన సంగతి మర్చిపోకు జగన్ అని హెచ్చరించారు. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో డిజిటల్ పేమెంట్స్ ఎందుకు స్వీకరించలేదని అడిగారు. కొన్ని డిస్టలరీలకు మాత్రమే ఎందుకు ఎక్కువ అర్థర్లు ఇచ్చారని నిలదీశారు. పాపులర్ బ్రాండ్లు ఎందుకు మాయమయ్యాయి? నాసిరకం మందు ఎందుకు ప్రత్యక్షమయిందని అడిగారు. ఇతర రాష్ట్రాలకంటే మన రాష్ట్రంలో మద్యం ధరలు ఎక్కువ ఉండటానికి కారణం ఏంటని ప్రశ్నించారు. ఆటోమేటిక్ గా మద్యం అర్థర్లు పెట్టే సాఫ్ట్ వేర్ ను తీసేసి మాన్యువల్ విధానంను ఎందుకు తెచ్చారని అడిగారు. ఇలా వైసిపీ ఐదేళ్ల పాలనలో న్యాయవ్యవస్థకు కూడా అంతుచిక్కని విధానాలతో రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను ఆర్థికంగా లూటిచేసి ఇప్పుడు కాకమ్మ కబుర్లు చెబితే నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరని గంటా నూకరాజు అన్నారు.

# క్రీడల ద్వారానె మానసిక శారీరిక ఆరోగ్యం

**: సీఐ వాసు నాయుడు**



**అనందపురం, మే 23, మేజర్‌న్యూస్:** ఆనందపురం గ్రామం, చందక వారి రైస్ మిల్లి సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన నిశ్విత బాక్స్ క్రికెట్ అకాడమీ వారు మే 16 నుంచి 22 వరకు క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు సీఐ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో బాక్స్ క్రికెట్ ను ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం శక్తితో ఎదగాలన్నారు. ఆనందపురం గ్రామానికి చెందిన గాదిరెడ్డి గోవిందరాజు, వారి స్నేహితుడు నాయుడు బాక్స్ క్రికెట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వైయస్సార్సీపి వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకట్రావు మాట్లాడుతూ క్రీడలు వలన విభిన్న మనస్తత్వాలు ను కలిగిన వారిలో స్నేహ సంబంధాలను పెంపొందించేందుకు దోహదం చేస్తాయని,ఏ పోటీల్లో అయినా గెలుపు ఓటములు సహజమని క్రీడా స్ఫూర్తితో ఎదగాలన్నారు. నిశ్విత బాక్స్ క్రికెట్ వ్యవస్థాపకులు గాదిరెడ్డి గోవిందరాజు మాట్లాడుతూ విద్యార్థులు యువత సెల్ ఫోన్ కు ఎడిట్ కాకుండా క్రీడల పై ఆసక్తి పెంచుకోవాలన్నారు. ప్రతిరోజు ఉదయం 6 నుండి 8 సాయంత్రం 4 నుండి 6 వరకు క్రికెట్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్ లో 35 జట్లు పాల్గొనగా మొదటి విజేతగా విజయనగరం వైల్డ్ ఫైర్స్ జట్టుకు 15వేలు రూపాయలు, ఎల్ వి పాలెం జట్టు రెండవ విజేతకు 10వేల రూపాయలు ప్రైజ్ మనీ తో పాటు మెమొంటో అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై గంట్యాడ సంతోష్ స్థానిక నాయకులు కొట్యాడ రెడ్డి బాబు, సత్యమూర్తి, లక్షణామూర్తి,శినగం రామారావు ,భయ్యా, కోన చందు తదితరులు పాల్గొన్నారు.

# ఉక్కు లో ప్రమాదం

**– ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు .**

**– మంటలను ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది.**



**గాజువాక , మే 23, మేజర్‌న్యూస్:** విశాఖ ఉక్కు కర్మాగారం స్టీల్ మెల్ట్ షాప్ ౦2 లో శుక్రవారం ప్రమాదం సంభవించింది . ఈ ప్రమాదం లో ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు . ఎస్ .ఎం ఎస్ –2 విభాగం లో మెషిన్ –2 లో హైడ్రాలిక్ ఆయిల్ లీక్ కావడం తో ఒక్కసారిగా మంటలు ఎగిసి పడ్డాయి . ఉక్కు అగ్నిమాపక సిబ్బంది హుటా హు టి నా సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు . ఈ ప్రమాదం లో ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదు . ఉక్కు అధికారులు పరిస్థితిని సమీక్షించి ఉక్కు ఉత్పత్తికి ఎలాంటి అంతరాయం కలుగకుండా చర్యలు చేపట్టారు

# గొలుసులు స్నాచింగ్ చేస్తున్న నేరస్తుడు అరెస్ట్

**దువ్వాడ, మే 23, మేజర్‌న్యూస్:** రోడ్డుపై నడిచి వెళ్తున్న మరియు వాహనాలపై వెళ్తున్న మహిళల లోనుంచి బంగారు వస్తువులు తెంపుకొని పోతున్న నేరస్థుడు నార్త్ రాజేష్ ను దువ్వాడ పోలీసులు అరెస్టు చేశారు. అతని వద్ద నుంచి దొంగిలించబడిన బంగారు నగలను స్వాధీనం చేసుకున్నారు. సైమన్ నగర్ లోని అపార్ట్ మెంట్ లో భర్త పిల్లలతో నివాసం ఉంటున్న గృహిణి ఏప్రిల్ 21వ తారీకు సాయంత్రం గ్లోరియా ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద వాకింగ్ చేస్తుండగా అదే సమయంలో వెనుక నుంచి ఎవరో గుర్తు తెలియని వ్యక్తి



మోటార్ సైకిల్ పైన వచ్చి ఆమె మెడలో పుస్తెలతాడు తెంపుకు పోయినట్లు, ఆమె DIAL 112 ఫోన్ చేసి సదరు దొంగని పట్టుకొని, ఆమె బంగారు గొలుసు రికవరీ చేసి అప్పగించాలని అదే రోజు రాత్రి 8 గంటలకు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అంతట దువ్వాడ క్రైమ్ పోలీస్ స్టేషన్ వారు సదరు పిర్యాదు పై క్రైమ్ నెంబర్: 164/2025 u/s 304(2) BNS గా కేసు నమోదు చేయడమైనది. తదుపరి కేసు నమోదు చేసిన తరువాత, సిటీ పోలీస్ కమిషనర్ మరియు డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (క్రైమ్స్) ఆదేశాల మేరకు ఏసిపి క్రైమ్స్ జోన్ –2, డి.లక్ష్మణ్ రావు పర్యవేక్షణలో సౌత్ సబ్ డివిజన్ క్రైమ్ ఇన్స్పెక్టర్ కె. శ్రీనివాస రావు, దువ్వాడ క్రైమ్ ఎస్.ఐ జి.విలియమ్స్ ఆధ్వర్యంలో స్పెషల్ టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగింది. సదరు క్రైమ్ టీం, తమ దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరాలు, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయి గురించి పూర్తి వివరాలు సేకరించి, శుక్రవారం ఉదయం 11.30 గం.లకి మంగలపాలెం జంక్షన్, దువ్వాడ రోడ్, రైల్వే స్టేషన్ వైపు వద్ద ముద్దాయిని దువ్వాడ క్రైమ్ పోలీస్ అరెస్టు చేసి రిమాండ్ కి పంపడం జరిగింది. ముద్దాయి పేరు వివరాలు నారు రాజేష్ తండ్రి తులసిరావు, వయస్సు 25 సం.లు, యాదవ కులం నెంబర్ :0–287, సప్పానీది బైరిపురం, కవిటి మండలం, శ్రీకాకుళం జిల్లా, 3: 5795 6854 3798. ఈ కేసు లో పోయిన 03 తులాలు బంగారు గొలుసు మరియు గాజువాక కేసు సంబంధించి 2 3/4 తులాల బంగారు గొలుసును, హోండా షైన్ మోటార్ సైకిల్ (AP 31BX 6779) ని పోలీసులు స్వాధీనం చేసుకోవడమైనది. (మొత్తం 53/4 తులాలు). సదరు ముద్దాయి అయిన రాజేష్ పై గతంలో 02 స్నాచింగ్ కేసులు ఇచ్చాపురం టౌన్ పోలీస్ స్టేషన్ లోను, 07 క్రిమినల్ కేసు కవిటి పోలీస్ స్టేషన్ లో నమోదు అయినట్లు పోలీసులు తెలిపారు.

విశాఖ ప్రజలకు విజ్ఞప్తి:– యావన్మంది ప్రజానీకానికి పోలీస్ వారి విజ్ఞప్తి ఏమనగా, ఒంటరిగా వెళ్తున్న మహిళలు మరియు ఇంటి నుండి బయటకి వచ్చే మహిళలు రోడ్ పై నడిచేటప్పుడు ప్రయాణం చేసినప్పుడు తమ యొక్క బంగారు గొలుసులు విషయం లో జాగ్రత్త వహించాలి అని, బయట కి వెళ్ళేటప్పుడు మీ యొక్క మేడలో వస్తువులు స్నాచింగ్ అవ్వకుండా చిరకొంగు లేదా చున్ని కప్పుకొని మీ యొక్క వెలువైన బంగారు గొలుసులు దొంగతనం కాకుండా జాగ్రత్త గా వుంచుకోవాలని పోలీస్ వారి విజ్ఞప్తి లేనిచో స్నాచింగ్ జరిగే అవకాశం వుంటుంది.

# దేవన్ రెడ్డి ని కలిసిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు



**గాజువాక , మే 23, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 87 వార్డు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు శుక్రవారం గాజువాక వైఎస్ఆర్సిపి నియోజకవర్గ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా 87వ వార్డు సీనియర్ నాయకులు మాట్లాడుతూ వార్డులో పార్టీ కోసం శ్రమించిన వ్యక్తులను గుర్తించి వార్డు కమిటీలు వేసి సరైన ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. దీనిపై గాజువాక ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం అనునిత్యం కష్టపడిన ప్రతి ఒక్కరిని పార్టీ గుర్తుంచుకొని ముందుకు సాగుతుందని, త్వరలోనే వార్డు కమిటీలు ఏర్పాటు చేస్తానని తెలియజేశారు. వైఎస్ఆర్సిపి జిల్లా కార్యదర్శి జిల్లా ప్రగడ వేణుబాబు, సీనియర్ నాయకులు ఇల్లపు రాము, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి దుగ్గపు దానప్పలు, జగన్ సేవాదళ్ అధ్యక్షులు బోండా గోవిందరాజులు,మార్పు శేషు, కర్రి నాగేశ్వరరావు, డబ్బాలు సత్తిబాబు, గుంట శ్రీను, ప్రగడ రాము, మార్పు గోవింద, రాంబిల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఈ 24, 25 తేదీ లలో తిరిగి సేంద్రియ మామిడి పండ్ల మేళా

**– విశాలాక్షి నగర్ బీవీకే కళాశాలలోనే**

**విశాఖపట్నం, మే 23, మేజర్‌న్యూస్:** ఈ నెల 24, 25 తేదీ లలో సేంద్రియ మామిడి పండ్ల మేళా ను మరో సారి విశాఖపట్నం విశాలాక్షీ నగర్ లోని బివికె కళాశాలలో నిర్వహించనున్నట్టు గో ఆధారిత ప్రకృతి ఆధారిత రైతుల సంఘం కార్యదర్శి చవ్వాకుల అశోక్ తెలిపారు. గత వారం రెండు రోజుల పాటు విశాలాక్షి నగర్ బీవీకే లో



నిర్వహించిన మేళా నగరవాసులు సహకారంతో విజయవంతం అయ్యిందని పేర్కొన్నారు. ఇంత జయప్రదంగా ఆరోగ్యకరమైన మామిడి పండ్ల మేళాకు సహకారం అందించిన వారిందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. విశాఖలో ఈ శని, ఆదివారాల్లో కూడా మేళాను ఏర్పాటు చేశామని తెలిపారు . అరుదైన మామిడి రకాలు ఈ మేళాలో అందుబాటులో ఉన్నాయని ఇవన్నీ రసాయనాలు లేకుండా సేంద్రియంగా పండించినవని తెలిపారు. మన దేశంలో అనేక రకాల దేశీయ మామిడి కాయలు ఉన్నాయని వాటిని కాపాడుకోవడం మన బాధ్యత అని విశాఖ వాసులు వాటిని బాగా ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. పంచదార కలిశాలు, పందూరి మామిడి, కొత్తపల్లి కొబ్బరి, స్వాగతం, అమృతం, పాపారాజు గోవా, నాగులపల్లి ఇరసాలు, హైదర్ సాయిబు, జహంగీర్, పెద్ద రసాలు, చిన్న రసాలు, బంగినపల్లి, సువర్ణ రేఖ కొబ్బరి అంటు, ముంత మామిడి ,సన్నాకులు, దొండకాయ , ఇమామ్ పసంద్ తదితర రకాలు ఈ మేళాలో అమ్మకానికి అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ మేళా కు వచ్చే వారు గుడ్డ సంచులు, గోగు నార సంచులు తీసుకుని రావాల్సిందిగా కోరుతున్నామన్నారు . శనివారం ఉదయం 9 గంటలకు ప్రారంభమయ్యే మేళ ఆదివారం రాత్రి వరకు కొనసాగుతుందని తెలిపారు.

# 25న కళాకారుల సమావేశం

**ఆమదాలవలస, మే 23, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస నియోజకవర్గ కళాకారుల సమావేశం ఆదివారం ఉదయం 9 గంటలకు స్థానిక లక్ష్మీ నగర్ పాఠశాల ఆవరణలో నిర్వహించినట్లు ఆ సంఘ అధ్యక్ష కార్యదర్శులు టేకి త్రినాధరావు, బొడ్డేపల్లి జనార్దన్ రావులు తెలిపారు. కళాకారులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించి పరిష్కారం దిశగా ప్రభుత్వానికి నివేదించనున్నట్లు వివరించారు. అలాగే పేద కళాకారులకు ప్రభుత్వ పథకాలు దించేందుకు వీలుగా గుర్తింపు కార్డులు, ఆర్థిక సహాయం అందించేందుకు వీలుగా చర్చించనున్నారు. కళాకారుల సంక్షేమ సంఘం భవిష్యత్తు కార్యాచరణ పై కీలక తీర్మానాలు చేయనున్నట్లు వారు వివరించారు. నూతన కార్యవర్గ నిర్మాణం చేపట్టనున్నామన్నారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని కళాకారుల సంక్షేమ సంఘం ప్రతినిధులతో పాటు కళాకారులు హాజరుకా వాలని కోరారు.

## నారీశక్తి పథకం కింద డ్వాక్రా మహిళలకు రుణాలు



**రామభద్రపురం, మే 23, మేజర్‌న్యూస్:** డ్వాక్రా మహిళలకు నారీ శక్తి పథకం కింద కొత్తగా రుణాలు మంజూరు చేస్తున్నామని వెలుగు ఏపీఎం అన్నపూర్ణ తెలిపారు. మండల వెలుగు కార్యాలయంలో శుక్రవారం ఆమె విలేఖర్లతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఉద్దేశ్యంతో ఈ పథకం రూపొందించిందని తెలిపారు. దీని కోసం మండలంలో 54 మంది డ్వాక్రా మహిళలను గుర్తించామని, వీరికి బ్యాంకర్ల ద్వారా రుణాలు మంజూరు చేయనున్నామని తెలిపారు. గ్రూపులతో సంబంధం లేకుండా వ్యక్తిగతంగా వ హిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ఈ పథకం ఉద్దేశమన్నారు. మైక్రో క్రెడిట్ ప్లాన్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. దీనిని డ్వాక్రా మహిళలు సద్వి నియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని కోరారు.

## పెండింగ్ డీఏలు తక్షణమే విడుదల చేయాలి

### : ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు బొప్పే రవికుమార్



**రామభద్రపురం, మే 23, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ ఉద్యోగుల ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పెండింగ్ డీఏలు తక్షణమే విడుదల చేయాలని ఏపీటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు బొప్పే రవికుమార్ డిమాండ్ చేశారు. మండల ఏపీటీఎఫ్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ యుపీ స్కూల్లో తెలుగు, హిందీ పండిట్లు నియామకం చేపట్టక పోవడంతో తెలుగుపై విద్యార్థులు పట్టుకోల్పోతున్నారని, దీనివలన పిల్లలకు ఎంతో అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించి పాఠశాలలో తెలుగు, హిందీ పోస్టులు భర్తీ చేయాలని కోరారు. అలాగే ఎసీటీ పోస్టులు మ్యాన్యువల్ కౌన్సిలింగ్లో నిర్వహించాలని, ఎక్కువ మంది ఉపాధ్యాయులు కూడా దీనినే కోరుకు ంటున్నారని తెలిపారు. ఈ విషయమై గతంలో యూనియన్లతో చర్చల్లో ఆమోదం తెలిపిన మేరకు ఈ మ్యాన్యువల్ కౌన్సిలింగ్ జరపాలని కోరారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ యూ నియన్ నాయకులు కర్రి శ్రీనివాసరావు కూడా పాల్గొన్నారు.

## అదుపు తప్పిన కారు - ప్రయాణీకులు సురక్షితం



**బొబ్బిలి, మే 23, మేజర్‌న్యూస్:** బొబ్బిలి గ్రోత్ సెంటర్ సమీపంలో కారు అదుపుతప్పి విద్యుత్ స్తంభాన్ని ఢీ కొన్న సంఘటన శుక్రవారం జరిగింది. ఈ మేరకు విద్యుత్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర నాయకులు బలగ సాయి కృష్ణ తన కుమార్తె వివాహ కార్యక్రమాల నిమిత్తం ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి గ్రోత్ సెంటర్ వద్ద ఆర్టీఓ కార్యాలయం ఎదురుగా ఉన్న కాలువలోకి దూసుకెళ్లింది. అక్కడి విద్యుత్ స్తంభాన్ని ఢీకొని డ్రైనేజీలో ఒరిగిపోయింది. విజయనగరం వైపు నుంచి బొబ్బిలి వస్తున్న ఈ కారులో ప్రయాణిస్తున్న సాయి కృష్ణ తో సహా ఉన్న నలుగురు క్షేమంగా బయటపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న సీఐ కే సతీష్ కుమార్ తన సిబ్బందిని ఘటనా స్థలానికి పంపించారు. ప్రయాణికుల స్థితిగతులపై ఆరా తీశారు.

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో

## ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, మే 23, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలో ఉన్న సమస్యల పరిష్కారానికి ప్రజాదర్బార్ నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) తెలిపారు. ఈ మేరకు కోటలో శు క్రవారం నిర్వహించిన ప్రజా దర్బార్ లో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. బొబ్బిలి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గౌరవ ఎమ్మెల్యే శ్రీ ఆర్.వి.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) ప్రజాదర్బార్ నిర్వహించారు. అనంతరం పంచాయితీరాజ్ శాఖ డిఇ. అప్పారావు తో నియోజకవర్గ పనులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం, పట్టణం మరియు పలు మండలాలు నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే గారు దృష్టికి తీసుకురాగా, సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు శ్రీ గెంబలి శ్రీనివాసరావు మరియు పలువురు కౌన్సిలర్లు ఎమ్మెల్యే బేబినాయన ని కలిసి తమ వార్డులకు సంబంధించిన సమస్యలపై చర్చించారు.

## కాలువలో ఉన్న పూడికలను తక్షణమే తీయించాలి

### : మున్సిపల్ కమిషనర్ రామలక్ష్మి



**బొబ్బిలి, మే 23, మేజర్‌న్యూస్:** ఇటీవల కురుస్తున్న వర్షాలతో కాలువలో పూడికలను తక్షణమే తీయించాలని మున్సిపల్ కమిషనర్ ఎల్. రామలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, పర్యావరణ ఇంజనీరు, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీ తో మార్కెట్ మెయిన్ రోడ్డు, దేవాంగుల వీధి, ఓంశాంతి బిల్డింగ్ ఏరియా, మేదరబంద జంక్షన్ ఏరియాలలో పర్యటించారు. అనంతరం మార్కెట్ ఏరియా, దేవాంగుల వీధి ఏరియాలలో జరుగుతున్న పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. మేదర బంధ జంక్షన్ వద్ద జరుగుతున్న సిల్టు తీయు పనులను పరిశీలించి వారికి సూచనలు జారీ చేశారు. వర్షాలు పడుతున్నందున కాలువలలో నీరు నిలిచిపోకుండా చూడాలని ఎప్పటికప్పుడు డ్రెయిన్ బ్లాకులను గుర్తించి క్లియర్ చేయించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశించారు.

## సచివాలయాలను ఆకస్మికసందర్శన చేసిన మండల ప్రత్యేక అధికారి



**సీతానగరం, మే 23, మేజర్ న్యూస్:** మండలంలోని పెదబోగిలి, చినబోగిలి గ్రామ సచివాలయాలను మండల ప్రత్యేక అధికారి ఐ రాజేశ్వరి శుక్రవారం నాడు ఆకస్మిక తనిఖీలుచేశారు. రేషన్ కార్డుల నమోదుకు గూర్చి ఆరాతీశారు. సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువ కావడంలో ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. యోగాంధ్ర గూర్చి అడిగి తెలుసుకున్నారు. గృహ నిర్మాణాలు సచివాలయాలపరిధిలో త్వరితగతిన జరిగేలా చూడాలన్నారు. చెత్త సంపద కేంద్రాలను బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రసాద్ డిప్యూటీ ఎంపీడీవో కుమార్ వర్మ , కార్యదర్శులు, ఆయా సచివాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 10 నాటికి గృహ నిర్మాణాలు సిద్ధం కావాలి

### గృహ నిర్మాణ సంస్థ జీఎం వెంకటరమణ




**సీతానగరం/పార్వతీపురం, మే 23 మేజర్ న్యూస్ :** పేదల కొరకు నిర్మించే గృహాలన్ని జూన్ 10వ తేదీ నాటికి సిద్ధం చేయాలని గృహ నిర్మాణ సంస్థ జీఎం మరియు మూడు జిల్లాల హౌసింగ్ ప్రత్యేక అధికారి వెంకట రమణ ఇంజినీర్లను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో హౌసింగ్ ఇంజినీరింగ్ అధికారులతో శుక్రవారం ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 10 నాటికి రాష్ట్రవ్యాప్తంగా మూడు లక్షల గృహాలను సిద్ధం చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి దీనిపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారని, కావున దీనిపై ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు. గృహ నిర్మాణాలకు అవసరమైన ఇసుక, సిమెంట్, స్టీల్, ఇతర సామాగ్రికి కొరత లేదని, అలాగే నీటి సౌలభ్యం లేకపోతే వాటిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అలాగే లబ్ధిదారులను ఉత్తేజపరచి ముందుకు వచ్చేలా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. గృహ నిర్మాణాల బిల్లులు కూడా ఎప్పటికప్పుడు చెల్లింపులు జరుగుతున్నాయని, ఇటువంటి తరుణంలో గృహ నిర్మాణాలు మరింత వేగవంతం చేయాలని వివరించారు. ఎట్టి పరిస్థితుల్లో వచ్చే నెల 10 నాటికి పూర్తి కావాల్సిందేనని తేల్చి చెప్పారు. ఈ సమావేశంలో కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ మరియు హౌసింగ్ పీడీ డా.పి.ధర్మచంద్రా రెడ్డి, ఇంజినీరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో ఆరోగ్య ప్రయోజనాలెన్నో



**సీతానగరం/పార్వతీపురం ,మే23 మేజర్ న్యూస్:** ప్రస్తుత జీవన విధానంలో యోగా ను ప్రతీ ఒక్కరూ దినచర్యలో భాగంగా అలవాటు చేసుకోవాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు అన్నారు. యోగాంధ్ర మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా అడ్డాపుశీల గ్రామంలో శుక్రవారం యోగా సెషన్ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగింది. డిఎంహెచ్ఓ, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులతో కలిపి యోగాసనాలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ జగన్మోహన్ శీర్షాసనం వేసి అబ్బుర పర్చారు. అనంతరం యోగా ప్రయోజనాలపై డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ యోగా తో శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుందని, రోగనిరోధక వ్యవస్థ బలపడి పలు రోగాలకు గురికాకుండా చేస్తుందని, మానసిక ఒత్తిడిని తగ్గిస్తుందని ప్రస్తుత జీవన విధానంలో యోగా ఆవశ్యకత చాలా ఉందని ప్రతీ ఒక్కరూ యోగా ను దినచర్యలో భాగంగా అలవాటు చేసుకోవాలని, వయస్సుకు, సౌష్టవానికి తగ్గట్టుగా చేయాల్సిన ఆసనాలు యోగా శిక్షకుల వద్ద అభ్యాసన అవసరం తెలిపారు. రేపటి నుండి శిక్షణా కార్యక్రమాలు ప్రారంభమవుతున్నాయారు. జిల్లా వ్యాప్తంగా జూన్ 21 వరకు ప్రస్తుతం కొనసాగుతున్న యోగాంధ్ర అవగాహన కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతులుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు, వైద్యాధికారి డాక్టర్ ఎంఎన్.కె తిరుమల ప్రసాద్, సూపర్వైజర్ శ్రీరాములు నాయుడు, జయ గౌడ్, నాగమ్మ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్రకార్యక్రమాల నిర్వహణపై ఎంపీడీవో సమావేశం



**సీతానగరం, మే 23, మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 21 నుంచి జూన్ 21వరకు ప్రతి రోజూ యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహించేలా ప్రణాళికను సిద్ధం చేసినట్లు ఎంపిడిఓ ఎం ఎల్ ఎన్ ప్రసాద్ తెలిపారు. దీనిపై సమావేశాన్ని శుక్రవారం నాడు ఎంపీడీవో ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల, సచివాలయము స్థాయిలో కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రతి రోజూ యోగాంధ్ర కార్యక్రమాలు జరిగేలా ప్రణాళికను సిద్ధం చేశామని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా కార్యక్రమాలకు రూపకల్పన చేశామని అన్నారు. దీనికి సంబంధించి కమిటీలను కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఉత్తమ యోగా పాట, ఉత్తమ యోగా పెయింటింగ్, ఉత్తమ యోగా వ్యాసంపై వివిధ పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. యోగాలో ప్రజలందరూ భాగస్వాములు అయ్యేలా మాస్టర్ ట్రైనీలతో శిక్షణ ఇవ్వనున్నామని, ఇందులో రైతులు, వైద్య ఆరోగ్యం, ఐసీడీఎస్ తదితర శాఖల సమన్వయంతో జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈసమావేశంలో ఇన్చార్జి తహశీల్దార్ ఉమామహేశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో కుమార్ వర్మ, వైద్యాధికారి డాక్టర్ ఉషారాణి, వెలుగు ఏపీఎం శ్రీరాములునాయుడు, ఉపాధి హామీ పథకం ఏపీవో బాలకృష్ణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ పూర్ణిమా, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## త్వరగా గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలి



**పార్వతీపురం, మే 23 మేజర్ న్యూస్ :** పేదల కలను నిజం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా గృహ నిర్మాణాలు చేపడుతున్నామని, కావున వీలైనంత త్వరగా గృహ నిర్మాణాలు పూర్తి చేసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ జీఎం వెంకటరమణ లబ్ధిదారులకు సలహా ఇచ్చారు. రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ జీఎం మరియు మూడు జిల్లాల హౌసింగ్ ప్రత్యేక అధికారి పార్వతీపురం మండలంలోని నరిసిపురం లే-ఔట్ ను హౌసింగ్ పీడీ డా. పి.ధర్మచంద్రారెడ్డితో కలిసి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడి లబ్దిదారులతో కాసేపు ముచ్చటించారు. గృహ నిర్మాణాలు త్వరగా పూర్తిచేసుకునేలా తగు సూచనలు ఇచ్చారు. మీ కోసమే ప్రభుత్వం వీటిని నిర్మిస్తుందని, త్వరగా నిర్మించుకొని గృహ ప్రవేశాలు చేయాలని అన్నారు. రాష్ట్రంలో 3 లక్షల గృహ నిర్మాణాలు జూన్ 10 వ తేదీలోగా పూర్తిచేసేలా అధికారులను ఆదేశించామని, ఆ దిశగా లబ్ధిదారులు సహకరించాలని ఆయన కోరారు. ఈ పర్యటనలో కెఆర్ఆర్సీ ప్రత్యేక ఉప కలెక్టర్ మరియు హౌసింగ్ పీడీ డా.పి.ధర్మచంద్రారెడ్డి, ఇతర అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# నోట్లో చక్కెర..! కడుపులో కత్తెర..!!

- శత్రుశిబిరాల్లా టీడీపీ, జనసేన నేతలు
- జనసేన నియోజకవర్గాలపై తమ్ముళ్లు నజర్
- అప్రమత్తమవుతున్న గ్లాసుపార్టీ ఎమ్మెల్యేలు
- "పొత్తు" పెటాకులేనంటున్న విశ్లేషకులు



**విజయనగరం బ్యూరో, మే 23, మేజర్న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా తెదేపా, జనసేన పార్టీల మధ్య రసవత్తరమైన రాజకీయం నడుస్తోంది. ఈరెండు పార్టీలు బయటకు కలివిడిగా ఉన్నట్టు కనిపిస్తూనే, మిత్రపక్షంనుంచి భవిష్యత్తులో రాజకీయదాడి జరిగితే సమర్థంగా తిప్పికొట్టడంతోపాటు, దాన్ని శత్రుపక్షంగా పరిగణించి ప్రతీకారదాడులతో ఉక్కిరిబిక్కిరి చేసి, వైరి శిబిరాన్ని బలహీనపరచడం ద్వారా రాజకీయ అస్థిత్వాన్ని సుస్థిరం చేసుకునేందుకు ఉన్నతస్థాయిలో వ్యూహ ప్రతివ్యూహాలు రూపొందుతున్నట్టు వస్తున్న వార్తలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో మిత్రపక్షాల నేతలమధ్య పరస్పరం కవ్వింపుచర్యలు, తరచూ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, ఆయా పార్టీలపెద్దల జోక్యం చేసుకొని, ఇరు శిబిరాలతో చర్చలు జరిపి సాధారణ పరిస్థితులు తీసుకొస్తున్నప్పటికీ, గంటలైనా గడవకముందే వ్యవహారం మళ్లీ మొదటికే రావడం అధినేతలిద్దరికీ తలనొప్పిగా మారిందన్న గుసగుసలు ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి.

గతేడాది జరిగిన సార్వత్రిక యుద్ధంలో కూటమి భాగస్వామ్యపార్టీలైన టీడీపీ 135 స్థానాల్లో జయభేరి మోగించగా, జనసేన పోటీచేసిన 21స్థానాల్లోనూ విజయం సాధించి నూరుశాతం స్ట్రైక్ రేటుతో సంచలనం సృష్టించింది. ఇక, బీజేపీ తొలిసారిగా 8స్థానాల్లో గెలిచి ఉనికిని చాటుకుంది. 2019 ఎన్నికల్లో 151స్థానాల్లో విజయదుందిభి మోగించిన వైసీపీ, మొన్నటి ఎన్నికల్లో 11 స్థానాలకు పరిమితమై ప్రతిపక్ష హోదాను కూడా దక్కించుకోలేకపోయింది. ప్రభుత్వం ఏర్పడ్డ ఆర్నెల్లువరకు కూటమి పార్టీల్లో, ముఖ్యంగా టీడీపీ, జనసేన మధ్య ఎటువంటి అలజడులు లేనప్పటికీ, జనసేన ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో రెండుపార్టీలమధ్య లుకలుకలు మెల్లమెల్లగా బయటపడుతున్నాయి. టీడీపీకి కంచుకోటగా ఉన్న నియోజకవర్గాలను పొత్తుధర్మంలో భాగంగా జనసేనకు కేటాయించడంపై మొదట్లో కొంత కినుక వహించినప్పటికీ, అధిష్ఠానం సర్దిచెప్పడంతో సర్దుకుపోయిన తెలుగుతమ్ముళ్లు, ఆయాచోట్ల ఎన్నికల అనంతరం రాజకీయ ముఖచిత్రం మారుతున్న నేపథ్యంలో అసంతృప్తి బావుటాను బాహాటంగానే ఎగురవేస్తున్నారు. స్థానిక జనసేన ఎమ్మెల్యేతో పొసగక, నామినేటెడ్ పదవులు సైతం ఆపార్టీకే ఎక్కువగా లభించడం, ఈక్రమంలో పార్టీ బలోపేతమవడం వంటి పరిణామాలు ఆయాచోట్ల టీడీపీ నేతలకు మింగుడుపడడంలేదు. ఇది సహజ పరిణామం కూడా. ఐతే, కొన్ని నియోజకవర్గాల్లో జనసేన ఎమ్మెల్యే, స్థానిక టీడీపీ నేతలకు మధ్య మంచి వాతావరణం ఉన్నప్పటికీ, జనసేన శ్రేణులు మాత్రం టీడీపీ కేడర్ను ఖాతరు చేయకపోవడంతో ఇరుపార్టీల మధ్య అగాధాన్ని సృష్టిస్తోంది. ఆయపార్టీల పెద్దలు జోక్యంతో సద్దుమనిగినట్టు కనిపిస్తూనే నివురుగప్పిన నిప్పులా రాజుకుంటూనే ఉంది. ఈనేపథ్యంలో ఆయా నియోజకవర్గాల్లో మిత్రపక్షాలు శత్రుశిబిరాలుగా మారిపోయి నువ్వానేనా స్థాయికి చేరుకొని కవ్వింపు చర్యలతో యుద్ధానికి కాలుదువ్వుతూనే మరోవైపు, పరస్పరం పొలిటికల్ క్షిపణులను ప్రయోగించుకుంటూ రాజకీయ రణవాతావరణాన్ని సృష్టిస్తున్నాయి. జనసేన మంత్రులున్నచోట పరిస్థితి మరీ చెయ్యిదాటుతోంది. తమ రాజకీయ భవిష్యత్తుతో ముడిపడి ఉన్నందున టీడీపీ నేతలు, శ్రేణులు విజయమో వీరస్వర్గమో అన్నట్టుగా ఆయా నియోజకవర్గాల్లో జనసేనతో కటీఫ్ దిశగా అడుగులు వేస్తున్నారు. రెండు మూడుచోట్ల తప్పితే మిగిలిన నియోజకవర్గాల్లో పరిస్థితి రోజురోజుకూ అదుపు తప్పుతుండడంతో సముదాయించలేక, సయోధ్య కుదిర్చే వాతావరణంలేక, తెదేపా అగ్ర నాయకత్వం గుంభనంగా ఉంది. ఇలాఉండగా, టీడీపీ ఏరూపంలోనైనా దొంగదెబ్బ తీసే ప్రమాదముందని ఎక్కువగా ఆలోచిస్తున్న జనసేన శ్రేణులు, అటువంటి పరిస్థితి ఉత్పన్నమైతే దెబ్బకు దెబ్బ తీసే వ్యూహానికి పదునుపెడుతున్నారని పొలిటికల్ గ్రౌండ్లో టాక్ మొదలైంది. తమ నియోజకవర్గాల్లో రాజకీయ కల్లోలం సృష్టించి, జనసేనకు నష్టం కలిగించే చర్యలకు పాల్పడితే, అంతకుమించిన ప్రతిచర్యకు జనసేన నాయకత్వం సిద్ధమవుతున్నట్టు విశ్లేషకులు భావిస్తున్నారు. తమకున్న 21 నియోజకవర్గాల్లో ఎక్కడ ఏవిధంగా ఇబ్బంది కలిగించాలని చూసినా, కూటమి ముక్కలైనా సరే, తెదేపాకున్న 135 నియోజకవర్గాల్లో జనసైనికులద్వారా అంతకుమించిన ప్రతీకార చర్యలుండేలా యాక్షన్ ప్లాన్ రూపొందిస్తున్నట్టు రాజకీయ నిఘావర్గాలు అనుమానిస్తున్నాయి. రాష్ట్రంలో ఇటీవల కొన్ని స్థానిక సంస్థల్లో జరిగిన అవిశ్వాసం, ఎన్నికల ప్రక్రియ టీడీపీ, జనసేన మధ్య లుకలుకలకు వేదికగా మారిన విషయం ప్రస్తావనార్హం. ఇలాఉంటే, జనసేనాపతి పవన్ కల్యాణ్ త్వరలో జిల్లాల పర్యటనల ఆలోచన వెనుక ఈ "ముందు జాగ్రత్త" వ్యూహం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అంతేకాకుండా, జనంతో జనసేనాని మాటామంతి కార్యక్రమం కూడా పార్టీని క్షేత్రస్థాయిలో విస్తృత పరిచే ఎత్తుగడగా పరిశీలకులు అంచనా వేస్తున్నారు. ఐతే, ఇటువంటిదేదో ఉంటుందని ముందునుంచే ఊహిస్తున్న తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు, ఎటువంటి అస్త్రాలనైనా మధ్యలోనే అడ్డుకొని నిర్వీర్యం చేసేలా తగిన విరుగుడు తంత్రాలను సిద్ధంచేసుకొంటూనే అనుక్షణం అప్రమత్తంగా ఉంటున్నారు. ప్రస్తుత రెండు మిత్రపక్షాలు వచ్చే ఏడాది జరిగే స్థానిక సంస్థల ఎన్నికల సమయానికి శత్రుశిబిరాలుగా మారే సంకేతాలను కొట్టిపారేయలేమని పొలిటికల్ పంచాంగకర్తలు చెబుతున్నారు. స్థానిక ఎన్నికల ద్వారా, ఇప్పటివరకు సంస్థాగత నిర్మాణంలేక క్షేత్రస్థాయిలో ఎదుగుబొదుగులేని దుస్థితిలో ఉన్న పార్టీని, కొంత మెరుగుపరచుకొని టీడీపీకి పక్కలో బల్లెంలా మారాలని జనసేన యోచిస్తుండగా, ఆ ఎన్నికల్లో విజయకేతనం ఎగురవేయడం ద్వారా వైసీపీతోపాటు, జనసేనకు కూడా తమపార్టీ సత్తా తెలిసొచ్చేలా చేయాలని టీడీపీ నేతలు పథకరచన చేస్తున్నారు. గమ్మత్తేమంటే, బీజేపీ ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో రాజకీయ వాతావరణం ప్రశాంతంగా ఉంది. కూటమిలోని టీడీపీ, జనసేన ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో ఉన్నట్టుగా అక్కడ ఎటువైపు నుంచి ఎటువంటి అలకలు, అల్లర్లు, అలజడులు లేవు. ఏదేమైనప్పటికీ, నోట్లో చక్కెర-కడుపులో కత్తెర సామెత చందంగా ఉన్న టీడీపీ, జనసేన పార్టీల తీరును పొలిటికల్ ఎనలిస్టులు ఆసక్తిగా గమనిస్తున్నారు. సాధారణ ప్రజలు మాత్రం "తమలపాకుతో నువ్వొకటంటే, తలుపుచెక్కతో నే రెండంటా" సామెతను గుర్తుచేసుకుంటున్నారు.

## కీర్తిచక్ర అవార్డు గ్రహీతకు కేంద్ర మంత్రి రామ్మోహన్ అభినందనలు



**శ్రీకాకుళం, మే 23, మేజర్‌న్యూస్:** దిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో గురువారం నిర్వహించిన గ్యాలంట్రీ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము దేశ రక్షణలో అపార ధైర్య సాహసాలు ప్రదర్శించిన జవాన్లు మరియు వారి కుటుంబాలకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం నగిరిపెంటకు చెందిన ఆర్మీ మేజర్ మళ్ల రామ్‌గోపాలనాయుడు కీర్తిచక్ర పురస్కారం అందుకున్న సందర్భంగా కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యక్తిగతంగా ఆయనను కలిసి అభినందించారు. తన ప్రాణాలను పణంగా పెట్టి ఉగ్రవాదులను ధైర్యంగా ఎదుర్కొని పోరాడిన రామ్‌గోపాలనాయుడు దేశం గర్వించదగ్గ సైనికుడని కొనియాడారు.దేశ రక్షణ వ్యవస్థలో రెండవ అత్యున్నత గ్యాలంట్రీ అవార్డు అయిన కీర్తిచక్రకి ఎంపికైన తొలి తెలుగువాడిగా మేజర్ రామ్‌గోపాలనాయుడు చరిత్రలో నిలిచారని మంత్రి అన్నారు. ఆయన చూపిన పోరాట పటిమ, దేశ భక్తి యువతకి మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. శ్రీకాకుళం జిల్లాకు గర్వకారణంగా నిలిచిన మేజర్ రామ్‌గోపాలనాయుడు వంటి వీర సైనికులని ఆదర్శంగా తీసుకొని యువత దేశ సేవలో పాల్గొనాలని మంత్రి రామ్మోహన్ నాయుడు సూచించారు.

## ఎండి యు ఆపరేటర్లకు న్యాయం చేయాలి



**మెలియాపుట్టి, మే 23, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎం డి యు వాహనాల ఆపరేటర్ల వ్యవస్థను రద్దుచేసి ఎండీయూ ఆపరేటర్లకు ప్రభుత్వం తీవ్రం అన్యాయం చేసిందని మెలియాపుట్టి మండల ఎం డి యు ఆపరేటర్ సంఘం ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం మెలియాపుట్టి డిప్యూటీ తాసిల్దార్ డి రాముకు వారు తమ సమస్యలను పరిష్కరించి తమకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు . మెలియాపుట్టి ఎండీయూ ఆపరేటర్ల సంఘం మండల శాఖ అధ్యక్షుడు తుంగాను కుమార్ మాట్లాడుతూ పౌరసరఫరాల శాఖ పరిధిలో ప్రజలకు నేరుగా బియ్యం అందించేందుకు వాహనాలు ఎంతగానో దోహదపడుతున్నాయని, వేలాది మంది ఆపరేటర్లు ఇదే ఉపాధిగా అనేక సందర్భాల్లో ఉద్యోగ అవకాశాలు వచ్చినప్పటికీ వదులుకొని మరివాహనాల ద్వారా ప్రజలకు రేషన్ సరుకులు అందించామన్నారు.నేడు ప్రభుత్వం ఈ పథకం కొనసాగింపు నిలిపివేస్తే మేము మా కుటుంబాలు రోడ్డున పడతామన్నారు. ఎం డి యు వ్యవస్థలో లోపాలు ఉంటే ప్రభుత్వం పర్యవేక్షణ కఠినం చేసి మరింతగా పరిశీలించాలని తద్వారా లోపాలు సరిచేయాలని, ఆ విధంగా కాకుండా ఉన్న వ్యవస్థను ప్రజలకు దూరం చేస్తే వచ్చే సమస్యలకు ప్రభుత్వమే సమాధానం చెప్పాల్సి ఉంటుందన్నారు.రాష్ట్రంలో ఎం డి యు వ్యవస్థ ఉన్న అనేక గిరిజన ప్రాంతాల్లో నేటికీ గిరిజనులు దూర ప్రాంతాలకు వెళ్లి రేషన్ తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉందన్నారు. ప్రభుత్వం పునరాలోచించి యధావిధిగా ఎం డి యు ఆపరేటర్ల ద్వారా ప్రజలకు రేషన్ సరుకులు అందించేందుకు ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. ఎండియు ఆపరేటర్ల వ్యవస్థను కొనసాగించి తమ కుటుంబాలను ఆదుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## ఇరిగేషన్ పనులను త్వరగా పూర్తి చేయండి

### -ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్

**ఆమదాలవలస, మే 23, మేజర్‌న్యూస్:**ఆమదాలవలస నియోజవర్గంలో ఇరిగేషన్ పనులను గుర్తించి వెంటనే చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు, సాగునీటి ప్రాజెక్టుల సంఘం అధ్యక్షులకు ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులకు శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ నియోజవర్గంలో ఎక్కడెక్కడ పనులు చేపట్టాలో గుర్తించి వాటిని వెంటనే చేపట్టాలని, రానున్న ఖరీఫ్ సీజన్కు పనులు చేపట్టి సాగునీరుకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా రైతులకు చూడవలసిన బాధ్యత మనపై ఉందని అన్నారు. పనులకు నిధులు ఉన్నాయని వెంటనే పనులు చేపట్టి రైతులకు సకాలంలో నీరు అందించాలని అధికారులకు సూచించారు. ఇరిగేషన్ పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని ఈఈ పొన్నాడ సుధాకర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఈ రవికుమార్, ఏఈ కే రాంబాబు, కింజరాపు దాలయ్య, పి ఆర్ శివాజీ, నాయకులు తమ్మినేని చంద్రశేఖర్, తమ్మినేని విద్యాసాగర్, తమ్మినేని శ్రీనివాసరావు, నీటి సంఘం అధ్యక్షులు సనపల డిల్లేశ్వరరావు, నియోజవర్గంలో ఉన్న నీటి సంఘం అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## డా. గేదెల రవి ను అభినందించిన కేంద్ర మంత్రి రామ్మోహన్..



**శ్రీకాకుళం, మే 23, మేజర్‌న్యూస్:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (IIT) గౌహతీ బయోసైన్సెస్ అండ్ బయోఇంజినీరింగ్ విభాగంలో డా. గేదెల రవి ప్రొఫెసర్ వెంకట దాసు వీరంకి మరియు ప్రొఫెసర్ కన్నన్ పాక్షిరాజన్ సంయుక్త పర్యవేక్షణలో “రోడోటోరుల ముసిలాజినోసా అనే ఓలియేజినస్ ఈస్ట్ ద్వారా లిపిడ్లు, కెరోటినాయిడ్లు మరియు బీటా కెరోటిన్ ఉత్పత్తి”పై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు.

ఈ పరిశోధన పునరుత్పాదక ఇంధన వనరులు మరియు ఆరోగ్యానికి మేలు చేసే సమ్మేళనాల అభివృద్ధికి తోడ్పడే విధంగా ఉంది. పారిశ్రామిక స్థాయిలో తక్కువ ఖర్చుతో బయోప్రాసెసింగ్ విధానాల అభివృద్ధికి ఈ పరిశోధన ఫలితాలు ఎంతో ఉపయోగపడతాయని మంత్రి పేర్కొన్నారు.

సీతంపేట మండలం, పెద్దపల్లంకి వలస అనే గిరిజన ప్రాంతం నుంచి రావడమే కాకుండా, అంతటి ప్రఖ్యాత విద్యాసంస్థలో డాక్టరేట్ పట్టా సాధించడమంటే పట్టుదల, కృషి, సంకల్పం కలయికను సూచిస్తుందని కొనియాడారు. ఈ సందర్భంగా డా. గేదెల రవికి మంత్రివర్యులు తన హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## యోగా మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ

**అనకాపల్లి, మే 23, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని యోగాంధ్ర- 2025 కార్యక్రమంలో భాగంగా 24, 25 తేది లలో వందమంది మాస్టర్ ట్రైనర్లకు యోగా శిక్షణ అందించనున్ననట్లు జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ తెలిపారు. మే 24వ తేది శనివారం ఉదయం 7:00 గంటల నుండి స్థానిక రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తునట్లు తెలిపారు. మే 24, 25 తేదీల్లో శిక్షణ కార్యక్రమం కొనసాగుతుందని, మాస్టర్ ట్రైనర్లు తదుపరి మండలాల్లో షెడ్యూల్ ప్రకారం యోగ కార్యక్రమాలు నిర్వహిస్తారని తెలియజేశారు. ప్రజలందరూ యోగాంధ్ర-2025 కార్యక్రమంలో పాల్గొనాలని, యోగాంధ్ర యాప్ నందు తమ పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## రోడ్డెక్కిన ఆఫ్షోర్ నిర్వాసితులు



**మెలియాపుట్టి, మే 23, మేజర్‌న్యూస్:** మెళియాపుట్టి మండలంలోని రేగులపాడు ఆఫ్ రకు గ్రామాన్నిచ్చిన చీపురుపల్లి నిర్వాసితులు శుక్రవారం రోడ్డెక్కి నిరసన తెలిపారు. అక్కడే నిరాహార దీక్ష చేపట్టారు. పలువురు నిర్వాసితులు మాట్లాడు తూ.. హిరమండలం నిర్వాసితులకు ఇచ్చిన 460 జీఓ ప్రాప్తికి పూర్తిస్థాయి ప్యాకేజీ ఇవ్వాలని కోరా రు. వలస వెళ్లిన 132 మంది నిర్వాసితులకు ప్యాకే జీలు ఇవ్వలేదన్నారు. నిర్వాసితులందరికీ అంత్యో దయ కార్డులు మంజూరు చేయాలని, డీ పట్టా భూ ములకు సొమ్ములు చెల్లించాలని, చెల్లింపుల్లో తేడా లు ఉన్నాయని వాటిని సవరించి ఇళ్లకు పరిహారం చెల్లించాలన్నారు. పలాస మండలం గోపీవల్లభపు రం, టెక్కలిపట్నంలో నిర్వాసితులకు కేటాయించినరేగులపాడు ఆఫ్ షోర్ నిర్వాసితుల ఆందోళన ఇళ్ల స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు చేపట్టినప్పటికీ అక్కడ మౌలిక సదుపాయాలు లేవని, శ్మశాన వాటికలు, ప్రభుత్వ భవనాలు, రోడ్లు, తాగునీటి సదుపాయం లేదని అన్నారు. అన్ని సమస్యలు పరిష్కారమ య్యేంత వరకు దీక్షలు కొనసాగుతాయన్నారు.

## చోడపల్లిలో ఇంటింటి కోలాయిలు ఏర్పాటుకు పనులు ప్రారంభం



**అచ్చుతాపురం, మే 23, మేజర్‌న్యూస్:** మండలంలో చోడపల్లి గ్రామంలో శుక్రవారం ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ఇంటింటి కుళాయిలు వేయడానికి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గండిపోయిన భాను వెంకట్ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు